VISALAANDHRA Phone 6346

ఉదయం

విశాలాంధ్ర

Regd No. H. 203

సంపుటి 16, సంచిక 234] విజయవాడ 17—11—1966 గురువారం [6 పేజీలు 10 పై.

Copy ... Information and ... Publications, Hyd. A.

702442

ఆంధ్రప్రదేశ్ టన్నెజిర్లబ్ ఆఫ్ ఫార్మర్సు మీటింగు

ది. 20—11—66 ఆదివారం మధ్యాహ్నం 2-30 గంటలకు యీ క్లబ్ మీటింగు విజయవాడలో నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ ఆఫీసు ఆవరణలో జరుగును రైతులకు లాభదాయకముగా యుండు సంకరజొన్న, మొక్కజొన్న, సజ్జ విత్తనములు దాళ్వాపంటలో ఉత్పత్తిచేయుటకు నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ ద్వారా రైతులకు విత్తనములు అందించబడును. శ్రీ డాక్టర్ గూడూరు వెంకటచలంగారు, ఉపన్యసించెదరు. రైతులందరు దయచేయ ప్రార్థన.

అన్నే రాజమన్నారు వెంకటకృష్ణారావు.
సెక్రటరీ.

కుష్ఠు సమస్త మేహ వ్యాధులకు బొల్లి
మొదటి నెలలో 40% నివారణ!!!
10% నివారణ!!
మా లెప్సిన్ అమోఘ ఔషధము!!!
వివరములకు గ్రంథే రఘురామ గుప్త
అమర జ్యోతి పౌడర్స్ మార్కాపురం, కర్నూలు జిల్లా.

అర్ధరాత్రివేళ శ్రీ పత్తి శేషయ్య అరెస్టు: ఆసుపత్రిలో నిర్బంధం

బలవంతాన ఆహారం ఎక్కించడానికి అధికారుల ప్రయత్నం: ప్రతిపక్షాల తీవ్ర విమర్శ

హైదరాబాద్, నవంబరు 16

గత 15 రోజులుగా ఉక్కుఫ్యాక్టరీ సమస్యపై సెక్రటేరియట్ ఎదుట నిరాహారదీక్ష సాగించుతున్న సర్వోదయ నాయకుడు శ్రీ పత్తి శేషయ్యను నిన్న అర్ధరాత్రి పోలీసులు అరెస్టుచేసి ఉస్మానియా ఆసుపత్రిలో నిర్బంధించారు. ఇందుపై నేడు శాసన సభలో ప్రతిపక్షాలవారు ప్రశ్నలవర్షం కురిపించారు. నిరాహార దీక్షలో ఉన్నవారిని అరెస్టుచేసి బలవంతంగా వారికి ఆహారాన్ని ఎక్కించడానికి ప్రయత్నించుతున్నందుకు ప్రతిపక్ష నాయకులు శ్రీ పిల్లలమర్రి ప్రభృతులు తీవ్ర నిరసన తెలిపారు.

దీనికి ముఖ్యమంత్రి సరైన సమాధానం యివ్వకుండా దీనిపాపులు చెప్పారు.

ఆరోగ్య పరిస్థితి క్షీణించుతున్న కారణంగా శేషయ్యను అరెస్టుచేశారనీ, ఆయన ఉస్మానియా హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నారనిమాత్రం తాను చెప్పగలనని, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

ఈ విషయంపై పూర్తి దర్యాప్తు జరిపి, రేపు ఉదయం శాసనసభలో చెల్లడించవలసిందిగా, స్పీకర్ శ్రీ సుబ్బారెడ్డి ప్రభుత్వాన్ని ఆదేశించారు.

దేవుని దయవల్ల అప్పటిదాకా యే అవాంఛనీయమైన సంఘటన జరుగదని ఆశిస్తున్నాను" అని ఆయన అన్నారు.

ప్రశ్నోత్తరాల సమయం తర్వాత యీ విషయాన్ని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ పర్వతేశ్వరరావు, యస్.యన్.పి. సభ్యులు శ్రీ శర్మ ఈ విషయాన్ని లేవనెత్తారు. నిరాహారదీక్ష చేస్తున్న ఇంకా కొంతమంది అదృశ్యం అయిన విషయాన్ని గూడా వారు ప్రస్తావించారు.

హాస్పిటల్‌లో శేషయ్యను పరామర్శించి వచ్చిన శ్రీ తెన్నేటి విశ్వనాథం మాట్లాడుతూ, యీరోజు మధ్యాహ్నం సభ ముగిసేలోపల వివరాలను ముఖ్యమంత్రి ... అన్నారు. తాను హాస్పిటల్‌కు వెళ్ళి వివరాలను తెలుసుకొంటానని ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం యిలా అన్నారు.

శ్రీ శేషయ్య గత 15 రోజులుగా నిరాహారదీక్ష చేస్తున్నారు. గత రాత్రి 11-30 గంటలకు, పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్, కొంతమంది పోలీసులు ఆయన శిబిరంవద్దకు వెళ్ళి ఆయనను బలవంతంగా, వ్యానులో యెక్కించుకొని ఉస్మానియా హాస్పిటల్‌కు తీసుకవెళ్ళారు.

ఆయనతోపాటు, 24 గంటలపాటు నిరాహారదీక్ష ప్రారంభించిన కడపా రామకృష్ణారెడ్డినికూడా తీసుకు వెళ్ళారు. శేషయ్య చాలా సరళ స్వభావం గలవాడు. ఆయన హింసాయుత చర్యలకు పాల్పడ్డారని యెక్కడా యింతవరకు యెవరూ అనలేదు. విశాఖ ఉక్కుఫ్యాక్టరీపై రాష్ట్రం అంతటా ఉద్రిక్తత కలిగివున్న యీ సందర్భంలో, ఆయనను హాస్పిటల్‌కు తరలించడం మరింత ఉద్రిక్తతను సృష్టించగలదు.

నిరాహారదీక్ష ప్రారంభించే హక్కు భారతదేశంలో ప్రతివారికి ఉన్నది. అలాంటి వారు శాంతియుతంగా ప్రవర్తించినంతవరకు ప్రభుత్వం జోక్యం చేసుకోనవసరము, నేను హాస్పిటల్‌కువెళ్ళి ఆయనను చూశాను.

ఆయన ఒక బెంచీమీదనున్నాడు. ఇతర రోగుల తోపాటు ఆయనను వుంచారు. తనకు నిద్ర వస్తున్నదని చెప్పి తరవాతనే ఆయనకు తుర్పియిచ్చారని అక్కడి వారు నాకు చెప్పారు. ఇది చాలా దురదృష్టకరమైన విషయం.

వావిలాల: ఏ శాసనంలోని నిబంధనల క్రింద ఆయన్ని అరెస్టుచేసి, హాస్పిటల్‌కు తరలించారో తెలుసుకోగోరుతున్నాను, హాస్పిటల్‌లో ఆయనకు యెవరైనా కోడు వుంటారా?

వంకా సత్యనారాయణ: విశాఖ ఉక్కుఫ్యాక్టరీకై ఆయన నిరాహార దీక్ష ప్రారంభించాడు. ఆయన ప్రముఖ గాంధీయవాది. ఆయనను హాస్పిటల్‌కుచేర్చించి ఈఉద్యమానికి, ప్రభుత్వం ద్రోహం తలపెట్టాలని అభిప్రాయపడుతున్నారా? ఆయన అరెస్టు తదుపరి జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వుంటుంది.

శ్రీ రాజగోపాలనాయుడు: హాస్పిటల్‌లో ఆయనకు బలవంతంగా ఆహారం యెక్కించారేమో తెలుసుకో గోరుతున్నాను.

అసలు పరిస్థితి ఏమిటో పభుత్వంనుండి తెలుసుకొనగలనని స్పీకర్ అన్నారు.

శ్రీ గోవిందరావు (కమ్యూనిస్టు):— అప్పుతరావుగూడా విశాఖ ఉక్కుఫ్యాక్ట

(మిగతా 5 వ పేజీలో)

శ్రీ శేషయ్యకు బలవంతానగ్లూకోజ్

హైదరాబాద్, నవంబరు 16

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ ప్రధాన కార్యదర్శి శాసనమండలి సభ్యులు శ్రీ వై. వి. కృష్ణారావు, ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ తమ్మారెడ్డి, కమ్యూనిస్టు యూనిటీ సెంటర్ నాయకులు శ్రీ కడియాల గోపాలరావు నేడు ఉస్మానియా ఆసుపత్రిలో పోలీసుల నిర్బంధంలో వున్న నిరాహారదీక్షపరులు శ్రీ పత్తి శేషయ్య, శ్రీ రామకృష్ణారెడ్డిగార్లను చూడడానికి వెళ్ళారు. అనంతరం వారు ఒక ప్రకటన జారీచేస్తూ నిరాహారదీక్ష వదులిడ్డానికి బలవంతాన గ్లూకోజ్ ఎక్కిస్తున్నారని తెలిపారు.

అవిశ్వాస తీర్మానం స్పీకరుకు అందజేత

హైదరాబాద్, నవంబరు 16

వాయిదా తీర్మానం శాసన సభలో వీగిపోయిన వెంటనే, రాష్ట్ర మంత్రి వర్గంపై అవిశ్వాసం ప్రకటిస్తూ ప్రతిపక్షాల నాయకులంతా సంతకం చేసిన తీర్మానాన్ని శ్రీ తెన్నేటి విశ్వనాథం స్పీకరుకు అందజేశారు. ఈ అవిశ్వాస తీర్మానంపై శ్రీయుతులు తెన్నేటి విశ్వనాథం, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, టి. నాగిరెడ్డి, జి. లక్ష్మన్న, వావిలాల గోపాలకృష్ణయ్య, టి. కె. ఆర్. శర్మ సంతకం చేశారు.

అవిశ్వాస తీర్మానం రేపు శాసనసభలో చర్చకు రావచ్చు.

శాసన సభలో మొదటిరోజు జరిగిన ఘటనలకు పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే'

ప్రతిపక్ష నాయకుల స్పష్టీకరణ

హైదరాబాద్, నవంబరు 15

"శాసనసభలో యీరోజు జరిగిన ఘటనలకు పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే. శాసనసభ యిలా అర్ధంతరంగా వాయిదా పడటం లోగడ మన రాష్ట్ర శాసనసభ చరిత్రలో ఎన్నడూ జరిగిపుండలేదు" అని ప్రతిపక్ష నాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, శ్రీ తరిమెల నాగిరెడ్డి (మార్క్సిస్టు కమ్యూనిస్టు), శ్రీ గౌతు లచ్చన్న (స్వతంత్రపార్టీ), శ్రీ తెన్నేటి విశ్వనాథం (నేషనల్ డెమాక్రాట్స్), శ్రీ టి. కె. ఆర్. శర్మ (ఎస్. ఎస్. పి), శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఇండి) గారలు యీ రోజు సాయంత్రం ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు.

మృతవీరులకు, ఉక్కుఫ్యాక్టరీ అందోళనలో క్షతగాత్రులైన వారికి జోహార్లు అర్పిస్తూ ప్రతిపక్షాలు తెచ్చిన తీర్మానాని ప్రభుత్వపక్షంవారు సవరణతెచ్చిన విధం ఫలితంగానే, యీ రోజు శాసన సభలో గల్లంతు జరిగింది. నేటి పుటనలకు బాధ్యత యావత్తూ ప్రభుత్వానిదే అని వారు యీ ప్రకటనలో స్పష్టం చేశారు.

ఈ రోజు సభలో జరిగిన తగాదాలంతా, సభా కార్య విధానంపైనే, ప్రభుత్వ పక్షం వారు దౌర్జన్యపూర్వకంగా తీసుకువచ్చిన వారిపక్షపాతంపైనే సానుభూతి తెలిపేటంలోనూ గుడిగుడ్డి తెచ్చినసవరణను కొందరు సభ్యులు అభ్యంతరం చెబుతూ వుండగానే, తీర్మానం నెగిసట్లు ప్రకటించడం జరిగింది. సవరణ దాగోసం గురించి మాట్లాడేందుకుగాని, అందులోని అంశాలపై వ్యాఖ్యానించేందుకు గానీ ప్రతిపక్షానికి అవకాశమే యివ్వబడలేదు.

ప్రతిపక్షాలవారు యిందుకు అభ్యంతరం చెప్పి, యీ తీర్మానంపై తిరిగి చర్చ జరగాలని కోరుతున్నంతలోనే స్పీకర్ తీర్మానం ఆమోదించబడినట్లు ప్రకటించి సభను వాయిదా వేశారు. రాష్ట్ర శాసనసభ చరిత్రలో యిలాంటిది మునుపెన్నడూ జరిగి వుండలేదు.

ఈ విధంగా జరిగినందుకు ప్రతిపక్షాల దేమాత్రంబాధ్యతలేనేదిన్నష్టమే. ప్రభుత్వం తెచ్చిన సవరణ అవాంఛనీయమూ, అసందర్భమూను. ఇలా జరిగినందుకు బాధ్యత పూర్తిగా ప్రభుత్వానిదే. స్పీకర్ మరి కొంత సహనం ప్రదర్శించి, సవరణపై చర్చకు అనుమతించి వుండవలసింది. ప్రతిపక్షాలవారు హింసా చర్యలకు అనుకూలురనే దురభిప్రాయం కల్పించేందుకే ప్రభుత్వ పక్షం వారు అకతాయితనంగా యీ సవరణ తెచ్చారు. ప్రతిపక్షాలపై యిలాంటి అభాండం యథార్థ విరుద్ధం.

మృతవీరులకు జోహార్లర్పించే తీర్మాన ప్రతిపాదన

మృతవీరులకు జోహార్లు అర్పించే తీర్మానాన్ని ప్రతిపక్షాల నాయకులు శ్రీయుతులు పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, తరిమెల నాగిరెడ్డి, తెన్నేటి విశ్వనాథం, గౌతు లచ్చన్న, వావిలాల గోపాల కృష్ణయ్య, టి.కె.ఆర్. శర్మ ప్రతిపాదించారు.

దీనికి ప్రతిగానే న్యాయశాఖామంత్రి ప్రత్యామ్నాయ తీర్మానం ప్రతిపాదించారు. ప్రభుత్వ తీర్మానంలో మరియు దౌర్జన్యాల ప్రసక్తి తర్వాత సానుభూతి వుండటం నియమాలకు విరుద్ధమని ఇది పూర్తిగా అసమంజసమని ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరం తెలియచేశారు.

దానిపై న్యాయశాఖ మంత్రి శ్రీనరసింహారావు మాట్లాడుతూ "మరణించినవారి పట్ల మాకు సానుభూతి వున్నదన్నారు.

అశ్వలూరి సర్వేశ్వరరావు (కమ్యూ): మీ తీర్మానంలో హింసాకాండ, సానుభూతి అంటూ రెంటి ప్రసక్తి తెచ్చారు. వీటిలో ఏది ముఖ్యమని మీరు భావిస్తున్నారు?

శ్రీ టి. నాగిరెడ్డి (మార్క్సిస్టు) ఇది సవరణ కాకపోతే తీర్మానమా? ఏ రూపంలో దీనిని ప్రవేశ పెడుతున్నారు? దీనికి నేను తీవ్రంగా అభ్యంతరం తెలుపుతున్నాను.

ముఖ్యమంత్రి: ఇది ప్రత్యామ్నాయ తీర్మానం.

శ్రీ పేమలపల్లి కృష్ణ (కమ్యూ): మరియు దౌర్జన్య ప్రసక్తి తీసుకరావడం, ఆంధ్ర ప్రజల ఆశయ నిధికి జరిగిన మహోన్య

(మిగతా 5 వ పేజీలో)

శ్రీ రాజశేఖర్ ప్రభృతుల విడుదల

విజయవాడ, నవంబరు 16

ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి, కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి ... నాగభూషణరావు, విజయవాడ పట్టణ కమ్యూనిస్టు నాయకులు శ్రీ వెల్లంకి సుబ్బారావు, మార్క్సిస్టు కమ్యూనిస్టు శాసన సభ్యులు శ్రీ తమ్మిన పోతరాజు, శ్రీ బూరాడ సీతారామయ్య, సోషలిస్టు పార్టీ నాయకులు జొన్నలగడ్డ రామలింగయ్య ప్రభృతులను యీ రోజు బెయిలుపై విడుదల చేశారు ఆంధ్ర బంద్ సందర్భంగా వీరిని అరెస్టు చేశారు

శ్రీయుతులు రాజశేఖర్, ఎస్. ఆర్. దాసరి, టి. పోతరాజు మున్నగు 32 మంది పైన నిన్న సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ కోర్టులో 107 సెక్షన్ క్రింద పోలీసులు సెక్యూరిటీ కేసు దాఖలు చేశారు

19 వ తేదీన మూకుమ్మడి రాజీనామాలు

శ్రీ తెన్నేటి ప్రకటన

హైదరాబాద్, నవంబరు 16

ఆంధ్రప్రదేశ్ శాసనసభలోని వివిధ ప్రతిపక్షాలకు చెందిన సభ్యులంతా తమ రాజీనామా పత్రాలను మూకుమ్మడిగా నవంబరు 19వ తేదీన స్పీకరుకు సమర్పిస్తారని శ్రీ తెన్నేటి విశ్వనాథం నేడిక్కడ జారీ చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

లోగడ తాను ప్రకటించిన విధంగా కాక, మూడురోజులు ఆలస్యంగా తన రాజీనామా సమర్పణ జరగడానికి కారణాలను వివరిస్తూ ఆయన ఇలా తెలిపారు.

ప్రతిపక్షాల సభ్యులంతా ఒకేసారి రాజీనామా విత్వాలని ప్రతిపక్షాల నాయకులు నిర్ణయించారు. ఒక ప్రతిపక్షం తమ కేంద్ర పార్లమెంటరీబోర్డు అనుమతికోసం కొన్నిరోజులు ఆగవలసిందిగా కోరినందున, ఈ జాప్యం తప్పనిసరి అయింది. నవంబరు 19 న ప్రతిపక్ష సభ్యులు మూకుమ్మడిగా తమ రాజీనామా పత్రాలు సమర్పిస్తారు. ఈ మూడు రోజుల ఆలస్యాన్ని ప్రజలు అపార్థం చేసుకోవద్దని నేను నమ్ముతాను" అని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.

శాసన సభ్యత్వానికి శ్రీ పూల సుబ్బయ్య రాజీనామా

ఎర్రగొండ పాలెం, నవంబరు 16

ఉక్కు ఫ్యాక్టరీ సమస్యపై కేంద్ర ప్రభుత్వం పైఖరికి నిరసనగా, కర్నూలు జిల్లా ఎర్రగొండపాలెం నుండి ఎన్నికైన కమ్యూనిస్టు శాసన సభ్యులు శ్రీ పూల సుబ్బయ్యగారు తమ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ రాజీనామాను ఆయన, శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారికి పంపించారు.

పార్లమెంటు ఉభయ సభలలో గల్లంతు

సోషలిస్టు నాయకుల అరెస్టుకు ప్రతిపక్షసభ్యుల తీవ్ర నిరసన

న్యూఢిల్లీ, నవంబరు 18

పార్లమెంటు ఉభయ సభలలోను నేడు పెద్ద ఎత్తున గల్లంతులు.

స్పీకరు లోక్‌సభను పదిహేను నిముషాల పాటు వాయిదా వేశారు.

అంతకు ముందు సంయుక్త సోషలిస్టు పార్టీసభ్యులు శ్రీ మనీరామ్‌బాగ్రీ సభా కార్యక్రమానికి విఘాతం కల్పిస్తున్నారనిచెప్పి, పదిరోజులపాటు ఆయనను సభనుండి సస్పెండ్ చేస్తూతీర్మానించారు. అయినప్పటికీ శ్రీబాగ్రీసభ నుంచి నిష్క్రమించ లేదు. దానితో స్పీకరు సభను వాయిదావేశారు.

అంతకు ముందు స్పీకరు సోషలిస్టు నాయకులు శ్రీ మధులిమాయేను సభనుంచి బహిష్కరించారు.

రాజ్యసభలో

రాజ్యసభలో సోషలిస్టుపార్టీ నాయకులు శ్రీ రాజ్‌నారాయణ్‌ను గత రాత్రి పోలీసులు అరెస్టుచేయడంపై నేడు రాజ్యసభలో కూడా పెద్ద గల్లంతు జరిగింది.

శ్రీ రాజనారాయణ్‌ను క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 107 వ సెక్షన్ క్రింద అరెస్టుచేశారని సభాధ్యక్షులు శ్రీ జాకిర్‌హుస్సేన్ ప్రకటించారు.

ఈ సెక్షన్ క్రింద నేరస్తులను, గూండాలను మాత్రమే అరెస్టు చేస్తారని, రాజ్యసభ సభ్యులను ఈ సెక్షన్ క్రింద అరెస్టు చేయడం దారుణమని కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ భూపేష్‌గుప్తా విమర్శించారు.

ఈ సమస్యపై రేగిన గలభా కారణంగా సభాధ్యక్షులు శ్రీ జాకిర్ హుసేన్ సోషలిస్టు సభ్యులు శ్రీ బి. ఎస్. మందలోను, శ్రీ ఎ. పి. పదర్జీని సభనుంచి బహిష్కరించారు.

కర్నూలులో అరెస్టులు

('విశాలాంధ్ర' విలేకరి)

కర్నూలు, నవంబరు 18

కర్నూలు పట్టణ కమ్యూనిస్టు నాయకులు శ్రీ రామయ్యవర్మ, మార్క్సిస్టుకమ్యూనిస్టులు శ్రీ సుంకన్న రామారావు, శ్రీ నరసింహులు మరి 44 గురిని పోలీసులు అరెస్టుచేశారు. ఈ అరెస్టులు ఎందుకు జరిగాయో తెలియదు.

అరెస్టు అయిన వారిలో బిల్లా వర్కర్లు, ప్రెస్ వర్కర్లు వున్నారు.

నాగార్జునసాగర్ వద్ద 15 మంది అరెస్టు

బియ్యంధర తగ్గించాలని ఉరేగింపు జరుపుతున్న సందర్భంగా

హైదరాబాద్ నవంబరు 15

బియ్యం ధరతగ్గించాలనీ, కార్మికులను రిటెంచి చేయడం మానాలనీ డిమాండ్ చేస్తూ పూరేగింపుజరిపిన వారిలో 15 మందిని నిన్న నాగార్జున సాగర్‌లో అరెస్టు చేశారు.

144 సెక్షన్‌ను పుల్లంఘించారని ఆరోపిస్తూ వీరిని అరెస్టు చేశారని యింకాధికుడు అందిన అధికార సమాచారం ద్వారా తెలిసింది.

విశాఖపట్నంలో ఉక్కు ఫ్యాక్టరీని నిర్మించాలని గూడా వీరు డిమాండు చేస్తున్నారు రేపు హర్తాళ్ చేయడానికి కార్మికులు సన్నద్ధం అవుతున్నారని పోలీసులు ముందు చర్యలు తీసుకొన్నారు.

శ్రీ వీరభద్రరావు రెండవ రోజు నిరశన దీక్ష

విజయవాడ, నవంబరు 18

విజయవాడ అలూరా ఆఫీసు యెదుట వాకర్సు కె. వీరభద్రరావు రెండవరోజు నిరాహారదీక్షను సాగిస్తున్నారు.

విశాఖలో ఉక్కుఫ్యాక్టరీని నిర్మించాలని వీరు నిన్న ఉదయం నిరాహారదీక్షను ప్రారంభించారు.

నిరాహార దీక్ష శిబిరాన్ని నిర్మించుకొనడానికి వీరికి యింతవరకు పోలీసు అధికారులు అనుమతించ లేదు.

శిబిరం లేనందువలన నిన్న పగలు ఎండలోనూ, రాత్రికి మంచులోనూ ఆయన తన దీక్షను సాగించవలసివచ్చింది.

(వి. వి.)

విశాఖ కార్మికులపై అనధికార న్యాయవిచారణ

(విశాలాంధ్ర విలేకరి)

విశాఖపట్నం, నవంబరు 16

విశాఖలో పోలీసులు నవంబరు 14 వ తేదీన జరిపిన కాల్పులపై అనధికార న్యాయ విచారణ జరపడానికి ఉక్కు కర్మాగార అఖిలపక్ష కార్యాచరణ సమితి నియమించిన సంఘం తన విచారణను నేడు గాంధీతత్వ ప్రచార కేంద్రంలో ప్రారంభిస్తున్నది.

ప్రతి రోజూ సాయంత్రం 5-30 గంటల నుండి రాత్రి 8-30 గంటలవరకు ఈ సంఘం సాక్ష్యం నమోదిస్తుంది.

ప్రతిపక్ష సభ్యుల వాకౌట్

హైదరాబాద్, నవంబరు 16

ఉక్కు ఉద్యమ సందర్భంగా రాష్ట్ర ప్రజలపై విచక్షణా రహితంగా జరిగిన పోలీస్ కాల్పులపై తాము తెచ్చిన వాయిదా తీర్మానంపై వెంటనే చర్చకు అనుమతించడానికి స్పీకరు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నిరాకరించిన ఫలితంగా ఆంధ్ర శాసనసభనుండి ప్రతిపక్షసభ్యులందరూ యీరోజు వాకౌట్ చేశారు.

స్పీకర్ వాయిదాతీర్మానానికి ఆమోదించారు. కాని గం 11½ తర్వాత చర్చ జరుగుతుందని తెలిపారు అలా గాక వెంటనే చర్చ జరపాలని ప్రతిపక్ష సభ్యులు పదే పదే చేసిన విజ్ఞప్తిని స్పీకర్ నిరాకరించారు.

కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ, స్వతంత్రపార్టీ, నేషనల్ డెమాక్రట్స్, యస్. యస్. పి. ఇండిపెండెంటు సభ్యులు ఒకరు వాకౌట్‌లో పాల్గొన్నారు.

ప్రతిపక్షాలు ప్రతిపాదించిన వాయిదా తీర్మానంలో యిలావుంది.

"విశాఖపట్నం, విజయనగరం, ఆముదాలవలస, పలాస, కాకినాడ, విజయవాడ, గుంటూరు, పరకంగల్, జగిత్యాల, గుంటూరు, పీలేరు తదితర కేంద్రాలలో పోలీసుల పక్షపాత రహితంగా జరిపిన కాల్పులు పట్ల 32 మంది మరణించారు. మరులాది ప్రజలు గాయపడ్డారు.

పోలీస్ లాఠీచార్జివల్ల వేలాదిమంది గాయపడ్డారు. అనేకమందిని అరెస్టుచేయడమేగాక, అరెస్టు చేసినవారిని చిత్రహింసలపాలు చేస్తున్నారు.

తుపాకులతో సైన్యాన్ని వీధుల్లోకిదించారు. అంతేకాక, కాల్పులపై వెంటనే న్యాయవిచారణ జరపడంలో ప్రభుత్వం విఫలమయ్యింది. కాల్పులకు గురయిన వారి పట్టుంబాలకు పరిహారం యివ్వలేదు.

న్యాయమైన కోర్కెల సాధనకు సాగుతున్న ఉద్యమాన్ని అణచడానికే ప్రభుత్వం యీ దర్యాప్తు పాల్పడింది."

కాకినాడ రాజకీయ మహాసభ తీర్మానంపట్ల కాంగ్రెసు మంత్రులకు గౌరవం వుందా?

వాయిదా తీర్మానంపై చర్చను ప్రారంభిస్తూ శ్రీకృష్ణ సూటి ప్రశ్న

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, నవంబరు 18

విశాఖ ఉక్కుఫ్యాక్టరీ విషయంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానంపట్లగాని, కాకినాడలో కాంగ్రెసువారి రాజకీయ మహాసభ ఆమోదించిన తీర్మానంపట్లగాని కేంద్రంలో ఆంధ్రమంత్రులకు, రాష్ట్రమంత్రులకు గౌరవభావం వుందా? వుంటే వారు తక్షణం రాజీనామా చేయాలని నేడు శాసనసభలో వాయిదా తీర్మానంపై చర్చను ప్రారంభిస్తూ శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ వక్కాణించారు.

శాసనసభలో నేడు ప్రతిపక్షాలు ప్రతిపాదించిన వాయిదా తీర్మానంపై రెండు గంటల పాటు జరిగిన చర్చలో ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వ దమనవాంఛను తీవ్రంగా నిరసించారు.

విశాఖ ఉక్కుఫ్యాక్టరీ సాధనకై రాష్ట్రంలో శాంతి, భద్రతలు కాపాడేపేరుతో పోలీసులు ప్రజలపై ఏ విధంగా హింసాకాండ సాగించారో అన్నదానిలాగానే, కాల్పులకు పాల్పడ్డారని యెక్కడా యింతవరకు యెవరూ అనలేదు. విశాఖ ఉక్కుఫ్యాక్టరీపై రాష్ట్రం అంతటా ఉద్రిక్తత కలిగివున్న యీ సందర్భంలో, ఆయనను హాస్పిటల్‌కు తరలించడం మరింత ఉద్రిక్తతను సృష్టించగలదు.

చర్చ అనంతరం వాయిదా తీర్మానాన్ని ఓటుకు పెట్టగా, అది 47-102 ఓట్లతో వీగిపోయింది.

కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం కలిసి ఆంధ్రజాతిని పీడించగా సంచించామా, నిష్ఠుర వక్రత అనుసరించిన ప్రభుత్వం ఆ తీర్మానం ఆమోదించడానికి ప్రతిపక్ష సభ్యులు ఈ వాయిదా తీర్మానంపై చర్చపట్ల ఏర్పడిన అవరోధాన్ని వక్రంగా వినియోగించుకొన్నారు.

వాయిదా తీర్మానంపై చర్చకు కమ్యూనిస్టు పక్ష ఉప నాయకులు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ ప్రారంభిస్తూ ఇలా ప్రసంగించారు.

ఆంధ్ర జాతీయసంపదైన విశాఖ ఉక్కుఫ్యాక్టరీ సాధనకై జరిగిన మహా పోరాటంలో నేలకొరిగిన అమరవీరులకు నేను మొట్టమొదట శ్రద్ధాంజలి ఘటిస్తున్నాను.

నిరాహారదీక్ష సాగిస్తున్న శ్రీ పత్తి శేషయ్యవంటివారిని పోలీసు శాసనాలక్రింద అరెస్టులు సాగిస్తున్న ఈ ప్రభుత్వం మరింత రాగల పరిణామాలకు పూర్తి బాధ్యతవహించవ

(మిగతా 5 వ పేజీలో)

వియత్నాంనుండి అమెరికా సైన్యాలు వైదొలగాలి

న్యూయార్క్ టైమ్స్ పత్రికలో 73 దేశాల ప్రముఖుల విజ్ఞప్తి

న్యూయార్కు, నవంబరు 15

ఉత్తరవియత్నాం భూభాగంపై బాంబుదాడులను వెంటనే నిలిపివేయాలనీ అమెరికా సైన్యాల సన్నిధినీ ఉపసంహరించాలనీ జాతీయ విముక్తి సంఘటనను గుర్తించాలనీ ఆదేశించిన జెనీవా ఒప్పందంలోని ప్రాథమిక సూత్రాలు పూర్తిగా అమలు పరచినాడే శాంతి నెలకొల్పబడగలదని 73 దేశాలకు చెందిన ప్రముఖులు నేడు విజ్ఞప్తి చేశారు.

వీరిలో భారత దేశానికి చెందిన 50 మంది ప్రముఖ వ్యక్తులున్నారు.

ఈ రోజు వెలువడిన "న్యూయార్క్ టైమ్స్ పత్రికలో పూర్తి పేజీలో "వియత్నాంలో శాంతిని నెలకొల్పడానికి కలసి పని చేద్దాం" అన్నశీర్షికక్రింద అర్థవంతమైన పేంటులో విజ్ఞప్తి ప్రకటించారు. వియత్నాం నుండి అమెరికా సైన్యాలు ఉపసంహరించాలని విజ్ఞప్తి చేశారు. 1954 జనీవా ఒప్పందాన్ని అమెరికా బ్రోసీపుచ్చుచున్నదని మరుస్తూంచారు.

హనోయి, హైఫాంగ్ రేవులపై అమెరికా, అనేకసార్లు బాంబులతో దాడిచేస్తున్న పరిణామంగా వియత్నాంయుద్ధం ప్రమాదకర సంఘర్షణగామారే ప్రమాదం వున్నదన్నారు.

ఈ విజ్ఞప్తిని సంతకం చేసిన వారిలో పంజాబ్ ముఖ్యమంత్రి గురుముఖ్‌సింగ్ ముసాఫిర్, దివాకర్, అక్బర్ అలీఖాన్, శ్రీ పి. ఆర్. చక్రవర్తి, ప్రకీపోవారి దివాన్ చమన్‌లాల్ రామచంద్రన్, వి. కె. కృష్ణమేనన్, కె. డి. మాలవీయ, భూపేష్ గుప్తా, ఇంద్రజిత్‌గుప్తా, హిరేన్‌ముఖర్జీ, ఇందూలాల్ యాగ్నిక్, అచుతా అనపోలి సత్యజిత్ రాయ్, ఆగ్రా, దిల్లీ యూనివర్శిటీల వైస్‌ఛాన్సలర్లు వున్నారు.

నర్సారావుపేటలో నిషేధాజ్ఞలు

నర్సారావుపేట, నవంబరు 15

నర్సారావుపేటలో నేటినుండి 144 వ సెక్షన్ క్రింద నిషేధాజ్ఞలు విధించారు.

ఉక్కు ఫ్యాక్టరీ అందోళన సందర్భంగా జరిగిన ఘటనలను పురస్కరించుకొని కాంగ్రెస్‌వారు ప్రతిపక్ష పార్టీలను అణచివేయడానికి తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. పోలీసులు కాంగ్రెసువారితో కలిసి అనేక మంది ప్రతిపక్షపార్టీల నాయకులపై కేసులు బనాయించి అరెస్టు వారంట్లు జారీచేశారు.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ఆందోళన కొనసాగింపు

హైదరాబాద్ విద్యార్థుల ఉక్కు కమిటీ నిర్ణయం

హైదరాబాద్, నవంబరు 15

రాష్ట్ర శాసన సభ్యులు, రాష్ట్ర-కేంద్ర మంత్రులు రాజీనామాలు యివ్వాలని డిమాండ్ చేస్తూ విశాఖ ఉక్కుఫ్యాక్టరీ ఉద్యమాన్ని కొనసాగిస్తామని విద్యార్థులు ఉక్కుకమిటీ నేడిక్కడ విడుదల చేసిన ప్రకటనలో తెలిసింది. అఖిలపక్ష ఉక్కు కార్యాచరణ కమిటీ తమ ఉద్యమాన్ని సమన్వయించి అందోళన జరపడానికి, యీ కమిటీ నిశ్చయించిందని గూడా యీ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర సచివాలయంముందు నవంబరు 1 నుండీ ప్రారంభించిన, నిరాహారదీక్షలను కమిటీ విరమించివున్నది.

సుధాకర్ ప్రకటన

నవంబరు 20 వ తేదీన జరిగే నాల్గు విశ్వవిద్యాలయాల విద్యార్థుల ప్రతినిధుల సమావేశంలో యే రూపంలో భవిష్యత్ కార్యక్రమం పూనాలో నిర్ణయించడం జరుగుతుందని కమిటీ ప్రతినిధి శ్రీ సుధాకర్‌రెడ్డి పత్రికల వారితో అన్నారు.

విశాఖ ఉక్కుపై అనధికార న్యాయవిచారణ

(విశాలాంధ్ర విలేకరి)

విశాఖపట్నం, నవంబరు 16

విశాఖలో పోలీసులు నవంబరు 14 వ

విశాలాంధ్ర

జాతీయ లక్ష్యానికి ద్రోహం, పెరుగుతున్న నిర్బంధవిధానం

ఉక్కు ఫ్యాక్టరీ సాధనోద్యమంలో పోలీసు కాల్పులకు గురై మరణించిన మృత వీరులకు శ్రద్ధాంజలి ఘటించే తీర్మానంపట్ల శాసనసభలో రాష్ట్ర ప్రభుత్వం ప్రదర్శించిన వైఖరి పూర్తిగా గర్హనీయం.

శ్రద్ధాంజలి తీర్మానంలో హింసాచర్యల ఖండనకూడా చేర్చాలని పట్టుబట్టి తమకు గల సంఖ్యాబలంద్వారా కాంగ్రెసుపార్టీ తన సవరణలను నెగ్గించుకున్నది. మృత వీరులకు కాంగ్రెసు నాయకత్వం చేస్తున్న అపచారం తప్ప ఇది మరొకటి కాదు.

సంతాప తీర్మానాలలో వివాదగ్రస్త అంశాలేవీ చేర్చకూడదనేది సర్వాంగీకృత సాంప్రదాయం. ఆ సాంప్రదాయాన్ని కాంగ్రెసు పార్టీ నేడు ఉల్లంఘించింది.

ఉక్కు ఫ్యాక్టరీ ఉద్యమంలో నేలకొరిగిన 32 మంది, జాతీయ లక్ష్యసాధనకు అసువు లర్పించినవారు. ఈ మహోద్యమ సందర్భంలో కొన్నిచోట్ల ప్రభుత్వఆస్తులకు నష్టం కలిగినమాట నిజమే. కాగా ఏ జాతీయోద్యమం సందర్భంలో అలా జరగలేదు? ఆంధ్ర రాష్ట్ర సాధనకు పూజ్యులు పొట్టి శ్రీరాములు మరణించినపుడు, అంతకుముందు 1942 లో క్విట్ ఇండియా ఉద్యమం సందర్భంలోను అట్టి ఘటనలు జరగక పోలేదు. అందునా ఇటీవల జరిగిన ఘటనలలో అనేక సందర్భాలలో పోలీసులు ప్రజలను చెదరగొట్టేందుకు కాక, ప్రదర్శకులను చంపేందుకే కవ్వింపుచర్యగా కాల్పులు కాల్పారనేదినిర్వివాదం. దాదాపు చనిపోయిన మృతవీరులందరికీ గాయాలు తలపైన, భుజాలపైన తగిలి ఉండటమే అందుకు తార్కాణం.

ఇలాంటి సందర్భాలన్నిటా వాస్తవం తెలుసుకునేందుకు మార్గమున్నది. నిష్పాక్షిక న్యాయ విచారణ జరిపించటమే ఆ పద్ధతి. అలా జరిపించవలసింది పోయి, శ్రద్ధాంజలి ఘటించే తీర్మానంలో నైతం, హింసాదర్శలప్రస్తావనను చేర్చటం చూస్తే, రాష్ట్రప్రభుత్వం ఉక్కుఫ్యాక్టరీ ఉద్యమానికి పూర్తి తిలోదకా లిచ్చిందని స్పష్టం.

ఉక్కుఫ్యాక్టరీ సాధనోద్యమం పట్ల తమకూ సానుభూతి ఉన్నట్లు మొదట్లో కాంగ్రెస్ నాయకులు ప్రకటించారు. ఉక్కు ఫ్యాక్టరీ వచ్చితీరుతుందంటూ ముఖ్యమంత్రి ఆశాభావ ప్రకటనలు చేశారు. ఆ ప్రాతిపదికపై శ్రీ అమృతరావు నిరాహారదీక్షను విరమింపచేశారు. తాముకూడా ఏదో చేయనున్నట్లు రాష్ట్ర కాంగ్రెసుకమిటీ అత్యవసర సమావేశం ఏర్పరచింది. తీరా అందులో కేంద్రాన్ని అభ్యర్థిస్తూ ఒక తీర్మానం మాత్రం చేసి, అంతటితో ఊరుకున్నారు.

అంతేకాదు, ఉక్కు ఫ్యాక్టరీ ఉద్యమం సందర్భంలో అనేక మందిపై అన్యాయంగా ప్రభుత్వం కేసులు బనాయించింది వాటిని ఉపసంహరించుకోకపోగా, ప్రభుత్వం కొత్త కేసులను మోపుతున్నది. కొత్తగా విద్యార్థులను తదితరులను నిర్బంధిస్తున్నది. ఆస్పత్రిలో గాయపడిన వారిని చూడటానికి వచ్చిన వారిపైనైతం నిఘా వేస్తున్నది. కళాశాలలఎదుట పోలీసు కావలా ఏర్పరుస్తున్నది.

మెయ్యి చోట్ల 144 సెక్షన్ను పొడిగించటమే గాక, కొత్తగా కొన్నిచోట్ల విధిస్తున్నది. అరెస్టయినవారిని లారీలలో నాగా బాధలను గురిచేస్తున్నట్లుకూడా వార్తలందుతున్నాయి.

హైద్రాబాద్‌లో నిరాహారదీక్ష సాగిస్తున్న శ్రీ పత్తి శేషయ్యను నిర్బంధించింది.

ఉక్కుఫ్యాక్టరీ సాధనోద్యమానికి తిలోదకాలిచ్చి, శాంతి భద్రతల రక్షణ పేరుతో, పోలీసు నిరంకుశత్వాన్ని రాష్ట్రప్రభుత్వం అమలుజరుపుతున్నది.

శాసనసభలో రాష్ట్ర ప్రభుత్వం ప్రదర్శిస్తున్న వైఖరి ఈ ధోరణిలో ఒకభాగంమాత్రమే

ఈ ధోరణిని ప్రజాతంత్ర వాదులందరూ తీవ్రంగా నిరసించవలసి ఉంటుంది. ఉక్కుఫ్యాక్టరీ ఉద్యమ సాధనకై ఇప్పటికీ పెక్కుచోట్ల నిరాహారదీక్షలు, శాంతియుత ప్రదర్శనలు జరుగుతున్నాయి ఈ ఉద్యమానికి ద్రోహం చేసిన కాంగ్రెసు నాయకత్వంపై ప్రజాసీకంలో అసహ్యత, వ్యతిరేకత తీవ్రతరమౌతున్నవి. ఎన్ని అడ్డంకులు వచ్చినా వాటిని త్రోసిపుచ్చి చిట్టచివరకు ఆంధ్ర ప్రజ, జాతీయ లక్ష్యాన్ని సాధించగలదనేందుకు ఇవే గ్యారంటీ.

లోహియా, రాజ్ నారాయణ్ లఅరెస్ట్

న్యూఢిల్లీ, నవంబరు 15

యస్. యస్. పి. కి చెందిన పార్లమెంటు సభ్యులు డాక్టర్ రామ్ మనోహర్ లోహియా, శ్రీ రాజ్ నారాయణ్ మరికొందరిని రాత్రి పోలీసులు అరెస్టుచేశారు.

ఆఫీసు కార్యదర్శి శ్రీ చంద్రశేఖర్ మిశ్రా, ఢిల్లీశాఖ కార్యదర్శి శ్రీ యస్. డి. గుప్తాలు కూడా అరెస్టయినవారిలో వున్నారు.

సి. ఆర్. పి. సి. 107, 151 సెక్షన్లకింద ఈ అరెస్టులు జరిగాయి.

నవంబరు 18 వ తేదీన విద్యార్థులు జరపదలచిన ఢిల్లీమహాయాత్ర దృష్ట్యా ఈ అరెస్టులు జరిగినట్లు తెలుస్తున్నది.

శ్రీ రణ్‌వీర్‌పురి, బిహారీలాల్ అజాద్ గార్గలనుకూడా అర్ధరాత్రివేళ పోలీసులు అరెస్టు చేసినట్లు వార్త.

మధ్యప్రదేశ్‌లో సెలవుల తదుపరి కళాశాలలు తెరువని స్థితి

విద్యాశాఖ అక్రమశరతుల ఫలితంగా

భోపాల్, నవంబరు 15

మధ్యప్రదేశ్‌లో సెప్టెంబరుమధ్యభాగంలో విద్యార్థుల, పోలీసులమధ్య జరిగిన ఘర్షణల నాటినుండి మూసివేయబడివున్న దాదాపు 20 కళాశాలలను దీపావళి సెలవుల అనంతరంకూడా తెరవలేదు.

పట్టు వ్యతిరేక చర్యలలో పాల్గొనమని, క్రమశిక్షణను పాటిస్తామని కనీసం నూటికి 50మందివిద్యార్థులైనాప్రతిజ్ఞచేయనిదే ఏటక్కు కళాశాలను తిరిగి ప్రారంభించవద్దని రాష్ట్ర విద్యాశాఖ ఒక అక్రమమైన ఆదేశాలిచ్చింది

పై చర్యలను పాటిస్తామని ఒక పత్రంపై విద్యార్థుల చేత వారి సంరక్షణలుచేత సంతకాలు చేయించి ఇవ్వమని కళాశాలల ప్రిన్సిపాల్సు విద్యార్థులను కోరారు.

దీని ననుసరించి ఇంత వరకు ఏ కళాశాలను తెరవనట్లు సమాచారం అందలేదు.

ఇంత వరకు తెరవని కళాశాలల్లో రాజధానిలోని పోస్టుగ్రాడ్యుయేట్ అర్ట్సు, సైన్సు కళాశాలలు, గ్వాలియర్‌లోని 3 కళాశాలలు కూడా వున్నవి. ఇవి సెప్టెంబరు 18 నుండి మూసి వేసి వున్నాయి. ఇంకా ఇంపోర్, రేవా ప్రాంతాలలోని కళాశాలలుకూడా తెరవలేదు.

జబల్‌పూర్ విశ్వవిద్యాలయం, సాగర్ విశ్వవిద్యాలయం నవంబరు 21 నుండి ప్రారంభించటానికి నిశ్చయించారు.

కొన్నికళాశాలలుప్రారంభంఅయినప్పటికీ, అన్ని పాఠశాలలను సెలవుల అనంతరం ప్రారంభిస్తామని రాష్ట్ర విద్యాశాఖ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

తిరువనంతపురం, నవంబరు 15

ప్రస్తుతం అమలులో వున్న నిబంధనల ప్రకారం 30 సంవత్సరాల సర్వీసు తర్వాత గాక, 20 సంవత్సరాల సర్వీసు పూర్తయిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు స్వచ్ఛందంగా ఉద్యోగ విరమణ చేయటానికి కేరళ రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పిస్తున్నది.

ఇందుకు వీలుగా సెప్టెంబరు నిబంధనలు కేరళ ప్రభుత్వం సవరించింది.

పశ్చిమ బెంగాల్ లేఖ

వామపక్ష ఐక్యసంఘటనకు మార్క్సిస్టుపార్టీ అవరోధాలు

పశ్చిమ బెంగాల్‌లో వచ్చే సాధారణ ఎన్నికలలో, కాంగ్రెసు వ్యతిరేకంగా, ఐక్య సంఘటనను నిర్మించాలని, గత మూడు మాసాలుగానొసాగిన, సంప్రదింపులు విఫలమయ్యాయి. పశ్చిమబెంగాల్‌లో కాంగ్రెస్‌దుష్ట పరిపాలనకు వ్యతిరేకంగా, శక్తివంతమైన, ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని యేర్పాటుచేయడానికి, ప్రయత్నిస్తున్న 13 పార్టీల ప్రతినిధుల సమావేశంలో యింకా సంప్రదింపులు కొనసాగించడం వల్ల ప్రయోజనమున్నదని తాము భావించడం లేదని అంటూ మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధులు, మొండిగా చెప్పారు. ఐక్య సంఘటన నిర్మించాలన్న అన్ని ప్రయత్నాలు బూడిదలో పోసిన పన్నీరుగా మారాయి, ఈ సమావేశం నవంబర్ 9 న జరిగింది.

ఐక్యసంఘటన నిర్మించడానికి, జరిగిన ప్రయత్నాలు, సంప్రదింపులు ప్రభుత్వ దళపు 'న్యూ ఏజ్' పత్రికలో వివరించాడు. రాష్ట్రంలో వున్న 280 శాసనసభ స్థానాలను వివిధ ప్రతిపక్ష పార్టీలకు కేటాయిస్తూ మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ ఏకపక్షంగా ఒక జాబితాను విడుదల చేసింది. మొత్తం 128 సీట్లలో, తనకు 122 సీట్లను మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ వుంచుకొన్నది. భారత కమ్యూనిస్టుపార్టీకి 35 స్థానాలు మాత్రమే యిచ్చింది, భారత కమ్యూనిస్టు పార్టీకి యిస్తామన్న 13 స్థానాలలో అవి స్థానాలను పై 35 స్థానాలలో కలుపలేదు. తర్వాత బంగ్లా కాంగ్రెసుగూడా ఒకజాబితాను సమర్పించింది. ఈ రెండు జాబితాలు బయటికి వచ్చిన తర్వాత, వివిధ పార్టీలమధ్య మళ్ళీ సంభాషణలు ప్రారంభమయ్యాయి. 119 సీట్లకు యెలాంటి అభిప్రాయబేధాలు కలుగలేదు. ఈ 119 సీట్లలోనూ కాంగ్రెసుకు వ్యతిరేకంగా ముఖాముఖి పోటీ జరుగుతుంది. ఆ విధంగా అన్ని పార్టీల మధ్య తిరిగి సంబంధాలు యేర్పడ్డాయి.

మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ తలబిరుసు వైఖరి

జలంధర్‌లో మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ సమావేశం జరిగింది. అక్కడ నుండి తిరిగివచ్చిన మార్క్సిస్టు పార్టీ నాయకులు పట్టువిడుపులు లేని వంధాను చేపట్టారు. యే ఒక్కరికి యే స్థానాన్ని ఆంగీకరించే పరిస్థితులలో లేరు. సంప్రదింపులు భగ్నపరచాలని వారు తాత్పర్యపడుతున్నట్లు కనిపించింది.

భారత కమ్యూనిస్టుపార్టీ పట్ల వారి వైఖరి శతృత్వంతో కూడినదిగా వున్నది. ఉభయ కమ్యూనిస్టుపార్టీలు, కోరుతున్న 46 స్థానాలలో, 24 స్థానాలు మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ వదలుకుంటే, 22 స్థానాలు వదలివేయడానికి, భారత కమ్యూనిస్టుపార్టీ సిద్ధంగా వున్నదని తెలిపింది. ఒక్క స్థానాన్ని గూడా తాము వదలుకోలేమని. మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నాయకులు తెలిపారు.

అక్టోబరు 30 న ఉభయ కమ్యూనిస్టు పార్టీల సమావేశం జరిగింది. సంభాషణలు యింకా కొనసాగిందడం అవసరమని తాము అనుకోవడంలేదని మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ నాయకులు చెప్పారు. సంభాషణలు భగ్నపరచడకుండా, మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశం తర్వాత, తిరిగి సంభాషణలు ప్రారంభించుదామని భారత కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధులు చెప్పారు. కార్యదర్శివర్గ సమావేశం జరిగింది. తాము సంభాషణలకు రాబోవడంలేదని మార్క్సిస్టుపార్టీ నాయకులు టెలిఫోన్ ద్వారా తెలియపరచారు.

నవంబరు 5 న జరిగిన 13 పార్టీల సమావేశంలో గూడా ఈ మొండివైఖరినే అవలంబించారు. అనేకమైన ఆటంకాలు, అవరోధాలు వున్న కారణంగా, "వాస్తవాన్ని" గుర్తించి, సంప్రదింపులు మానుకోవడం మంచిదని. మార్క్సిస్టు పార్టీ నాయకులు సలహాయిచ్చారు. ఇందుకు పరిష్కారమార్గం కనుగొనడానికి, యస్. యస్. పి., ఆర్. యస్. పి. పార్శ్వపు బ్లాకుల ప్రతినిధులు దుర్గాపూర్‌లో ఒక సంఘాన్ని నియమించాలని యితర పక్షాల ప్రోద్బలంతో ఆంగీకరించడం జరిగింది.

అయితే యీ సారి ప్రయత్నాలు యేమీ ఫలించలేదు. నవంబర్ 9 న జరిగిన సమావేశంలోసంభాషణలు భగ్నమయ్యాయి.

ప్రజలలో, నిస్పృహ క్రోధావేశాలు

ఐక్య సంఘటన యేర్పాటు చేయడానికి ప్రజాతంత్ర పార్టీలు ఒక అవగాహనకు రాలేకపోవడంతో, ప్రజలలో తీవ్రమైన ఆందోళన చెలరేగింది.

ప్రత్యామ్నాయ ప్రభుత్వం యేర్పడుకుండన్న తమ ఆశలు, ఆదియాశ లయ్యాయి. ప్రజలలో నిస్పృహ జనించింది. క్రోధావేశాలు పెల్లుబుకుతున్నాయి.

గత రెండు సంవత్సరాలుగా, ఐక్యంగా వుండి, పోరాటం నడిపిన, వామపక్ష పార్టీలు, రాజకీయ రంగంలో, ఆర్థిక పోరాటంలో విజయవంతంగా అయ్యే దశలో, యీ ముఖ్య సమస్యపై ఎందుకు ఒక అవగాహనకు రాలేకపోతున్నాయని ప్రజలు నిలదీస్తున్నారు.

మార్క్సిస్టుల సిద్ధాంతం, నిరయాలు

ఐక్యసంఘటన యేర్పాటు చేయడానికి మార్క్సిస్టుపార్టీ తన పాత్రను నిర్వర్తించడంలో విఫలమయ్యిందని, సంప్రదింపులు జరుపుతున్న పార్టీలలో ఒకటైన పార్శ్వర్ట్టార్ తన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ పిడివాద వైఖరివల్ల వామపక్షపార్టీల ఐక్యతకై జరిగిన ప్రయత్నాలలో, నిరాశ నిస్పృహలు కలిగాయని, ప్రముఖ డాక్టర్ శ్రీ నిహార్‌ముఖర్జీ ఒక పత్రికా ప్రకటనలోనూ తెలిపారు.

మార్క్సిస్టుకమ్యూనిస్టుపార్టీ తమ స్వంత బలాన్ని గురించి యెక్కువగా చెపుతున్నదని, యితర ప్రతిపక్షపార్టీలతో. ఆ పార్టీ సహకారం కలిపైన పరస్పరావగాహనకు రాకుంటే, మార్క్సిస్టుపార్టీ లేకుండానే ఐక్యసంఘటనను ఏర్పాటుచేయాలనికూడా ఆయన చెప్పారు.

బైనాతోగల సరిహద్దు వివాదాలను సంప్రదింపులద్వారా పరిష్కరించుకోవాలని చెపుతున్న మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ, చర్చల ద్వారా స్థానాల కేటాయింపుల విషయమై ఒక పరిష్కారమార్గానికి రాలేకపోవడం, చాలా వింతైన విషయమని ప్రముఖ దినపత్రిక, జుగంతర్ తన సంపాదకీయంలో వ్రాసింది.

అలాంటి పరిష్కార మార్గం కనుగొనడానికి మార్క్సిస్టుపార్టీ అన్ని ప్రయత్నాలను వదలివేసిందని గూడా వ్రాసింది.

మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ మొండి వైఖరిని, అర్థం చేసుకోవడానికి యీ సంవత్సరం ప్రారంభంలో, ఆ పార్టీచేసిన నిర్ణయాన్ని మరోసారి నెమరువేసుకోవాలి.

1966 సంవత్సరంలో, ఫిబ్రవరి 2, 3 న జరిగిన, రాష్ట్ర కమిటీ సమావేశంలో, యీ క్రింది విధంగా తీర్మానించారు.

"వచ్చే సాధారణ ఎన్నికలలో ఐక్యతపై పార్టీ వైఖరి."

1. "కాంగ్రే ముఖాతో కలిసి ఎన్నికలలో పోటీచేసే సమస్యేలేదు."

2. ఒక కార్యక్రమం ప్రాతిపదికమీద, యితర వామపక్షపార్టీలతో, కాంగ్రెస్ వ్యతిరేక ఐక్యసంఘటన యేర్పాటు జేయడానికి, అన్ని ప్రయత్నాలు చేయాలి.

3. ఈ ప్రతిపాదనకు యితర వామపక్ష పార్టీలు అంగీకరించకపోయినా, కాంగ్రే ముఖాతో ఐక్యసంఘటన ఏర్పాటు చేసుకొనేదిలేదు.

4. సెంట్రిస్టులు ఒక పార్టీయే కాదు. వ్యక్తులుగా వారితో సంప్రదింపులు జరుపవచ్చు.....

బెంగాల్ రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ రాష్ట్ర కమిటీ. పార్టీ లెజర్‌లో 1-3-66 న యీ తీర్మానాలను ప్రచురించారు.

పై సమావేశంలో ఇంకొక అభిప్రాయం గూడా వ్యక్తీకరింపబడింది.

కాంగ్రెసును వ్యతిరేకంగా నిర్మించే ఐక్య సంఘటనలో భారత కమ్యూనిస్టు పార్టీకి గూడా స్థానం తప్పనిసరిగా కల్పించాలన్న భావం ప్రజలలో వున్నకారణంగా అలాగే భారత కమ్యూనిస్టు పార్టీ, మార్క్సిస్టుపార్టీతో కలసి అనేక ఉద్యమాలు నిర్వహించిన కారణంగా ప్రారంభంలోనే వామపక్ష ఐక్య సంఘటననుండి భారత కమ్యూనిస్టు పార్టీని తొలగించాలన్న ప్రతిపాదన ముందుగా పెడితే అది భారత కమ్యూనిస్టు పార్టీకే లాభదాయకమన్నదే ఈ అభిప్రాయం. అందుసర్వవిధాలా పనిచేస్తుంది.

శాసనసభ విశేషాలు

ఉక్కు ఫ్యాక్టరీ సమస్యపై

కాంగ్రెస్ ప్రభుత్వ దగాకోరు వైఖరికి పరాకాష్ఠ

విశాఖ ఉక్కుఫ్యాక్టరీ సమస్యపై యావదాంధ్ర ప్రజలు జరిపిన మహోద్యమాన్ని, ఆ మహోద్యమంలో అసువులు బాసిన మృత వీరుల త్యాగాన్ని అవమానపరచే విధంగా కాంగ్రెసు ప్రభుత్వం నిన్న శాసనసభా సమావేశంలో ప్రవర్తించింది. ఈసమస్యపైమొదటినుండి అనుసరిస్తున్న కాంగ్రెస్ దగాకోరు వైఖరి పరాకాష్ఠకు చేరింది.

ఆంగ్లో-అమెరికన్ కన్సార్షియమ్ సిపారసు ప్రకారం విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీ నెలకొల్పాలని ఆంధ్ర శాసన సభ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఇందుకోసమే ఆంధ్రలో యెన్నడూ కనివినియెరుగనంత మహా ఉద్యమం జరిగింది. అందులో 32 మంది మరణించారు. అందుచే శాసనసభ సమావేశం కాగానే లౌకిక కర్తవ్యం మృతవీరులకు తోహ్ఫా అర్పించడం. ఆంధ్రప్రజల్ని ప్రతివాడి విముక్త ధర్మం అది.

శాసనసభా సమావేశం కాగానే ప్రతిపక్షంవారు అంతకు ముందుగానే నోటీసు యిచ్చిన విధంగా మృతవీరులకు తోహ్ఫా అర్పించే తీర్మానాన్ని ముందుగు సభలో ప్రవేశపెట్టాలని కోరారు. ఇది తీర్మానం ప్రవేశ పెట్టాలని పక్షపక్షం నోటీసు యిచ్చినట్లు కనపడదు. కాని ప్రభుత్వపక్షం, ప్రతిపక్షం తెచ్చిన తీర్మానాన్ని ప్రవేశ పెట్టడానికి అంగీకరించేటట్లు సభా కార్యక్రమం యథా ప్రకారం జరగాలని, పట్టుబట్టడంలోనే హృదయపూర్వకంగా సంతాపం వెలిబుచ్చాలనే దోరణి తమకు లేనట్లు రుజువు చేసుకున్నారు. కాంగ్రెస్ సభ్యులు శ్రీ తెన్నేటి చలపతిరావు, శ్రీ అయ్యపురెడ్డిగార్లు "లోక తీర్మానం" అనీ, "ఈ మృతవీరులు ఎవరు?" అనీ కుళ్ళంకలు లేవదీయడంలోనే ఈ ధోరణి బైటపడిపోయింది.

తమ ప్రశ్న లన్నింటినీ ఉపసంహరించుకోవడం ద్వారా ప్రతిపక్షసభ్యులు ప్రశ్నోత్తరాల కాలాన్ని బహిష్కరించారు. కాని కావాలని పట్టుబట్టి కాంగ్రెస్‌సభ్యులు మొక్కుబడికి ప్రశ్నలడిగారు. అయితు నిముషాల్లో ఆ తతంగం అంతా ముగిసి పోయింది.

అప్పుడైనా ప్రతిపక్షాలు తెచ్చిన సంతాప తీర్మానాన్ని ప్రవేశ పెట్టడానికి అంగీకరించే బదులు పోటీ సంతాప తీర్మానాన్ని ప్రతిపాదించడానికి కాంగ్రెస్ పక్షంవారు తయారయ్యారు. సంతాప తీర్మానాన్ని తొలిసారిగా ప్రతిపాదించిన ఘనత క్రమపక్షాలకు ఎక్కడ దక్కుతుందో అన్న సంకుచిత మనస్తత్వం ఇందులో ప్రదర్శిత మైందేకాని ఎవరు ప్రతిపాదించినా అందూ కలిసి ఏకగ్రీవంగా తోహ్ఫా అర్పించుదామన్న దోరణి వ్యక్తం కాలేదు.

పెచ్చు ప్రభుత్వ పక్ష తీర్మానం. మృతవీరులకు తోహ్ఫా అర్పించడానికి గాక వారిని "హింసావాదులు" లూటీలు, గృహదహనాలు" జరిపినవారిగా చిత్రించే విధంగా ఉంది. "ఇది సంప్రదాయానికి విరుద్ధం. కావాలంటే ఆ "హింసాకాండ"ధానాన్ని వేరుగా చర్చకు చేపట్టవచ్చని ప్రతిపక్షనేతలు ఎంత ఓపికగా నచ్చజెప్పినా తాము పట్టిన పంచేటికి మూడే కాళ్ళు అన్న ధోరణిలో ప్రభుత్వ పక్షం వ్యవహరించింది. ఈ తీర్మానాన్ని ప్రతిపాదించిన న్యాయశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావుగారు, ప్రతిపక్షనేతలు ఈ విషయంలో లేవనీసిన అభ్యంతరాలకు సంబంధించిన సమాధానాలు ఏమీ చెప్పలేని పరిస్థితిలో పడిపోయారు.

ప్రతిపక్ష నాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, మార్క్సిస్టు పార్టీ నాయకులు శ్రీ నాగిరెడ్డి, ప్రతిపక్ష ఉపనాయకులు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ, నేషనల్ డెమోక్రాట్స్ నాయకులు శ్రీ తెన్నేటి, స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ అల్వన్న ఇండిపెండెంటు సభ్యులు శ్రీ వావిలాల తదితరులు వేసిన ప్రశ్నలకు ప్రభుత్వపక్షంవారు సమాధానం చెప్పలేక పోయారు.

"ఆంధ్రరాష్ట్ర మహోద్యమంలో అసువు లర్పించినవారికి తోహ్ఫాలర్పించే తీర్మానం శాసనసభలో చేసినప్పుడు - అప్పుడు కూడా చెరుకు పుడుకుగా కొన్ని ఆశాభంగియ సంఘటనలు జరిగినా- వాటిని గురించి తీర్మానం చేశామా?" అని శ్రీ వంకా సత్యనారాయణ వేసిన సూటి ప్రశ్నకు ప్రభుత్వ పక్షం చెప్పగల్గిన సమాధానం ఏమీ లేకపోయింది.

శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు తమ వమత్కార ధోరణిలో "ఫలానా మంత్రి చనిపోయినప్పుడు - ఆయనప్పటికి శాసనసభ సంతాపం తెలిపినప్పుడు, చెప్పకూడని ఏవరిస్థితుల్లో ఆమంత్రిగారుచనిపోయారో, గురించి చెప్పామా?" అని అడిగినదానికి కూడా ఏమీ సమాధానం రాలేదు.

చివరకు ప్రతిపక్ష నాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు "అసలు, ఉద్యమంలో చనిపోయిన వారిపట్ల సంతాపం వెలిబుచ్చాలని హృదయపూర్వకంగా మీపు ఉన్నదా? లేదా?" అని సుందబ్రద్దలుకొట్టునట్లు అడిగారు.

ప్రతిపక్షాలు ప్రభుత్వ పక్షాన్ని నిలదీస్తూ దాదాపు ఒక గంటసేపు హోరాహోరీగా పోరిన తరువాత, హింసాకాండను ఖండించే భాగాన్ని వేరుగా ప్రతిపాదించడానికి అంగీకరించడం జరిగింది. ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని ఈ విషయంలో వెనుకంజ వేసేటట్లుచేశాయి.

ఐతే శాసనసభా చరిత్రలోనే యెన్నడూ జరగని అపురూప విషయం తృటిలో జరిగిపోయింది. ప్రతిపక్షాలు ప్రతిపాదించిన తొలి తీర్మానం ఏమైనదో తెలియకుండా, అవి చర్చకు రాకుండా ప్రతిపాదకులు అందుపై ఒక్క మాటైనా చెప్పకుండా, ప్రతిపక్షాల తీర్మానానికి ప్రభుత్వపక్షం పోటీగా తెచ్చిన ప్రతిపాదనలు - వాటిని కొంతసేపు "ప్రత్యామ్నాయ" తీర్మానాలనీ," మరికొంతసేపు "సవరణల"నీ చెప్పబడే ప్రభుత్వ ప్రతిపాదనలు - ఆమోదించబడినట్లు స్పీకరు ప్రకటించి వేశారు.

దీనితో సభలంతా అలకల్లోలమైపోయింది. ప్రభుత్వ దగాకోరు వైఖరి నగ్నంగాబైటపడిపోయింది. తమ సంఖ్యాబలం ప్రదర్శించి సభాసంప్రదాయాలను, నియమాలను కూడా ప్రక్కకునెట్టి, ప్రతిపక్షాల మూల తీర్మానానికి ప్రభుత్వ పక్షం బొంగాటాలు దెబ్బకొట్టింది.

ప్రతిపక్ష నాయకులు శ్రీ పిల్లలమర్రి, మార్క్సిస్టు నాయకులు శ్రీ నాగిరెడ్డి తమ మూల తీర్మానం ఏమైందని స్పీకరును పదే పదే అడిగారు. ప్రభుత్వపక్షం ప్రతిపాదించిన "ఖండన"తీర్మానంపై తమ అభిప్రాయాలను తెలుసుకోకుండా ఆమోదానికి పెట్టడం ఏ విధంగా సక్రమం అని అడిగారు. తీవ్ర నిరసన తెలిపారు. అయినా ప్రమోజనంలేక పోయింది. చివరకు స్పీకరు సభనుపాలుచేస్తున్నట్లు ప్రకటించి నిష్క్రమించారు.

మూల తీర్మానం ఏమైందో అర్థంకాని అయోమయ పరిస్థితి ఏర్పడింది. చివరకు పత్రికా విలేకరులను తన గదికి రప్పించుకొని "ఫలాన విధంగా జరిగింది" అని స్పీకర్ చెప్పవలసి వచ్చింది. దీనినిబట్టి సభలో ఎంత గందరగోళ పరిస్థితి ఏర్పడిందో స్పష్టమైంది.

ఈ గందరగోళం కావాలనే ప్రభుత్వం సృష్టించింది. సభ అకస్మాత్తుగా వాయిదా పడే స్థితిని తెచ్చింది. పెచ్చు తమ పక్ష బలంతో ఉక్కు మహోద్యమాన్ని ప్రజల త్యాగాలను కించపరచే విధంగా ప్రవర్తించిన పక్షపాతం స్పష్టమైపోయింది.

విశ్వాసాలు-విమర్శలు

ఇరవై ఏళ్ళ ఏకచ్ఛత్రాధికారం: కాంగ్రెసు అధోగతి?

"ఇరవై సంవత్సరాలుగా ప్రభుత్వంపై ఏకచ్ఛత్రాధిపత్యం మనదని చెప్పగొట్టింది. ఎన్నికలలో కాంగ్రెసు ఓడిపోతే ఈ కల్లబొల్లన్నీ తుడుచుకుపోయి, ఇల్లు శుభ్రపడుతుంది" అంటూ కేంద్ర ప్రభుత్వ రైల్వే మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ కలకత్తాసభలో వక్కాణించారు.

మిస్టర్ ఎ. వి. థిల్లా అధ్యక్షతనుజరిగిన తన్పర్‌న్ అధ్యయన గ్రూపు సమావేశంలో మాట్లాడుతూ మరెన్నో విశేషాలను కూడ పాటిల్ వెల్లడించారు.

దేశంలో జరుగుతున్న సంఘటనలు ప్రభుత్వాన్ని కలవరపరిచేస్తున్నాయట, ప్రజాస్వామ్యానికే ప్రమాదకర మయ్యాయట. ఆర్థిక రంగంలోనేగాక ప్రతి విషయంలో నూ కాంగ్రెసు పరిపాలన దేశాన్ని పూర్తిగా దిగజార్చిందట. వేలకోట్ల రూపాయలు ఋణం పెరిగి ప్రస్తుత తరానికేగాక రాబోవు తరాలపగూడ గుదిబండ కాబోతున్నదట. ఏకాభిప్రాయం గల వ్యక్తులసంస్థగా కాక ప్రస్తుత కాంగ్రెసు పరస్పర విరుద్ధాభిప్రాయాలుగల వారి "మ్యూజియంగా" తయారయిందట.

కాబట్టి కాంగ్రెసుపార్టీ తునాతునకలైన రోజున దేశానికీ, కాంగ్రెసుకూ మంచే జరుగుతుందట.

ప్రభుత్వంలో తమ పాలుబల్యాన్ని పెంచుకోడానికి, హోంశాఖ మంత్రిగా అధికారం చేబట్టి నిరంకుశ పెత్తనం చెలాయించడానికి తాత్పర్యమే పటేల్ కాంగ్రెసు నిండా కేడ్ సభ్యుడు మిస్టర్ పాటిల్, భారత గుత్త పెట్టుబడిదారీవర్గ ప్రముఖులైన బిర్లా అధ్యక్షతను జరిగిన సమావేశంలో తన మనోగతం విప్పుతూపైన పలికే, "అందని ద్రాక్ష పండ్లు కొరకు ఎగరడం చేతగాని మనిషి సర్వప్రథమలో ప్రమాదకరమైనదే" అనే సామెత కావచ్చు.

* * *

ఐతే ఆ వైరాగ్యం ఎంతోకాలం పురుడు గడా! అందుచేతనే దక్షిణంలో ప్రతి సమస్యకాలకు వ్యతిరేకంగా పోరాటం సాగవలసిందే. ఈ విషయాలలో ప్రజలకు చైతన్యం కలిగించడంలో పత్రికలకు ప్రత్యేకబాధ్యత వున్నమాట కూడ వాస్తవమే.

కాని యుద్ధకాలంలో శత్రువులకు విని యోగపడే వార్తలను ప్రకటించకుండా ఆపుచేసినట్లుగా, దారిద్ర్యానికి వ్యతిరేక పోరాటంలో పత్రికలు వాస్తవ పరిస్థితులను దాచినందువల్ల ఏమాత్రం ప్రయోజనముండదు. జీవితంలో యెదుర్కొంటున్న దుర్భర పరిస్థితులను, పూర్వగతికి అద్దం పడుతున్న మూడనమ్మకాలను బట్టబయలు చేయడంలో పత్రికలు యథాశక్తి కృషి చేసినపుడే ప్రజల్లో చైతన్యం పెరుగుతుంది. అలాగే యీ పోరాటం జయించాలని కోరే వారందరూ కూడా దారిద్ర్య పరిస్థితులను మూఢనమ్మకాలను తొలగించేందుకు నిరంతరం కృషి చేయాలని పుంటుంది.

అంతేగాని, దుర్భర పరిస్థితులను దాచిపెట్టడం ఏ విధంగానూ క్షేమకరం కానేకాదు. ఉదాహరణకు గోవధను పూర్తిగా నిషేధించాలని కోరుతూ మత దురంకార శక్తులు ఆందోళనను పూనుకుంటే కాంగ్రెసు నాయకులు ఉపేక్ష వహించారు. రాబోవు ఎన్నికలలో ఓట్ల సంపాదన ఆశతో పార్లమెంటులో కాంగ్రెసుపార్టీ గోవధనిషేధాన్

కొల్లేరు దాళ్వా సాగు దార్లనుండి డిపాజిట్ వసూలు కూడదు

పశ్చిమగోదావరి జిల్లా వ్యవసాయ కార్మికసంఘ కార్యవర్గ తీర్మానం

ఏలూరు, నవంబరు 14

"కొల్లేరుబంజరును సాగుచేస్తున్న వ్యవసాయ కార్మికులైన దాళ్వా సాగుదార్లపై విధించిన పెనాల్టీలను, పాత బకాయిలను రద్దుచేయాలి. వ్యక్తిగత దాళ్వా దరఖాస్తు దార్లకు గ్రాంటు చేయు సందర్భంలో ప్రతి వ్యక్తి ఎకరానకు 20 రూపాయలు ముందుగానే డిపాజిట్టు చేయాలని క్రొత్తగా జారీ అయిన ఉత్తర్వును రద్దు పరచి, వ్యక్తిగత దరఖాస్తుదార్లందరికి 1376వ ఫసలీకి సకాలంలో ఉత్తర్వు లిప్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుచూ పశ్చిమ గోదావరిజిల్లా వ్యవసాయ కార్మికసంఘ కార్యవర్గం తీర్మానించింది.

పశ్చిమ గోదావరిజిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గ విస్తృత సమావేశం తాడేపల్లిగూడెంలో శ్రీ కోండ్రు సుబ్బారావు అధ్యక్షతన జరిగినది.

12-8-66 న భీమవరంలో జిల్లా కార్యవర్గ విస్తృత సమావేశంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘాన్ని ఐక్యంగా నడపాలని సభ్యత్వం చేర్పించిన తరువాత జిల్లా కార్యవర్గాన్ని సమావేశ పరచి, తాలూకా జిల్లా మహాసభలకు తేదీలు నిర్ణయించాలని ఏకగ్రీవముగా తీర్మానించిన తీర్మానమును క్రోసివేసి కొంతమంది సంఘమును చీలదీసి వేరే సంఘము ను పెట్టి, వ్యవసాయ కార్మిక సంఘాన్ని బలహీనపరచుచున్నందుకు తమ విచారమును వెలిబుచ్చుచూ, జిల్లాలో మొదటినుండి పనిచేస్తున్న యీ సంఘాన్ని పటిష్టం చేయుటకు తోడ్పడవలసినదిగా వ్యవసాయ కార్మికులకు విజ్ఞప్తి చేస్తూ కార్యవర్గంవారు తీర్మానించారు.

జిల్లా కార్యవర్గం నుండి చీలిపోయిన వారిస్థానే, క్రొత్తవారిని కోఆప్టు చేసుకొని, శ్రీ పడాల శ్యామసుందరరావు ఎం.ఎల్.ఏ.ను ఉపాధ్యక్షులుగాను, శ్రీ పులవర్తి విజయసారథిని ప్రధాన కార్యదర్శిగాను, శ్రీ పోతురాజు, శ్రీ పుల్లేశ్వరరావును సంయుక్త కార్యదర్శిగాను ఎన్నుకొన్నారు.

ఈ మేరకు మొత్తం కార్యవర్గమిది:

శ్రీ కోండ్రు సుబ్బారావు (అధ్యక్షులు) శ్రీ పడాల శ్యామసుందరరావు, శ్రీ పులవర్తి విజయసారథి, శ్రీ పోతురాజు పుల్లేశ్వరరావు శ్రీ నేతలపోతురాజు, శ్రీ కోటిరాములు, శ్రీ పద్దిశేషయ్య, శ్రీ డి.విశ్వాట్రాజు, శ్రీ గెద్దాడ ఇస్సాకు, శ్రీ మద్దుకూరిసత్యనారాయణ, శ్రీ దుగ్గిరాలగోపాలకృష్ణ, శ్రీ బోడపాటినాయుడు, శ్రీ ఆకులూరి కనకం, శ్రీ నాగిడి సాంబమూర్తి, శ్రీ నెక్కంటి నరసింహారావు, శ్రీ కంచర్ల కాశీవిశ్వనాథరావు, శ్రీ గద్దేలవారి, శ్రీ మువ్వపిడి మునియ్య, శ్రీ కప్పల దైవసహాయం, శ్రీ వంకా సత్యనారాయణ, శ్రీ నాగేశ్వరరావు.

త్వరలో జరుగు ఆంధ్రప్రదేశ్ 8 వ వ్యవసాయ కార్మిక మహాసభకు ప్రతినిధులుగా జిల్లాలో చేర్పించిన సభ్యత్వమునకు తగిన రీతిగా 200 మంది ప్రతినిధులను పంపుటకు నిర్ణయం తీసుకొన్నారు.

ఈ క్రింది తీర్మానములను ఆమోదించడమైనవి. తెంపురూపాయల కూలితో జీవితంగడవని పరిస్థితి. వ్యవసాయ కార్మికులను జీవితానికి సరిపడుకూలి ఇవ్వలేనిపరిస్థితి. ఎక్కువ భాగం రైతులను ఏర్పడింది. ఈ దుస్థితికి కారణం కాంగ్రెసు ప్రభుత్వమేననే సంగతి దృష్టిలో పెట్టుకొని వ్యవసాయ కార్మికులంతా ఐక్యంగా వుండి రైతు ప్రతినిధులతో మాట్లాడి యీ కోతలతరుణంలో కనీసకూలి మూడు రూపాయలకు తక్కువ గాటుండా సాధించుకొనాలని వ్యవసాయ కార్మికులకు విజ్ఞప్తి చేస్తూ తీర్మానించడ మైనది.

వ్యవసాయ కార్మికులు సాగుచేస్తున్న బంజరు భూములకు విధిస్తున్న పెనాల్టీలను రద్దు పరచి వెంటనే పట్టాలివ్వాలని యింధ్రస్థలాలు లేనివారికి వెంటనే యింధ్రస్థలాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుచూ తీర్మానించడ మైనది.

వ్యవసాయ కార్మికులకు వరవతి సౌకర్యము కలుగజేసి, సక్రమమైన పద్ధతిలో అమలు జరుపాలని ప్రభుత్వాన్ని కోరుచూ తీర్మానించడమైనది.

వ్యవసాయ కార్మికులు కిలోదియ్యం రు 0-81 పైసలకు కొనలేని దుస్థితిలోనుండి అనేకమంది పస్తులను గురియగుచున్న యీ తరుణంలో అన్ని ప్రాంతాల్లోను చౌకడిపోలు పెట్టింది. గనర్నమెంటువారు నిర్ణయించిన రేటు రు 0-60 పైసలకు అందించే ఏర్పాట్లు వెంటనే చేయాలని ప్రభుత్వాన్ని కోరుచూ తీర్మానించడమైనది. (వి. వి.)

జమ్ములమడుగు చేనేత ప్రజ పొందిన కొద్దిపాటి సౌకర్యం

డిప్యూటీ కలెక్టర్ వద్దకు ఆకలియాత్ర వెళ్లిన ఫలితం

కడప, నవంబరు 14

కడపజిల్లా ఆహార సలహా కమిటి సమావేశం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతను జరిగింది, ఆ సమావేశంలో ప్రొద్దుటూరు పట్టణ ప్రజలు, జమ్ములమడుగు తాలూకా చేనేత కార్మికులు గతంలో వరుసగా తహశీలుదారు, డిప్యూటీ కలెక్టర్ల వద్దకు రాయబారం పెట్టి తెలియజేసిన కోరికలను పార్లమెంటు సభ్యులు శ్రీ వై. ఈశ్వరరెడ్డి కలెక్టర్ దృష్టికి తీసుకవచ్చి వాటిపై ప్రభుత్వం తీసుకున్న చర్యలను గురించి అడిగారు,

అందుకు కలెక్టరుసమాధానమిస్తూ ఏవార్డుకు సంబంధించిన ధాన్యం డిపో అవార్డులోగాని లేక ఆ ప్రజలకు అతి సమీపంలోగాని, వుండాలని అందుకు ఇష్టపడని డీలరు ఎవరైనా వుంటే అతనిని తొలగించి ఆ డిపోను అయా వార్డుల్లోని లైసెన్సు పొందిన డీలరుకు అప్పగింపవలసిన ప్రభుత్వ అభిప్రాయమని ఆ విధంగా ఆహార కమిటీహామీ తీర్మానించిందని అన్నారు. ఆ సమయంలో జిల్లా సప్లయి ఆఫీసుహామీ జోక్యంకలగజేసుకొని శ్రీ ఈశ్వరరెడ్డి తనకు వ్రాసిన జాబుమేరకు చేనేత ప్రజలు నివసిస్తున్న 19,20,3,2 వార్డులలో తక్షణం ఆటువంటి ఏర్పాట్లు చేయమని ప్రొద్దుటూరు తహశీలుదారుకు వ్రాశానని చెప్పారు.

జమ్ములమడుగు రాయబారము గూర్చి కలెక్టర్ వివరిస్తూ, అప్పటి చేనేత పనివారు కోరినమేరకు ఎర్రజొన్నలను పుష్కలంగా సరఫరా చేస్తున్నామని, ఆ గ్రామాలకు ప్రత్యేకంగా 64 టన్నుల అక్కుర్లను పంపించామని, జీవనభృతి రుణాలకు సంబంధించిన మొత్తం 8 వేల రూపాయల వరకు రిజర్వులో వున్నదని, అవివారికిచ్చే విషయమై ప్రభుత్వానికి వ్రాశానని చెప్పారు.

ఈ సమయంలోనే ఎర్రజొన్నలు ధర క్వింటాల్ 18 రు 7 లు ప్రభుత్వం పెంచిన దని, అందుకు తానేమి చేయజాలననికూడా అన్నారు. (వి. వి.)

గిద్దలూరు వ్యవసాయ కార్మిక మహాసభ

గూడూరు, నవంబరు 14

నెల్లూరు జిల్లా రాపూరు తాలూకా గిద్దలూరు గ్రామంలో అక్టోబరు 30 వ తేదీన శ్రీ సి. సి. సుబ్బయ్య అధ్యక్షతను గ్రామ వ్యవసాయ కార్మిక వార్షిక సభ జరిగింది, సంఘ కృషిని సమీక్ష చేసుకొన్నారు.

గ్రామంలో వున్న 50 కుటుంబాల గిరిజనులు యింధ్రస్థలాలు లేక ఇబ్బందులు పడుచున్నారు. అనాధీనభూమిని అక్రమంగా కొనియున్న గ్రామ కరణాన్ని తొలగించుచూ ఆ స్థానమును గిరిజనుల ఇంధ్రస్థలాలకు మంజూరు చేయవలసినదిగా జిల్లాకలెక్టరును కోరుచూ తీర్మానించారు.

గ్రామానికి రోడ్డులేక ఇబ్బందులు పడుచున్నారు. తురిమెర్ల గ్రామంనుంచి గిద్దలూరు గ్రామానికి రోడ్డును చేర్పాటు చేయమని ప్రభుత్వాన్ని కోరుచూ తీర్మానం చేశారు.

గిద్దలూరు గ్రామంలో రెండువేలమందికి పైగా వ్యవసాయకార్మికులుగాను మైకా కార్మికులుగాను జీవిస్తూ యున్నారు. బియ్యం, జొన్నలు దొరకక ఇబ్బందులు పడుచున్నారు. వెంటనే ప్రభుత్వం గ్రామంలో చౌకడిపోను ఏర్పాటుచేసి తక్కువ ధరలకు బియ్యాన్ని, జొన్నలను అమ్మించాలని తీర్మానించారు.

నూతన సంవత్సరానికి 11 మందితో కమిటీని ఎన్నుకొన్నారు.

రాత్రి సహాసభకు యిద్దరు ప్రతినిధులను పంపాలని తీర్మానించారు.

ఆ రాత్రి గ్రామదాదాపిపద్ద వందాయతీ బోర్డు ప్రెసిడెంటు శ్రీ శేషారెడ్డి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. జిల్లావ్యవసాయ కార్యకసంఘ అధ్యక్షులు శ్రీ వస్కర్ల వేమయ్య దక్షిణ నెల్లూరుజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ యం. శంకరయ్య శ్రీ వెంకటసుబ్బారెడ్డి శ్రీ సి. సి. సుబ్బయ్య శ్రీ ఉర్కుల ఆదికేశయ్యగార్లు కూడా పాల్గొని మాట్లాడి యీ కోతలతరుణంలో కనీసకూలి మూడు రూపాయలకు తక్కువ గాటుండా సాధించుకొనాలని వ్యవసాయ కార్మికులకు విజ్ఞప్తి చేస్తూ తీర్మానించడ మైనది.

వ్యవసాయ కార్మికులు సాగుచేస్తున్న బంజరు భూములకు విధిస్తున్న పెనాల్టీలను రద్దు పరచి వెంటనే పట్టాలివ్వాలని యింధ్రస్థలాలు లేనివారికి వెంటనే యింధ్రస్థలాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుచూ తీర్మానించడ మైనది.

(వి. వి.)

ఇల్లెందు తాలూకా కమ్యూనిస్టు సమితి నిర్ణయాలు

ఖమ్మం, నవంబరు 14

ఖమ్మంజిల్లా, ఇల్లెందు తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం ఇటీవల చూపవరం గ్రామంలో శ్రీ కస్పురి వేణ్ణాచారి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీ చుంచూరు నరసింహారావు, తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ బోడెపూడి రామలింగేశ్వరరావుగారలు పాల్గొన్నారు.

శ్రీ నరసింహారావు రాజకీయ పరిస్థితిపై, శ్రీ బోడెపూడి రామలింగేశ్వరరావు నిర్మాణ పరిస్థితిపై నివేదించారు.

తాలూకాలో 300 మందిని పార్టీసభ్యత్వము చేర్పించుటకు కార్యక్రమం రూపొందించింది.

8 వ ప్రపంచ వ్యవసాయ కార్మిక మహాసభకు 25 మంది ప్రతినిధులను పంపుటకు ప్రాంతాలవారీగా దాన్యతలు తీసుకోబడినవి.

శ్రీకాకుళం జిల్లాలో సమితి ఉపాధ్యాయ సంఘ సమావేశాలు

శ్రీకాకుళం, నవంబరు 15

శ్రీకాకుళంజిల్లా పాలకొండ సమితి ప్రాథమికోపాధ్యాయ సంఘ కార్యవర్గ సమావేశం సంఘ అధ్యక్షులు శ్రీ యర్ల అప్పలస్వామి అధ్యక్షతను పార్వతీపురంలో జరిగినది.

సమావేశంలో సమితి మానేజిమెంటు 58 నుండి 60 సంవత్సరాలకు ఉద్యోగాన్ని పొడిగించే జి.ఓ.ను అమలు చేయకపోవడం గూర్చి, ప్రభుత్వ ఉత్తర్వులకు వ్యతిరేకంగా నిత్యం బదిలీలు జరుగుటయేగాక, గతనెలలో రోజు కొక లిస్టు పెట్టిన మూడు రోజులలో 47 మంది ఉపాధ్యాయులను బదిలీచేయడం గూర్చి ప్రావిడెంటుఫండు అప్పు దరఖాస్తుల తీరు, రిటైర్డ్ వర్ల పెన్షన్‌గూర్చి, సమితిలో నిత్యం ప్రతివిషయంలో ఉపాధ్యాయు లెదుర్కొంటున్న సమస్యలు గూర్చి చర్చించి తీర్మానాలను చేశారు.

జిల్లా సంఘ కార్యదర్శి శ్రీమాదు బాలకృష్ణమ్మ జిల్లా రాష్ట్ర కౌన్సిల్ నిర్ణయాలను, నివేదించారు.

జిల్లా కలెక్టరు, జిల్లా విద్యాశాఖాధికారులు ఉత్తర్వులద్వారా హెచ్చరించినా, యీ సమితులు నిత్యము అక్రమ బదిలీలు ఉద్యోగ విరమణ కాలం పొడగింపు ఉత్తర్వును అమలుచేయక పోవుట, ఆఫీసులో నిత్యము సమస్యలు పరిష్కారం చేయుటలో జరుగుతున్న అవకతవకలు గురించి, తెలిపారు.

షేరుకు మహమ్మదుపురం

శ్రీకాకుళంజిల్లా షేరుమహమ్మదుపురం సమితి ప్రాథమికోపాధ్యాయసంఘసమావేశం నవంబరు 6 న ఎచ్చర్లలోను, పొందూరు లోను జరిగినవి. ఎచ్చర్ల సమావేశంలో 130 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లాసంఘ ఉపాధ్యక్షులు శ్రీ కె. సూర్యనారాయణ రాష్ట్ర కౌన్సిలరు శ్రీ ఎ.వి. వయనులు. సమితిసంఘ కన్వీనరు శ్రీ బి. వి. యన్. రావు, పట్నాయక్ పాల్గొన్నారు. జిల్లా, రాష్ట్ర సంఘాల రిపోర్టులు ప్రవేశపెట్టారు.

పొందూరు సమావేశంలో 150 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ మాదు బాలకృష్ణమ్మ, ఉపాధ్యక్షులు శ్రీ కె. సూర్యనారాయణ, శ్రీ ఎ. వి. వయనులు, శ్రీ బి. వి. యన్. రావు పట్నాయక్‌లు పాల్గొని రిపోర్టులు ప్రవేశపెట్టినారు.

భవిష్యత్ కార్యక్రమం జయప్రదం చేయుటకు అందరూ సిద్ధంగా వుండాలని శ్రీ మాదు బాలకృష్ణమ్మ కోరారు.

ఈ సందర్భంలో పాల్గొన్న సమితి బి. డి. ఓ. సమితిలోని ఉపాధ్యాయుల సమస్యల నన్నిటిని పరిష్కారం చేస్తానన్నాడు. ఈ నెలలో సింగిల్ టీచర్లను చెక్కులు యిచ్చుటకు అంగీకరించారు.

తర్వాత జరిగిన అర్హనైజింగు కమిటీ సమావేశంలో సమితి మహాసభను నవంబరు 8 వ వారంలో జరుపుటకు నిర్ణయించారు.

కోటబొమ్మాళి

శ్రీ కాకుళంజిల్లా, కోటబొమ్మాళి సమితి బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసును నవంబరు 7 న శ్రీమాదుబాలకృష్ణమ్మసమితి ఆఫీసులో కలుసుకొని సమితిలో ఉపాధ్యాయ సమస్యలపై చర్చించారు. గతంలో జరిగిన బదిలీలలో అన్యాయం జరిగిన వారిని తిరిగి పరచ మార్చినానని, స్పెషల్ క్యాజువల్ లీవు జీ.ఓ అందిస్తే దానిని చూస్తానని, మాజీ మానేజర్ స్టేటస్‌కు భంగం కల్గని రీతిగా హెచ్. ఎం, లుగా నుంచుటకు త్వరలోనే పరిష్కరిస్తామని, బి.డి.ఓ. తెలిపారు. అన్ని సమస్యలు ఒకదానితర్వాతయింకొకటి పరిష్కరించుటకు కృషి చేస్తామని అన్నారు.

వీరఘట్టం

శ్రీకాకుళంజిల్లా, వీరఘట్టం సమితి, వీరఘట్టం సెంటరు ప్రాథమికోపాధ్యాయ సంఘ సమావేశము నవంబరు 5 న జరిగింది, 100 మంది ఉపాధ్యాయులు హాజరైనారు. శ్రీమాదు బాలకృష్ణమ్మ పాల్గొని జిల్లా, రాష్ట్ర ఫెడరేషన్ కౌన్సిళ్ళ నిర్ణయాలను తెలిపారు.తర్వాత సెంటరు సంఘమును జిల్లా కౌన్సిలర్లను ఎన్నుకొన్నారు.

నెల్లూరు జిల్లా కోటగ్రామంలో నవంబరు 5న నాలుగు ట్రాక్టర్లయ్యబుల కాపుకు సారాయిని నల్లకాల్వ ఏటివద్ద పడవలో దాచేస్తూ ఉండగా కోట పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు పట్టుకోవడం జరిగింది. ట్యూబులను తెచ్చిన వారు, ఇద్దరు పరారు చిత్తగించినారు. గూడూరు వ్యాపస్తవ్యులగు వెంకట సుబ్బయ్య రమణయ్యలను అరెస్టు చేసి కోట పోలీసు స్టేషనులో వుంచారు, సుమారు వెయ్యి రూపాయల సరుకుంటుందని అంచనా వేస్తున్నారు

'సోవియట్ భూమి' బహుమతీ గ్రహీత శ్రీ కిషన్ చందర్

విశాలాంధ్ర ప్రచురణాలయం ప్రచురించిన పుస్తకాలు

విజయవాడ, నవంబరు 14

సోవియట్‌భూమి సాహిత్య బహుమానం పొందిన శ్రీ కిషన్‌చందర్ ఉర్దూ భాషలో సుప్రసిద్ధ కథారచయిత, ప్రముఖ అభ్యుదయ రచయిత.

వీరు పంజాబ్‌లో 1914లో జన్మించారు.

ఇంతవరకు శ్రీ కిషన్‌చందర్ పుస్తకాలు 40 ప్రచురింపబడ్డాయి. వాటిలో అన్నదాత, గాడిద ఆత్మకథ, జైత్రయాత్ర (పాలాలు మేల్కొన్నప్పుడు), హమ్ బహాశీ హైం, బావన్ పత్తే, మిట్టీకేసనమ్ (విరిగిన విగ్రహాలు), విద్రోహి, పేకముక్కలు, ఏక్ వాయలన్, సమందర్ కే కినారే, మేరీ యాదోంకేదినార్, గర్‌జన్ కీ ఏక్ శామ్ అన్న పుస్తకాలు దాగా ప్రసిద్ధి చెందాయి.

దాదాపు ప్రముఖ భారతీయ భాషలన్నింటిలోనికి శ్రీ కిషన్ చందర్ గ్రంథాలు అనువదింపబడి ప్రకటింపబడ్డాయి. అంతేకాకుండా ఇంగ్లీషు, రష్యన్, పోలిష్, జర్మన్, హంగేరియన్, చెకోస్లోవేకియన్, చీనీ వగైరా విదేశీ భాషల్లోనికి కూడా అనువదింపబడి, ప్రచురింపబడ్డాయి.

'మమత' హిందీ సినిమాకు బహుకథ వస్తువయిన సంభాషణలు రచించారు.

పేకముక్కలు, గాడిద ఆత్మకథ, కిషన్ చందర్ కథలు, జైత్రయాత్ర, విరిగిన విగ్రహాలు విశాలాంధ్ర ప్రచురణాలయం వారిచే ప్రచురింపబడ్డాయి.

7 వేల మంది భారతీయులకు సింహళ పౌరసత్వం

న్యూఢిల్లీ, నవంబరు 15

1964 లో కుదిరిన భారత - సింహళ ఒప్పందం క్రింద సింహళంలోని 6,639 మంది భారతీయులకు 1966 సెప్టెంబరు 1 వ తేదీన సింహళ పౌరసత్వం లభించిందని విదేశాంగశాఖ స్టేట్ మంత్రి శ్రీ దినేష్‌సింగ్ ప్రకటించారు.

ఈ ఒప్పందంక్రింద సుమారు 1500 మంది భారత జాతీయులు స్వదేశం తిరిగి వచ్చారని చెప్పారు.

సిరిమావో ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాన్ని అమలు జరిపే విషయంలో ప్రస్తుత ప్రభుత్వం సహకార వైఖరిని అవలంబిస్తున్నదా?అని శ్రీ భూపేష్ అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబు చెప్తూ పూర్తి సహకారం యిస్తామని ప్రస్తుత ప్రభుత్వం హామీయిచ్చిన దన్నారు.

శ్రీ సబ్బెళ్ల సుబ్బిరెడ్డి మృతి

మార్టేరు, నవంబరు 14

పశ్చిమగోదావరిజిల్లా తణుకు తాలూకా మార్టేరు పట్టణకమ్యూనిస్టుపార్టీ సభ్యులైన శ్రీ సబ్బెళ్ళ సుబ్బిరెడ్డి నవంబరు 10 న పక్షవాతంతో మృతిజెందారు.

1943 లో ఆయన పార్టీ సభ్యత్వమును సంపాదించి అప్పటినుండి పార్టీకార్యక్రమములో పాల్గొన్నారు. లోగడ 6 సంవత్సరములు పంచాయతీబోర్డు సభ్యులుగా పని చేశారు. పట్టణకమ్యూనిస్టుపార్టీ వారి మృతికి సంతాపం తెలిపింది.

గుంటూరుజిల్లా సెకండరీ పాఠశాలల ఆటల వాయిదా

గుంటూరు, నవంబరు 14

కొన్ని పరిస్థితులవల్ల జిల్లా ఆటల పోటీలను 1967 జనవరి 17 వ తేదీకి వాయిదా వేయ నిర్ణయము చేయడమైనదని. ఇంత వరకు ఎంట్రీ ఫారములను పూర్తిచేసి పంపనివారు 1966 డిసెంబరు 10 వ తేదీలోపల పంపవచ్చునని ఆ తర్వాత వచ్చు ఎంట్రీఫారంలు స్వీకరింపబడనవి జిల్లా సెకండరీ స్కూళ్ళ ఆటలసంఘ కార్యదర్శి శ్రీ ఘంటా భాస్కరరావు తెలుపుతున్నారు.

శ్రీ హరిబాబుకు సన్మానం

గణపవరం, నవంబరు 14

పశ్చిమ గోదావరిజిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ చేగొండి వెంకట హరిరామ జోగయ్యగారికి (హరిబాబు) గణపవరం గ్రామంలో సన్మానం చేయనమైనది.

ఆ సాయంకాలం శ్రీ చింతలపాటి సూరపరాజు మేడలో సుమారు 3 వేలమందికి విందు జరిగింది. తరువాత వూరేగింపు జరిగింది.

శ్రీయుతులు పసల సూర్యనారాయణరావు, చీరల భగవాన్‌రాజు, రుద్రరాజు సూర్యనారాయణరాజు, కర్రెడ్డి కుసుమేశ్వరరావు, నలాది నరసింహమూర్తి, వంకా సత్యనారాయణ, ఇందుమూరి సుబ్బరాజు మాట్లాడారు.

22 వ తేదీన సమ్మెకు ప.గో. జిల్లా ఆర్.టి.సి. పనివారి సంసిద్ధత

ఏలూరు, నవంబరు 15

ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ పశ్చిమ గోదావరి జిల్లా బ్రాంచి కౌన్సిల్ సమావేశం ఏలూరు శ్రీ కేసరిపల్లి ఆంజనేయులు నాయకత్వంలో 11 వ తేదీన శ్రీ వై. వి. రావు అధ్యక్షతను జరిగింది, నవంబరు 22 న ఒకరోజు సమ్మె జరుపుటకు వారు ఏకగ్రీవముగా తీర్మానించారు.

కాజువల్ లేబర్ పద్ధతిని రద్దు చేసి, ఆలా పని చేయుచున్నవారందర్ని ధాయ పర్చాలని చేసిన అంతోళన ఫలితముగా, డీకాజువలైజేషన్‌కు కాంట్రోలేషను అంగీకరించింది, కానీ కాజువల్‌గా వున్న కండక్టర్లను, డ్రైవర్లను, కొందర్ని "రిటైనర్సు" అనే పేరుతో మార్చి "సమాన పనికి సమాన వేతనం" అనేసూత్రానికి విరుద్ధముగా కండక్టర్లు డ్రైవర్లకు ఇచ్చేవేతనాలు, అలవెన్సులు యితర సౌకర్యాలు యివ్వకుండా రిటైనర్లకు కాంట్రోలేషను అన్యాయం చేస్తోంది. ఈ అన్యాయానికి వ్యతిరేకముగాను కాంట్రోలేషన్ తన వాగ్దానాలను వమ్ము చేసిన దానికి వ్యతిరేకంగాను ఎంప్లాయిస్ యూనియన్ క్రేంద్ర నెక్రటేరియట్ 26-10-66 నుండి 2-11-66 వరకు రిటైనర్సు నిరాహారవ్రతం చేయాలని అవసరమైతే పని నిలుపుదల చేయాలని తీర్మానించి నోటీసు ఇచ్చింది. యూనియన్ ఆదేశానుసారం వివిధ డిపోల్లో రిటైనర్సు, యితరులు నిరాహారవ్రతం చేశారు. ఈ విధంగా నిరాహారవ్రతం చేసిన రిటైనర్సును వుద్యోగాలనుండి తొలగించాలని కాంట్రోలేషన్ నిర్ణయించడం అన్యాయం అక్రమం, కక్షతోకూడిన చర్య అంతేగాక పట్టవ్యతిరేకంకూడాను. కాంట్రోలేషన్‌యొక్క ఈ వైఖరిని ఈ సమావేశం నిరసిస్తోంది. ఈ నిర్ణయాన్ని అమలు చేయుటకు, కాంట్రోలేషన్ అధికారులు పూనుకుంటే యీ చర్యకు వ్యతిరేకంగా కార్మికులు ప్రత్యక్ష చర్యకు పూనుకొంటారని యీ సమావేశం తెలియ జేస్తోంది. దీనికి కాంట్రోలేషన్ అధికారులే బాధ్యులని తెలియ జేస్తోంది."

నెల్లూరుజిల్లా ఎస్. ఎస్. పి. సమావేశాలు

కనిగిరి, నవంబరు 15

నెల్లూరుజిల్లా సంయుక్త సోషలిస్టుపార్టీ కార్యకర్తల సమావేశము ఇటీవల కనిగిరిలో జరిగినవి. సమావేశానికి జిల్లాలోని పలు ప్రాంతాలనుండి 57 మంది సభ్యులు హాజరయ్యారు. శ్రీ ఎర్రగుంట రాజాగారు అధ్యక్షత వహించగా రాష్ట్ర యస్. యస్. పి. కార్యదర్శి శ్రీ తుమ్మల వీరారెడ్డి దేశములో ని ప్రస్తుత రాజకీయ పరిస్థితి సమీక్షించారు. ప్రజల దీన పరిస్థితులను వివరించి పరిపాలిస్తున్న కాంగ్రెసు అగ్రనాయకుల అవినీతి చరిత్రలను విశదముగా వివరించారు. తరువాత గుంటూరు జిల్లా పార్టీ నాయకులు శ్రీ పలపోలు సాంబయ్య యితర పార్టీలకు ఎస్.ఎస్.పి.కి వున్నసిద్ధాంత విబేధాలను వివరించారు.

తిండిగింజల ధరలు తగ్గించుటకు బదులు ఫుడ్ కార్పొరేషన్‌ద్వారా ప్రభుత్వము కిలో బియ్యం 95 పైసలకు అమ్మించడము ఆ కమతని కనీసము 75 పైసలకు అమ్మించాలని తీర్మానించారు.

కప్పరాల తిప్ప మాజీ నేరస్థ జాతుల ప్రజలు తమ హక్కులకొరకు నెల్లూరు కలెక్టరు కార్యాలయముపద్ద ప్రారంభించనున్న నిరాహారదీక్షను బలపరుస్తూ తీర్మానించారు.

కనిగిరి జాతీయసభ నియోజక వర్గము నుండి పోటీచేయుటకు నిర్ణయించారు.

క్రొత్త జిల్లా కార్యవర్గాన్ని శ్రీ ఎస్. ఎ. రహీమ్ (కార్యదర్శి). శ్రీ కె. ప్రసాదరావు (సహాయ కార్యదర్శి) శ్రీ బత్తుల తిరుపతయ్య శ్రీ ఎస్.యుబ్రహీం శ్రీ జి.వసంతం. శ్రీ జాన్‌లను సభ్యులుగా యెన్నుకొన్నారు.

దమ్మన్నపేట గ్రామ కమ్యూనిస్టు శాఖ

పరంగేడి జిల్లా వర్దన్నపేట బ్లాకు దమ్మన్నపేట గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ సానుభూతిపరుల సమావేశం ఇటీవల జరగింది. సభ్యత్వాన్ని పెంచేస్థాయి చేర్పించాలని విశాలాంధ్రను వందరాష్ట్రంచేయాలని తీర్మానించారు. గ్రామశాఖ కార్యదర్శిగా శ్రీ నీలం రాంరెడ్డిని ఎన్నుకున్నారు. సమావేశానికి బ్లాక్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ గాండ్ల నుల్లయ్య హాజరయ్యారు.

గుంటూరు శ్రీనివాస ఆయుర్వేద భవనములోనూ, నూజివీడు శ్రీ పద్మావతకనగర్‌లో ధన్వంతరి జయంత్యుత్సవాలు జరిగాయి. గుంటూరు సభకు కేంద్ర ఆయుర్వేద బోర్డు సభ్యులు డాక్టరు శిష్టా సుబ్రహ్మణ్యశాస్త్రి అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆయుర్వేద బోర్డు ఉపాధ్యక్షులు శ్రీకవి రాజమోహన్ ప్రారంభం చేశారు.

సవరణ

16-11-66 వ తేదీ "విశాలాంధ్ర" లో రెంటచింతల అరవవేడే అరవవారంలో "విజయవాడ మున్సిపల్ స్కూళ్ళ ఉపాధ్యాయులకు సరాలంలో 'వేతనాలు' అనే శీర్షిక క్రింద రెండవ పేరాలో "అక్టోబర్... చెప్పారు." అను వాక్యానికి బదులుగా "అక్టోబర్ నెలవేతనాలు ఇంతవరకు ఇవ్వలేదు" అని చదువుకోవాలి. ఈ వార్తను ప్రకటించిన వారు శ్రీ ఎం. శ్రీరాములు అనిచదువుకోవాలి. సం॥

లేఖలు

ఉక్కు ఫ్యాక్టరీ; కొందరు నాయకుల అనుచితాలు

మహాశయా,

విశాఖపట్నంలో 5 వ ఉక్కుఫ్యాక్టరీ స్థాపన విషయం ఇంత పెద్దసమస్యగా కేంద్రం తయారు చేసింది. ఆంధ్రప్రజ సవతితల్లి ప్రేమ చూపు, యస్సుపు మొసలికన్నీరు కార్చి సాను భూతి చూపినట్లు నటిస్తున్నారు. 'పుష్పకాయలు దొంగలంటే భుజాలు తడుముకున్నట్లు' 'ఆంధ్రయొక్కహక్కు నేను కాదనటంలేదు. మీలాగానే ఇంకా ఇతర రాష్ట్రాలుకూడా ఉక్కు ఫ్యాక్టరీ కావాలంటున్నాయి' అంటూ చేసిన శ్రీమతి యిందిర ప్రకటన, ఆంధ్రర క్తమును మరింత ఉడుకుపట్టుచేసి, పరిస్థితుల ను యింకను విషమింపచేసింది.

ఆంగ్లో-అమెరికన్ నిపుణులు బృందం, బహుశా, నేలంతోనో ఏహాస్పేటలోనో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపించునట్లు సలహా యిస్తారని, మన మహామేధావులు కామరాజ్, సుబ్రహ్మణ్యం అనించి, అలాకాకపోగా, ఆ నిపుణులకే తలవంపుసచ్చేటట్లు ప్రవర్తించేరు. బహుశా శ్రీమతి ఇందిరను ప్రధానిగా ఎన్నుకోడం వారి చెప్పుచేతలలో నుంచుకొనుట కేమో అనిపిస్తున్న రుజువు కూడా అవుతున్నది. తన్నుమాలిన ధర్మం పెద్దలు చెడ్డబేరమికదా?

యింతటి విపరీత పరిణామములకు దారితీయుటకు కేంద్రము అవకాశము నిచ్చియిస్తుంది. విద్యార్థులను, ఆంధ్ర ప్రజలను, ఉసరదించడానికి ప్రయత్నించడం, వారిపై నేరాలు మోపి, హింసాత్మకమైన చర్యలకు, పూనుకుంటున్నారని అభాండాలు వేయడం దేనికి?

ఏ వైపు చూసినా, ఆంధ్రకు, కేంద్రముగాని, లేక యితరగు పొరుగు రాష్ట్రాలు గాని, న్యాయము చేకూర్చ లేదు, దీనికి బహుశా మన నాయకులలో ఐకమత్యం లేకపోడం ఒక గట్టి కారణ మనుకుంటాను.

నాగార్జున సాగరానికు కనీసం అప్పునిచ్చే విషయంలో నైనా మన రాష్ట్రాలలో ఉన్న జాతీయరహదారులు, రైల్వేలు అభివృద్ధిలో నైనా, ఏదైన కర్మాగారం స్థాపనవిషయంలో నైనా, ఆంధ్ర రాష్ట్రానికి స్థాపన విషయంలో నైనా, మన నదీ జలాలు వాడుకోవడంలో నైనా, మన రాష్ట్ర పరిశ్రమల నిర్మాణంలో నైనా ఎక్కడా మనకు న్యాయం కలుగలేదు. రాష్ట్రం కూడా శ్రీ పొట్టి శ్రీరాములు గారి మరణము తరువాత ఏర్పడినదే.

ఏమైనా

వ్యవసాయరంగం

తైచుంగ్ నేటివ్ వరి-1 దానికి వేసే ఎరువులు

వృక్షాహారమైన భాస్వరమును గురించి. అది పొలానికివేయు సరియైన పద్ధతి గురించి, తైచుంగ్ నేటివ్-1 వరికి ఎంత మోతాదు కావాలన్న విషయాలగురించి 22-10-66 విశాలాంధ్రలో చర్చింపబడింది. దీనిని "సూపర్ ఫాస్ఫేటు" రూపములోగాని, 'అమ్మోఫాస్' రూపములోగాని యెరువంతయు పొలమునకు దమ్ములోనే, ఒకేసారి వేయాలి.వేసిన ఎరువంతయు నేలయొక్క అడుగు పొరలలోనికి యిసుమువలె దోహదము చేసినచో, పంటకాలములో వరిపైరు దానికి కావలసిన భాస్వరమును తీసుకొని, మిగిలిన దానిని నేలక్రింది పొరలలో దాచుకొనును. ఇది నీటితో ఎంత మాత్రం కొట్టుకొనిపోదు. రాబోవు 2 లేక 3 పంటల వరకు దీని గుణము; బలము నేలలో మిగిలిపుండును, పొలం బలపడును.

భాస్వరము ఎక్కువ దిగుబడికి,నాణ్యమైన గట్టి గింజకు, ఎక్కువ పిలకల పెట్టుటకు చాల అవసరం. ఇది అంతయు. వరిచేను మొక్క ప్రథమ దశ జీవితకాలములోనే పైరు గ్రహించుచున్నది. అందుచే దీనిని దమ్ములోనే వేయాలి. ఆతరువాత వేసినచో ఎరువంతయు ఈ పంటకు వృథాఅయి, పైరుకు వృక్షాహారం అందక వలితముండదు.

'నత్రజని': ఈ ఎరువుహామ భాస్వరము వలెనే ముఖ్యమైన వృక్షాహారము నత్రజని అనేక రూపముల రసాయిన ఎరువులలో దొరుకుచున్నది. పచ్చిరొట్టలోను, సేంద్రియ ఎరువులలోను కూడా లభించుచున్నది. రసాయిన ఎరువులలో "అమోనియా సల్ఫేటు" మరియు "యూరియా" ముఖ్యముగా వాడుకలో ఉన్నవి. మొదటి దానిలో నూటికి 20 పౌ॥ నత్రజని, రెండవ దానిలో నూటికి 44 పౌ॥ నత్రజని లభ్యమగును.

"నత్రజని" పైనుండవలె కొండము, ఆకులు పెరుగుటకు మొత్తముమీద పైరు వృద్ధిచెంది, యెదుగుటకు చాల అవసరమన్న సంగతి రైతుసోదరులకు అనుభవముమీద తెలుసును. ఇది పైరుకు మొదట ఆకుపచ్చ రంగు నిచ్చును.దీనిని యొక్కువమోతాదులో వాడితే, పైరు గడ్డకూరి, చీడలకు గురియై పంట నష్టపడును. గింజ రాలుబడిపోరగదు.

నత్రజని రూపములోని వృక్షాహారము. పైరునకు ఎదిగి కొంత వయస్సు వచ్చినపుడే ఎక్కువగా అవసరం. అనగా పైరు బాగుగ దుబ్బుకట్టు కాలములోను, పుష్పించుటకు పూర్వమునున్న ఎక్కువ అవసరం. ఈ విషయం గమనించితే, దీనిని ఎప్పుడెప్పుడు వేయవలెనో నిర్ణయించవచ్చు. తైచుంగ్ నేటివ్-1 నారుమడిలో 25 రోజులు మొదలు 28 రోజులు ఎదిగినతర్వాత పొలంలో నాటవలెను.

ఈ వరికి ప్రకృతం ఎకరానికి 80 పౌ. నత్రజనికి సరిపోవు ఎరువును రైతులకు సరవరా చేయుచున్నది. ఈమొత్తములో (1) దమ్ములో 20 పౌ. నత్రజనిని (అనగా 100 పౌ. అమోనియా సల్ఫేట్) (2) ఊడ్చిన తరువాత 15 రోజుకు 30 పౌ. నత్రజనిని (అనగా 150 పౌ. అమోనియా సల్ఫేట్) (3) ఊడ్చిన 30 రోజులకు మిగిలిన 30 పౌ. నత్రజనిని చేసుపై జల్లవలెను. నత్రజని పొలం అడుగు పొరలలోనికిదానం తటస్థిపోగలదు. నీటితోకొట్టుకుపోదు. పైరీతిని దఫదఫాలుగా యీ వృక్షాహారమును పైరు కందించుట యెంతేని మంచిది. మనిషి తన ఆహారమును దఫాలుగా రోజుకు మూడు సార్లు తీసుకున్నట్లే, వరిపైరుకు దాని జీవిత కాలములో మూడు దఫాలుగా అందించుట అవసరం. పైరు బాగుగా వృద్ధిచెందును.

"పొటాష్": ఇది'మ్యూరేట్ ఆఫ్‌పొటాష్ రూపంలో లభ్యమగును. దీని వాడుకవలన పైరునకు వ్యాధినిరోధకశక్తి, బలిష్టమైన గడ్డిని పుష్టికర గింజలను ఇచ్చును. ఇది పైరునకు "టానిక్" వంటిది. పొటాష్ 25 కే. జి. లు ఎకరం పొలానికి వరే మోతాదు దుబ్బులోనేసూపర్‌ఫాస్ఫేటుతోపాటువెయ్యాలి. సంవత్సరం లోపు వంటిపిల్లలకు త్రైవ్ వాటర్ ఆరోగ్యానికి ఎలా మంచిదో, అలాగే ఇది చేసుకు మంచిది. కొట్టిపాటి ధాన్యం దిగుబడి కూడ హెచ్చునని పరిశోధనలవల్ల తేలుచున్నది.

పైన పర్చించినట్లు భాస్వరము, నత్రజని, పొటాష్ నిష్పత్తి మోతాదులలో పైరుకు అందించి సస్య సంరక్షణ కూడా చేస్తే, తైచుంగ్ నేటివ్-1 వరి ఎకరానికి 80 బస్తాల పైబడి దిగుబడినిచ్చును. మారుచేరు. రాజేంద్రనగర్ పరిశోధనా కేంద్రాలలోను, ఉత్పాహవంతులైన రైతుల పొలాలలోను యీ పోట్టివరి ఎకరానికి 40 బస్తాల పైబడి దిగుబడి నిచ్చినటు మొదటిసారిగా "ఆంధ్రప్రభ" 1-7-1965 దినపత్రికలో వెలువడబడింది. ఇది 30 మొ॥ 36 అంగుళముల కంటెఎక్కువ యెత్తు పెరగనిట్టి పొట్టిజాతికి చెందినది. ఎంత ఎరువైనను భరించును. దేశవాళి రకాలవలె ఎక్కువగా (60 అంగుళములు) పెరిగి నేలమీద వాలిపోయి నష్టపోదు. గింజ ఎక్కువ. గడ్డి తక్కువ.

ఒక్కొక్క ఎరువులో వకటి లేక రెండు వృక్షాహారము లున్నందున, "ఏ ఎరువైనను వకటే" అని అనుకోరాదు. ఎరువులను జాగ్రత్తగా ఎంచుకోవాలి.

చీడలు, తెగుళ్లు : అన్నిపైరులకు వలెనే దీనికుహామ తెగుళ్ళు వచ్చును నివారణోపాయములు, తగు సూచనలు గురించి తరువాత వర్ణింతుము. అన్ని ప్రాణులకు తెగుళ్ళు హామాలేకదా!

ఈ వరికి ఎరువుల వాడకం ఎంత ముఖ్యమో. దీనికి నివారణ పద్ధతి అంతే ముఖ్యం. దీనికి బాగే ఎరువులు మామూలు కంటె మూడు రెట్లు ఎక్కువ. అందుచే క్రిమి సంహారక మందుల వాడకం అతి ముఖ్యం. దేశవాళి అన్నిరకాల మొక్కలైన వానికి అనాదిగా తెగుళ్లు వస్తున్నాయి. చేతికి అందవచ్చునన్నగా తెల్లకంకివేసి నూటికి 20 వంతులకు పైబడి ధాన్యం నష్టం పోతున్నాం. "నాలిపాటు సరిలేద"ని రైతులు అనుకొంటూ వచ్చేరు. కాండము తొలుచు పురుగు ఈ తెల్లకంకికి కారణమని తెలుసుకొన్నాం. నారు పోసిన నాడు మొదలు జాగ్రత్తపడితే, ఈ తెగులు తేలికగా నివారించవచ్చు. ఎండ్రిన్ 1 బొన్సు, 4 గాలన్ల నీటిలో కలిపి పిచికారి చేయడం ఈ నాటి రైతుకు చాలవరకు అలవాటయినది. కొత్తేమీ కాదు.అలాగే,తైచుంగ్‌నేటివ్‌వరికిపురికొన్ని తెగుళ్ళు రావచ్చును. మనిషికి వచ్చే తెగుళ్ళ సంఖ్యతో పోల్చితే, తైచుంగ్‌కు వచ్చే తెగుళ్ళ సంఖ్య చాలతక్కువ. దీనికి భౌమ్య తెగులుగాని, అగ్నితెగులుగాని రాదు. దీనికి "బేక్టీరియల్ బ్లయిట్"అనేతెగులురావచ్చునిత్తనాలను "స్ట్రెప్టోసైక్లిన్" అనే మందు కలిసిన నీటిలో (½ గ్రాము 4 గాలన్లనీటిలో) 8 గంటలు నానబెట్టి, బీజపట్టిచేసి నారు పోయాలి. ప్రస్తుతము ప్రభుత్వమే మందుతో శుద్ధిచేసిన విత్తనాలను రైతులకు అందిస్తున్నారు. అవరకు రైతుకు శ్రమతగ్గింది.

సాధారణముగా రైతు తనవద్ద ఉంచుకో వలసిన క్రిమిసంహారక మందులు మూడు (1) ఎండ్రిన్ (2) కాపర్ ఫంగిసైడ్ (3) స్ట్రెప్టోసైక్లిన్. రైతుకాని, భూకామందు కాని వీటినన్నచో, స్వంత "స్ప్రేయర్" కలిగి వుండడం చాల మంచిది. (దీని ఖరీదు రు. 180/- వ్యవసాయశాఖ వారు రైతుకు దీనిని రు. 135/- లకు ఇస్తున్నారు.)

నారుమడిలో 10వ రోజున, 22వ రోజున ఎండ్రిన్ కలిసిన నీటిని పిచికారి (స్ప్రే)చేయవలెను. 28వ రోజున నారుమడి నుండి తీసిన నారు కట్టలను "కాపర్ ఫంగిసైడ్" కలిసిన నీటిలో వక నిముషం కాలం ముంచి, నారు డుత్పాలి. ఇంతవరకు నారును కాపాడేం. ఇంకా, నాటినతర్వాత,పొలంలో 15వరోజున 30 వ రోజున, 45వ రోజున 60 వ రోజున ఎండ్రిన్ కలిసిన నీటితోను ఈ పెరోజుల లోనే, వకటి రెండుసార్లు "స్ట్రెప్టోసైక్లిన్"ను కూడ కలిసిన నీటితో వరిమీద పిచికారి చేయాలి. (ముందుగా ఎండ్రిన్ కలిసిన నీటితోనే "స్ట్రెప్టోసైక్లిన్" ½ గ్రాము 4 గాలనులలో కలపాలి)

ఇప్పటికి వరికి 90 రోజుల వయస్సు వచ్చును. పొలం అంతటా కంకిలు బయట పడుచుండును. మొత్తం మీద 6 సార్లు పై విధముగా మందులు పిచికారి చేయవలెను దీనిని బట్టి స్వంత "స్ప్రేయర్" యొక్క అవసరం ఏర్పడుచున్నది. ఇంకొక 30 రోజులలో పంట చేతికి వచ్చును!

దీని మంచి లక్షణాలు

1. సరాసరి దిగుబడి యకరానికి 30 బస్తాలపైగా (హెచ్చుపంట 44 బస్తాలు, కనీసం 15 బస్తాలు,)

2. వడ్లలో సీరుశాతం తక్కువ. అంచేత విత్తనాలను ఎక్కువకాలం నిలవవుంచవచ్చు.

3. గింజలో మాంసకృత్తులు ఎక్కువ వచ్చి బియ్యంగా వాడవచ్చు.

4. కంకిలో పొల్లుగింజలుండవు. కంకిలో గింజలు 150 వరకు వుంటాయి. "సూపర్ ఫాస్ఫేటు" సరియైన మోతాదు వాడినప్పుడు ఈ సుగుణం కలదు.

5. దుబ్బులో 20 కర్రలనుండి 40 కర్రల వరకు వుంటాయి.

6. ఎరువంతా ఎక్కువ పిల్లలు పెట్టడానికే పనికి వస్తుంది. చేను ఎత్తుగా ఎదగదు. పడిపోయి నష్టపోదు.

7. దీనిని అన్ని ఋతువులోను సాగు చేయ వచ్చును.

8. ఇది 120 రోజుల పంట. సంవత్సరంలో రెండు పంటలు పండించవచ్చు. దాన్నలో ఆసుకూలం ఎక్కువ.

9. పీలుస్తుచోట్ల పచ్చిరొట్ట ఎరువు వాడడం చాలా మంచిది.

సూచనలు :

1. పొలంలో మురుగులేకుండేలా తెగుళ్ళు తగ్గుతాయి.

2. మురుగునీరుపోయే సదుపాయం చాల అవసరం, మురుగు ఉంటే దిగుబడి చాల తగ్గిపోతుంది. దపదపలు పొలం అరగట్టాలి.

3. నీటి పారుదల సౌకర్యం లాభకరం.

4. "భాస్వరం" తక్కువ మోతాదులో (7 గుళ్ల సూపర్ మామూలు మోతాదు) వాడితే దిగుబడి తగ్గుతుంది.

5. దీనికి ఎకరానికి పెట్టుబడి రు. 220/ కనీసం.

6. దూరపు నాట్లు (అనగా 10×10 అంగుళాలు) ఊడ్చితే దిగుబడి పడిపోతుంది. కావున 8×8 లేక 8×4 దూరంలో నాటాలి దూరంగా ఊడ్చి. ఈ మొదటి పంటలో చాల మంది రైతులు నిరుత్సాహ పడ్డారు.

7. క్రిమిసంహారక మందులు దపాలుగా వాడకపోతే, పంట నష్టపోవచ్చును.

8. గింజ గట్టిపడ్డాక మడిలో నీరు తీసివేయాలి.

9. 100 బస్తాల ధాన్యంకు 77 బస్తాల బియ్యం దిగుబడి దేశవాళీ 65 బస్తాలు మాత్రమే.

ఈ పై సూచనలు పాటించి, 'ఎర్లీ సెకండ్ క్రాపు' అనగా నెల తక్కువ దాన్నా జనవరి మొదటివారంలోనే ఊడ్చితే 31-3-67 లోపునే మంచి ఫలితమును పొందవచ్చు. దాన్నలో ఇది ఎక్కువ అనుకూలం.

(సమాప్తం)

— పి. వి. సుబ్రహ్మణ్యం బి. ఎ.

పొలంలో దాగి పైరు ఎన్ని నెలలుండాలో అన్ని వారాలపాటు దాగివుండు నాయుకపరితో పుంతాలి అని రైతులు అందనుకుంటారు. ఇది సరియైనదేనని ఇప్పుడు సస్యరాయ వ్యవసాయశాఖవారి పరిశోధనలు ఋజువుచేశాయి.

కర్రపెండలం పండించండి

ఒక హెక్టేరు భూమిలో వరికన్న గోధుమ కన్న ఎక్కువ కర్రపెండలం పండుతుంది. పరిశ్రమలలో దీనికి బాగా గిరాకీవుంది. కనుక అది మంచి లాభాలను సంపాదించి పెడుతుంది. దీని ఆకులలో మాంసకృత్తులు ఎక్కువ; అవి పశుగ్రాసంగా ఉపయోగిస్తాయి.

ప్రస్తుత పరిస్థితులలో బియ్యం, గోధుమలు, సరిగా లభించడంలేదు. వాటికిబదులు కర్రపెండలం వాడవచ్చును. ఇది చాల ఆరోగ్యదాయకం కూడాను. పిండిగా, వడియాలుగా-వడుగులుదీనినితినవచ్చును.గోధుమ పిండికి కర్రపెండలం పిండి కలిపితే గోధుమ పిండి ఎక్కువకాలం నిల్వవుంటుంది.

వరి పండించడానికి వలసిన శ్రమలో అయిదవవంతు శ్రమతో కర్రపెండలాన్ని పండించవచ్చును. ఇంకేపైరూ పండని కొండవరియలలో, బంజరు భూములలో ఇది పండుతుంది. వానలు ఎక్కువయినా తక్కువయినా పరవాలేదు. తీవ్రమయిన అనావృష్టిని కూడా కర్రపెండలం తట్టుకోగలదు. నీరు పడినిపోయే భూమి ఏదయినా పనికివస్తుంది కాని, ఎర్రగరుము నేలలయితే మేలు.

వర్షాధారాన పండిస్తే హెక్టేరుకు 9000 - 13500 కిలోల కర్రపెండలం పండుతుంది. నీరు పెట్టి పండిస్తే హెక్టేరుకు 18,00 - 22000 కిలోలు పండుతుంది.

బాటుల కిరుపైపుల చెట్లు నాటండి

ప్రతి వర్షఋతువుకు ముందుగా ఎన్నో మొక్కలు నాటుతారు. కాని వాటిలో ప్రతికి, పెద్దవడే వెన్ని? ఆ నాటి చెట్లు సరయినవి కాకపోతే అవి బ్రతికి వుండగల అవకాశాలు తక్కువ. ఈ అంశాన్ని ముఖ్యంగా బాటల కిరుపైపుల నాటడానికి మొక్కల నెన్నుకునేటపుడు గుర్తుంచుకోవాలి.

చాల మంది బాటల ప్రక్క నాటడానికి - యూకలిప్టస్, అకాశమల్లె, నేరేడు, శీతిష (దిరిసెన) వీనుతరంగేడు, అత్తి - వంటి పెద్ద సయిన చెట్లను ఎన్నుకుంటారు. ఇది పొరబాటు. ఎందుకంటే ఈ పెద్దసయిన చెట్లు గాలివేగంగా వీచినప్పుడుతుపాన్లుదేగినపుడు, విరిగి ప్రాణాపాయం కలింద వచ్చును. రాకపోకలకు ఆటంకం కల్గింద వచ్చును. నల్లతుమ్మ రేగువంటి ముండచెట్లు నాటితే అవిరాల్చే ముళ్ళు మనుష్యులకూ, బండ్లకూ ఇబ్బంది కల్గిస్తాయి.

మరయితే ఎట్లాంటి చెట్లను నాటాలి?

నీడనూ, విలువగల పదార్థాలనూ యిచ్చే చెట్లను నాటాలి. నప్పుడు నేలలయితే పేదచెట్లు నాటుంది. కొద్దిగా చవుకున్న నేలలయితే ఇప్పచెట్లు నాటుంది, పెద్దపొంతాలలో చింత, బంకమట్టి నేలలలోను, 30 అడుగులకన్న ఎక్కువ లోతున నీటిపట్టం వుండే నేలలలో హామిడి, ఇసుక నేలలలో తెల్లదిరిసెన, 40 అడుగులకన్న ఎక్కువ వర్షంవుండేచోట్ల నిద్రగన్నేరు నాటండి.

ఒక పొడుగాటి రోడ్డుమీద ఇరువేపులా ఒకేరకపు చెట్లు నాటితేఅందంగా వుంటాయి, లాభదాయకం కూడాను.

కర్రపెండలం తెచ్చిన లాభం!

"...వంకాయ వంటి కూర లేదని తెనుగుసామెత చెబుతుంది. కాని వంకాయను మించినది ఒకటి వుందని - అది కర్రపెండలమని కే. గోవింద రెడ్డియార్ అంటాడు.

వంకాయ ఎక్కడ? కర్రపెండలం ఎక్కడ? అనవచ్చునుమీరు. కాని నుద్రాసు, చెంగల్పట్టుజిల్లా,అలత్తూరుగ్రామరైతుగోవిందరెడ్డియార్ అనుభవం తెలుసుకుంటే ఆయనతో ఏకీభవిస్తారు.

తన 3½ హెక్టేర్ల భూమిలో ఎన్నో ఏళ్ళు వంకాయలు కాయించాడు రెడ్డియార్. కాని ఎనిమిదేళ్ళనాడు ఒకసారి బరిదె పురుగులూ, కొండను తొలిచి పురుగులూ కలిసి అతడి వంగ పైరుని పూర్తిగా నాశనం చేసివేశాయి. ఒక్క వంకాయి అయినా మిగలలేదు

రెడ్డియార్‌కు ఏమిచెయ్యాలో తోచక తల పట్టుకుని కూచుని వుండగా అతడి మేనల్లుడు వచ్చాడు. ఆ అబ్బాయి అదీయిదీ మాట్లాడుతూ మామయ్యా నువ్వు తప్పకారివంకాయకుబదులు కర్రపెండలం ఎందుకు వేయకూడదు. కర్రపెండలం పైరుకు చీడపురుగుల బెడద తప్పవు అధికాక నీపొలంలోని ఇసుక గరుము కర్రపెండలానికి చాలా అనువైనదికూడాను" అన్నాడు.

'నీకు చెబుతున్నది బాగున్నట్లే వుందిస్మీ' అనుకున్నాడు రెడ్డియార్.

అయితే ఒక పెద్ద ధర్మసందేహం వచ్చి పడింది. "మరింత వరకూ ఈ ప్రాంతంలో ఎవరూ కర్రపెండలాన్ని వేయలేదు, నేను ప్రయత్నిస్తే సఫలమవుతుందో విఫలమవుతుందో విఫలమయితే మరి కొంత డబ్బు దండుగవుతుంది సఫలమవుతే - (కొత్తదారి త్రొక్కిన వాడినవుతాను - అనుకుని ఒక నిర్ణయానికి వచ్చాడు.

అతడి ప్రయత్నం - అద్భుతంగా ఫలించింది. కర్రపెండలం మంచి దిగుబడి నిచ్చింది. అప్పటినుండి నేటిదాక రెడ్డియార్ ప్రతిసారి కర్రపెండలం వేస్తున్నాడు.ఏడాదికి హెక్టారునుండి 2500 రూపాల నికరాదాయం సంపాదిస్తున్నాడు. ఆ ప్రాంతంలో అతడు కర్రపెండలం రెడ్డియారుగా చలామణీ అవుతున్నాడు.

శ్రీ రెడ్డియారు జూన్ నెలలో హెక్టారుకు రెండు అంగుళ పశువుల పెంటను, 1200 కర్ర బూడిదనూ వేసి భూమిని సిద్ధం చేస్తాడు. జులై-ఆగస్టు వున్న కర్రపెండలం దుంప ముక్కలను, హెక్టారుకు 37 500 చొప్పున నాటుతాడు, ఈ దుంప ముక్కలను తన పొలంలో అంతకు ముందుసారి పండించిన దుంపల నుండి తీసుకుంటాడు.

దుంపముక్కలు నాటిన వెంటనే నీరు పెడతాడు. భూమి పరుసుచూచి పదిని కొక సారి చొప్పున 15-20 సార్లు నీరుపెడతాడు రెడ్డియార్.

నెలకొక్కసారి చొప్పున-నాటిన నాలుగు నెలలదాక కలుపు మొక్కలు తీస్తాడు.

నాటిన రెండవ నెలలో తన పైరుపై. బి. హెచ్. సి. (10 శాతం) పల్లి-ఆకులతినే గొంగళి పురుగు నరికడతాడు.

నాటిన 12 నెలలకు కర్రపెండలం తీయడానికి సిద్ధమవుతుంది. కోతకు ముందు పొలానికి తడిపెడతాడు రెడ్డియార్. ఇందువలన దుంపలను పైకితీయడం సులువు అవుతుంది.

ప్రతి హెక్టారునుండి 150 క్వింటాల్సు దుంపలు లభిస్తాయి.

శ్రీ రెడ్డియార్‌ను చూచి ఇపుడు ఎందరో చెంగల్పట్టు రైతులు కర్రపెండలం పండించి మంచి ఆదాయం సంపాదిస్తున్నారు. కర్రపెండలం పోషణకరమైన ఆహారం, కాని చవకగా దొరుకుతుంది. ఇందువలన అక్కడి పేదజనానికి ఎంతోమేలు కలుగుకున్నది.

శ్రీ రెడ్డియార్ కర్రపెండలం మాత్రమే కాదు. నవీన పద్ధతులప్రకారం వరి, చెరకు కూడా పండిస్తున్నాడు. అతడికి సగటున హెక్టారుకు 175 టన్నుల జెఱకూ, 5000 కిలోల వరిధాన్యము లభిస్తున్నాయి.

వరికోతలయ్యాక ఆ భూమిలో రెడ్డియార్ "టిఎంఎ-2" రకం వేరుశెనగవేసి హెక్టేరుకు 17500 కిలోల వేరుశెనక్కాయలను పండించి వాటిని ముద్రాసురాష్ట్ర వ్యవసాయశాఖవారికి విత్తనాలుగా అమ్ముతాడు.

ఇదిగాక 8 హెక్టార్లలో సరుగుడు (దవుక) చెట్లు వేశాడు. దానిమూలంగా హెక్టారుకు 4000 రూ॥ లు వస్తాయి.

విఘ్నాలు ఎన్నివచ్చినా విజయం సాధించి తీరే రైతుపీడకు గోవిందరెడ్డియార్!

కలిపి పెంచవలసిన సన్న నేపియర్ గడ్డి, 'సెంట్రో సీమా' మొక్క

సెంట్రోసీమా అన్నది పశుగ్రాసం ఇస్తుంది.

సన్ననేపియర్ గడిని పైరుచేస్తున్నవారు దానితోబాటు సెంట్రోసీమాను కూడా కలిపి పైరుచేస్తే 1½ రెట్లు ఎక్కువ గ్రాసం లభిస్తుంది. ఈ విషయం రాంచి (బీహార్) వ్యవసాయ కళాశాలవారి పరిశోధనల వలన ఋజువయింది.

ఈ ప్రయోగాలలో హెక్టేరుకు 11 కిలోల సన్న నేపియర్ విత్తనాలూ, 3-6 కిలోల రెగ్యూమస (సెంట్రోసీమా) విత్తనాలూ కలిపి వర్షఋతు ఆరంభంలో వల్లారు. హెక్టేరుకు 33 కిలోల చొప్పున ఒక్క ఫాస్ఫేటు ఎరువులు మాత్రమే వల్లాడు. పశుగ్రాసాన్ని ఏడాదిలో మూడుసార్లు కోశాడు.

సన్ననేపియర్ గడ్డి మాత్రమే పైరు చేసిన అంతకు ముందరి సంవత్సరంకన్న, సెంట్రోసీమా సన్ననేపియర్ గడ్డి కలిపి హెక్టేరుకు 61 క్వింటాల్సు చొప్పున అదనపు గ్రాసం లభించింది, రెండవ సంవత్సరం 126 క్వింటాల్సు అదనపు గ్రాసమూ. మూడవ సంవత్సరం 336 క్వింటాల్సు అదనపు గ్రాసమూ లభించాయి.

ఈ రెండిటిని కలిపి పైరుచేస్తే ఎక్కువ పశుగ్రాసం లభించడమేకాదు. పుష్టినిచ్చే పశుగ్రాసం లభిస్తుంది.

చిత్తడి నేలలను చెట్లు నాటి బాగు చేయండి

చిత్తడి నేలలనూ, బురద నేలలనూ చెట్లు నాటడం ద్వారా బాగుచేయవచ్చును. ఇలు వంటి నేలల నుండి నీరు తీసివేయడానికి గోతులు త్రవ్వి, అవి కూడా ఎట్టి మార్పునూ తేలేక పోయిన చోట్ల - కొండగనేరు, అరటి వంటి చెట్లు నాటిన ఆ నేలల పరిస్థితి బాగుపడుతుంది. అయితే అరటి చెట్లను దుప్ప జంతువుల దాడినుండి కాపాడవలసి వుంటుంది.

ఈ చెట్లు ఇటువంటి నేలలలో ఏవుగా పెరగడమేకాక, బాగా నీటిని పీల్చివేస్తాయి. ఈ విధంగా ఆ నేలలలోని నీరు తగ్గిపోతుంది.

గ్రామాలలో బావులదగ్గర నీరు నిలవ వుండకుండా బావులచుట్టూ ఈ చెట్లు పెంచవచ్చును. అయితే ఈ చెట్లను చుట్టూ ఇటుకలతో కంచెలు నిర్మించి వాటిని జంతువులనుండి రక్షించాలి.

వేరుశెనగకు పట్టే ఎర్రగొంగళి పురుగుల నిర్మూలన

వేరుశెనగ పైచుకు ఎప్పుడయినా ఎర్రగొంగళి పురుగు పట్టే ప్రమాదంవున్నది. ఒకసారి ఈ పురుగు పైచుకు పడితే దాని నింక అరికట్టడం చాల కష్టమయిపోతుంది.

డోడియం ఫ్లోరో సిలికేట్, టాల్క్ (డ్రైడస్ మగ్నీషియం సిలికేట్) యి 1:8 నిష్పత్తిలో కలిపివున్న మందు పొడినిగాని, 10 శాతం బి హెచ్ సి మందు పొడినిగాని హెక్టేరుకు 11-17 కిలోల చొప్పున చల్లడం చాల ముఖ్యం.

ఇరిపి పంట కోశాక పొలాన్ని బాగాదున్ని మట్టిలో వుండగల ఎర్రగొంగళి పురుగుల కోశములమీద ఎండపడేటట్లు, వాటిని పక్షులనేటట్లుగా చేయండి. భూమిపైనే గుంపులుగా వున్న గ్రుడ్లను నాశనం చేయండి, పొలం చుట్టూ రా 8-10 అంగుళాల లోతు గోతులు తీసి గొంగళి పురుగులు ప్రాకి పొలంలోకి రాకుండా అరికట్టండి. ఇవన్నీ నివారణ చర్యలు.

ఈ గొంగళి పురుగులు బివరకు దీపపు పురుగు లవుతాయి. వాటిని దీపపు ఎరలతో చంపండి. వెడల్పాటి 'ట్రే' లో కిరోసిన్ కలిపిన నీరుంచండి ఈ నీటిమధ్య కిరోసిన్ లేదా క్లోరోఫాస్ దీపం వుంచండి. ఈ దీపంచేత ఆకర్షింపబడి పురుగులు వచ్చి ఆ ట్రేలోని నీటిలో పడి చనిపోతాయి.

కాయగూరలు పండించేవారికి కొన్ని సలహాలు

కూరల మొక్కలకు మరీఎక్కువగా రసాయనిక ఎరువులు వేయడం, రసాయనిక ఎరువులు వేశాక నీరు పెట్టకపోవటం.ఇవి చాల మంది చేసే పొరబాట్లు.

రసాయనిక ఎరువులను మొక్కలకు 10 సెం. మీ.ల దూరాన వేయాలి. వేసిన వెంటనే నీరు పెట్టాలి.

విత్తనాలను వరుసలలో నాటితే, రసాయనిక ఎరువులు వేయడం సులువుగా వుంటుంది. కూరలలోట నేల తడిగా వుంటే నీరు పెట్టకండి. తడి ఎక్కువయితే, వంగ, టోమాటోవంటి మొక్కల పూత రాలిపోతుంది. తడిఎక్కువయితే కొన్ని మొక్కలు ఏపుగా పెరుగుతాయి, కాని కాయలు కాయవు.

కొన్ని మొక్కలపట్ల మీరు ప్రత్యేక మయిన శ్రద్ధ వహించాలి, ముల్లంగి, కేరట్ లాంటి కూర మొక్కలు ఏపుగా పెరుగుతాయి కాని వాటి వేళ్ల సరిగా విస్తరింపవు, అట్లాంటప్పుడు, ఆ మొక్కలపై ఆకులన్నీ కత్తిరించివేసి, లోపలి ఆకులు నాల్గయిదింటిని వుంచండి.

పాల మొదలయిన వాటితో కోటను తవ్వేటప్పుడు - మొక్కల వేళ్ళకు దెబ్బ తగలకుండా చూడండి. చేరు దుంపల మొక్కలకు వాటినుండి దుంపలను కోసే రోజుకు - 10-15 రోజులకు ముందుగా నీరు పెట్టడం ఆపండి. ఇట్లాచేస్తే ఆ దుంపల రంగు చక్కని బాగుంటాయి. టొమాటో మొక్కలకు (ముఖ్యంగా పెరటి కోటలలో) చిన్న కర్రలు ఊతంగా కడితే పండ్లు దెబ్బతినవు. వాటికి మంచి రంగు వస్తుంది.

'లెర్మా రాజో' గోధుమ అత్యధిక దిగుబడి నిస్తుంది

హెక్టారుకు 70 క్వింటాల్సు ధాన్యం ఇవ్వగల 'లెర్మా రాజో' అన్న క్రొత్త గోధుమ రకం మన దేశంలో మూడు నాల్గేళ్ళ నుండి పరిశోధింప బడినది.

మెక్సికోనుండి వచ్చిన ఈ పొట్టి రకం గోధుమమొక్క కాండం నిటారుగావుంటుంది. అందువలన ఎక్కువ రసాయనిక ఎరువులు వేసినా అది వాలి పడిపోదు. అనలు రసాయనిక ఎరువులు అధికంగా వేస్తేనే అది ఎక్కువ దిగుబడి నిస్తుంది. హెక్టారుకు 110-112 కిలోల నత్రజని చొప్పున అందివ్వాలి. నాలుగయిదుసార్లు నీరుపెట్టాలి.

దీని విత్తనాలను 2.5 సెంటీ మీటర్లలోతునే వల్లాలి, కాని అంతకన్న ఎక్కువ లోతున వల్లరాదు.

ఈ గోధుమ మొక్క అధికంగా కర్రలు వేస్తుంది. అధిక ధాన్యమూ, అధికగ్రాసమూ ఇస్తుంది. దీని ధాన్యం ఎర్రగా. ఎక్కువ మాంస కృత్తులతో వుంటుంది. దీని పిండితో రుచికరమగు చపాతీలు చేయవచ్చును.

సహకార సంఘాలు

దేశంలో ఈ శతాబ్దారంభంలో అవసరం వున్న వ్యవసాయదారులకు ఋణ సహాయం చెయ్యడానికి సహకార సంఘాలు ఏర్పాటయ్యాయి. ఈ రంగంలో జరిగిన శీఘ్ర కృషి ఫలితంగా ఇప్పుడు అనేకరకాల సహకార సంఘాలు నెలకొల్ప బడ్డాయి. ప్రథమ పంచవర్ష ప్రణాళిక అరంభంలో 1951-52 దేశంలో వివిధ సహకార సంఘాల సంఖ్య 1,80,000 మాత్రమే. కాగా వీటి సంఖ్య ద్వితీయ ప్రణాళిక ఆరంభం నాటికి. 1956-57 2,40,000 కూ తృతీయ ప్రణాళిక ఆరంభంనాటికి 3,30,000కూ పెరిగింది. 1964 - 65 లో వీటిసంఖ్య3,75,000.

1960 - 61 లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సంఖ్య 2,12,000 కాగా 1964 - 65లో వీటి సంఖ్య 2,03,000పు తగ్గింది చతుర్థ ప్రణాళిక ఆఖరునాటికి వీటి సంఖ్యను 1,23,000పు తగ్గించాలని ఉద్దేశిస్తున్నారు. గ్రామాలలో స్వయం శక్తిపై ఆధారపడి శాశ్వతంగా ఉండే సంఘాలకు మాత్రమే ఏర్పాటు చెయ్యాలని ఉద్దేశించిన కారణంగా ఈ ప్రాథమిక సంఘాలను సంఖ్యనుక్రమంగాతగ్గిస్తున్నారు. పరపతి సంఘాలుకాక ఇతరమైన సహకార పరపతి సంఘాల విషయంలో శీఘ్రమైన అభివృద్ధి సాధించడం జరిగింది. వాడకందారులు వ్యవసాయదారులసహకార సంఘాలతోపాటు మార్కెటింగ్,ప్రాసెసింగ్, గృహనిర్మాణం, కార్మిక, పారిశ్రామిక, రవాణా రంగాలలో అధిక సంఖ్యలో సహకారసంఘాలు ఏర్పాటయ్యాయి. ఈ సంఘాలలో సభ్యుల సంఖ్య 1950 - 51 నుంచి 1964 - 65 వరకు 14 సంవత్సరాలలో పదమూడు 3½ రెట్లు పెరిగింది. వీటి వాటా మూలధనం 7 రెట్లుపైగా నిర్వహణ మూలధనం 6 రెట్లు పెరిగింది.

1964-65 సంవత్సరాంతానికి గ్రామాలలో నూరింట 83 గ్రామాలలో ప్రజలలో నూరింట 33 మందికి వ్యవసాయ పరపతి సంఘాల మూలంగా ప్రయోజనాలు కలిగాయి. వీటి ద్వారా వ్యవసాయదారులకు ఇచ్చే ఋణాలు క్రమంగా పెరిగాయి

1965 జూన్ మాసాంతానికి దేశంలో 2231 ప్రాథమిక మార్కెటింగ్ సంఘాలు, 160 జిల్లాస్థాయి సంఘాలు, 19 కేంద్ర మార్కెటింగ్ సంఘాలు, 3 రాష్ట్రస్థాయి సహకార సంఘాల సమాఖ్యలు, జాతీయ సహకార మార్కెటింగు సంఘాల సమాఖ్య ఒకటి ఏర్పాటయ్యాయి. వీటిద్వారా 1965-66 లో రూ. 53 కోట్లు విలువచేసే వ్యవసాయోత్పత్తులు అమ్మకం అయ్యాయి.

సహకార ప్రాసెసింగ్ సంఘాల సంఖ్య ముఖ్యంగా సహకారరంగంలో చక్కెర ఫ్యాక్టరీల సంఖ్య శీఘ్రంగా పెరిగింది 1955-56 లో వీటి సంఖ్య మూడు మాత్రమే. కాగా 1965-66 నాటికి సహకార రంగంలో చక్కెర ఫ్యాక్టరీల సంఖ్య 51 కి పెరిగింది. ఇదేవిధంగా ప్రతి సహకార సంఘాలు

ఆహార సమస్యను శాశ్వతం చేస్తున్న ప్రభుత్వం : రాజ్యసభలో ప్రతిపక్షాల విమర్శ

న్యూఢిల్లీ, నవంబరు 15

కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఆహార సమస్యను శాశ్వతం చేస్తున్నదని ప్రతిపక్ష సభ్యులు నేడు రాజ్యసభలో నిశితంగా విమర్శించారు.

ప్రభుత్వం తన వైఫల్యాలను అంగీకరించి, తక్షణం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు

20 సంవత్సరాల స్వాతంత్ర్యం, 15 సంవత్సరాల ప్రణాళికల అనంతర తర్వాత సైతం ప్రజలకానికి కనీస అవసరాలు తిండి లభ్యం కావడం లేదంటే ప్రభుత్వం నిర్లక్ష్యపడాల్సివుందని తీవ్రంగా విమర్శించారు.

నేడు ఆహారసమస్యపై రాజ్యసభలో ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం పర్చను ప్రారంభిస్తూ కేంద్ర ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం మంజూరు కోసం ఎదురు చూడకుండానే రాష్ట్రాలు వ్యవసాయ ఉత్పత్తి కార్యక్రమాన్ని కొనసాగించడానికి కేంద్రం అనుమతించిందన్నారు, డబ్బు యే మేరకు అందుబాటైతే ఆమేరకు ఈ కార్యక్రమాలను కొనసాగింప వచ్చునని చెప్పడం జరిగిందన్నారు. బీహార్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాలలో ఇటు పరిస్థితిని గురించి వివరించి విదేశీ దురాక్రమణ నాటి కంటే ఈ సంవత్సరం అతి తీవ్రమైన పరిస్థితిని దేశం ఎదుర్కొంటున్నదన్నారు.

అందువల్ల అత్యంత సమర్థవంతంగా పరిపాలన సాగించడం, ధాన్యం రవాణాను ఎక్కడా అవరోధం కలగనీయకుండా నూడడం అవసరమన్నారు. ఆహారధాన్యం రవాణాకు అవరోధం కలిగించేవారు ఎవరైనా దేశానికి ప్రధాన శత్రువు అన్నారు.

దీనిపై ప్రతిపక్ష సభ్యులు ప్రసంగిస్తూ ఆహారసమస్యను శాశ్వతం చేస్తున్న ప్రభుత్వ చర్యలను నిశితంగా విమర్శించారు.

సి. ఎస్. పి. సభ్యుడు శ్రీ దాంకా బిహారీదాస్ ప్రసంగిస్తూ ప్రణాళికా లోపాలూ, డబ్బును దుర్వినియోగ పర్చడం, విదేశీ సహాయంపై అత్యధికంగా ఆధారపడ్డ ప్రభుత్వ విధానమే దేశంలో ప్రస్తుత ఆహారపరిస్థితికి కారణమని విమర్శించారు.

సి. చటర్జీ (మార్క్సిస్టు) మాట్లాడుతూ, సమగ్రమైన భూసంస్కరణలు జరపక పోవడమే ఆహార కొరతకు కారణమన్నారు.

శ్రీ రత్నస్వామి (స్వ) మాట్లాడుతూ, వ్యవసాయ రంగం ప్రాధాన్యాన్ని గుర్తించడంలో ప్రభుత్వం ఇన్నేండ్లుగా విఫలమైందన్నారు.

బెనారస్ హిందూ విశ్వ విద్యాలయం పేరు యథాతథం

లోక్‌సభ నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబరు 15

బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం పేరును యథాతథంగా వుంచాలని లోక్‌సభ నేడు నిర్ణయించింది.

బెనారస్ హిందూ విశ్వవిద్యాలయ చట్టం, రాజ్యసభ ఆమోదం పొంది యీ రోజు లోక్‌సభలో చర్చకు వచ్చింది. ఈ సందర్భంలోనే పలువురు సభ్యులు విశ్వవిద్యాలయం పేరు మార్చుకు అభ్యంతరం చెప్పారు.

ఈ బిల్లుమీద పార్లమెంటు వరకు సమావేశంలో ఆసంపూర్తి చర్చ జరిగింది. కొత్త విద్యామంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ అస్వస్థత కారణంగా సభలో లేనందున, విద్యాశాఖ డిప్యూటీ మంత్రి బిల్లుమీద తరువాయి చర్చ జరపాలని ప్రతిపాదించారు.

అలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయం పేరునుగూడా మార్చేందుకు ప్రభుత్వంహామీ యివ్వాలని శ్రీ హెచ్. వి. కామత్ (ప్రజా సోషలిస్టు), శ్రీ యస్. యం. బెనర్జీ (ఇండి) డిమాండు చేశారు.

మాజీ విద్యామంత్రి శ్రీ చాగ్లా యిందుకు జవాబిస్తూ, బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం సవరణ బిల్లు ముందు ఆమోదింపబడితే దానినిబట్టి మిగతా విషయం చూడవచ్చునన్నారు.

ఈ బిల్లును సాధారణ ఎన్నికలు అయ్యే వరకు వాయిదా వేయాలని ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ సభ్యులొకరు సూచించారు.

మరో కాంగ్రెస్ సభ్యుడు బెనారస్ విశ్వవిద్యాలయం పూర్వ చరిత్రను తడివారు. సంస్కృతంలో దానిపేరు కాశీ విశ్వవిద్యాలయం అనే వుంది. ఇంగ్లీషులోకి వచ్చేటప్పటికి అది బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం అయింది అని చెప్పారు. ఆయన ఆ విశ్వవిద్యాలయానికి సంబంధించిన కొన్ని రికార్డులను సభముందు ప్రస్తావించారు.

శ్రీకృష్ణ ప్రసంగం

(1 వ పేజీ తరువాయి)

పలనీ వుంటుందని నేను హెచ్చరిస్తున్నాను.

శ్రీ శేషయ్య అభీష్టానికి విరుద్ధంగా, గుప్పకోట్‌ను బలవంతంగా లోపలకు ఎక్కిస్తున్నారు. ఇది మహాదారుణమైన విషయం. ఇలాంటి చర్యలు రాష్ట్రంలో మామూలు పరిస్థితులు ఏర్పడడానికి ఎంత మాత్రం తోడ్పడవు.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీపై ఈ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి బుట్టదాఖలు చేశాయి. ఈ శాసనసభ గౌరవం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి, కాంగ్రెసు వారికి ఏ మాత్రం శ్రద్ధాసక్తులు వున్నప్పటికి, వారు తమ పదవులకు రాజీనామా యివ్వాలి.

ఆంధ్రజాతికి కేంద్రంతలపెట్టే ద్రోహాన్ని గురించి ప్రతిపక్షం మొదటినుంచి హెచ్చరిస్తూనే వస్తున్నది. అదే ఈనాడు రుజువు అయింది.

విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపించడమన్న త్రమలను కేంద్ర ప్రభుత్వం ఆంధ్రులలో కల్గించింది. శ్రీ సుబ్రహ్మణ్యం. లాల్‌బహదూర్‌శాస్త్రి ఇందిరాగాంధి మున్నగువారు ఈ సమస్యపై చేసిన ప్రకటనలు ఇందుకు నిదర్శనం.

ప్రధాన మంత్రి ముఖ్యమంత్రికి లేఖ వ్రాయడం, అనంతరం ముఖ్యమంత్రి విశాఖకు పరుగెత్తడం, శ్రీ అమృతరావుచేత నిరాహారదీక్ష విరమింప చేయడం ఈ నాటకమంతా ఏమిటని శ్రీ కృష్ణ ప్రశ్నించారు.

ఈ సందర్భంలో ఎవరు ఏవరిని మోసగించారో తేలాలని ఆయన అన్నారు.

విశాఖ ఉక్కుఫ్యాక్టరీకోసం పెద్దపోరాటం ప్రారంభిస్తామంటూ కాకినాడ రాజకీయ మహాసభలో ఆమోదించిన తీర్మానం ఏమైనదని, కాంగ్రెస్‌వారు తాము చేసిన తీర్మానాని కైనా కట్టుబడి, తమ పదవులకు రాజీనామా చేయాలని శ్రీ కృష్ణ అన్నారు.

కాకినాడ రాజకీయమహాసభలో ఆతీర్మానం ఆమోదించినప్పుడు, ఆ సభలోనే వున్న కేంద్రమంత్రి సంజీవరెడ్డి ఢిల్లీ బహిరంగ సభలో మాట్లాడుతూ ఆందోళనోద్యమాలకు ప్రభుత్వం తలొగ్గి నిర్ణయాలు చేయరాదు నడంద్వారా,విశాఖ ఉక్కుపోరాటానికి తీరని అపచారంచేశారని శ్రీకృష్ణ విమర్శించారు.

తమ స్వార్థగమ్యంకోసం ఆంధ్రజాతి ప్రయోజనాలకు ద్రోహం చేస్తున్న వారంతా ప్రజలకు సంజాయిషీ చెప్పుకోవలసిన సమయం వస్తుందని ఆయన హెచ్చరించారు.

విశాఖ ఉక్కు పోరాటంలో ప్రముఖ పాత్ర వహించిన విద్యార్థి లోకానికి శ్రీకృష్ణ జోహార్లర్పించారు.

ఈ పోరాట సందర్భంలో పోలీసు తుపాకి గుండ్లకు 32 మంది ప్రాణాలర్పించారని శ్రీకృష్ణ పేర్కొన్నారు. ఈ కాల్పులు నిష్కారణంగా జరపబడినవి. విద్యార్థులు ముట్టడి జరపగా, కాల్పులు జరుపవలసని వచ్చినదని పోలీసులు కట్టుకథలల్లి చెబుతున్నారు. కాని, ఇంజనీరింగ్ కాలేజీ హాస్టల్ పైకి పోలీసులు దండెత్తి, ఎందుకు కాల్పులు జరిపారని ఆయన ప్రశ్నించారు.

న్యూఢిల్లీ, నవంబరు 15

లెఫ్టినెంట్ గవర్నరుగా శ్రీ టి. స్వామినాథన్‌ను ప్రభుత్వం నియమించినట్లు విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రకటించింది.

ప్రస్తుతం స్వామినాథన్ ఇనుము, ఉక్కు శాఖ కార్యదర్శిగా వున్నారు.

పత్తి శేషయ్య అరెస్టు

(1 వ పేజీ తరువాయి)

రికై నిరాహారదీక్ష జరిపారు. ఆయనను పోలీసులు అరెస్టుచేయలేదు.

అయితే శేషయ్యను ఎందుకు అరెస్టు చేశారో తెలుసుకోగోరుతున్నాను.

ముఖ్యమంత్రి : శ్రీ శేషయ్య కాంగ్రెస్ వాది. ఎలాంటి త్యాగాన్నైనా కాంగ్రెస్ వారే చేయగలరు.

పిల్లలమర్రి : కావచ్చు. అధికారంలో వున్నవారు మాత్రం త్యాగాలుచెయ్యవలెండి.

ముఖ్యమంత్రి : ఈ విషయంపై నీవు సంతృప్తి పడితే సంతోషం. ఆయన పరిస్థితి క్షీణిస్తున్నది. ప్రజల జీవితాలను రక్షించడం పోలీసుల బాధ్యత.

పిల్లలమర్రి : పోలీసువాళ్ళు ప్రాణాలు భక్షిస్తున్నారు.

శ్రీ శేషయ్యను ప్రస్తుతం వున్న నిబంధనల ప్రకారమే అరెస్టు చేశారని ముఖ్యమంత్రి అన్నారు.

గౌతులచ్చన్న : బలవంతంగా ఆహారాన్ని యెక్కించినందువల్ల అది ఊపిరితిత్తులోనికి పోయిన ఫలితంగా భగత్‌సింగ్, ఆయన అనుచరుడు జితేందర్ దాస్ మరణించిన సత్యం ప్రభుత్వానికి తెలియదా ?

తెన్నేటి : ఆయనను యింకా పోలీసుల నిర్బంధంలోనే వుంచారా? విడుదల చేశారా?

ముఖ్యమంత్రి : ఆయన యింకా ఆస్పత్రిలోనే వున్నారు.

తొలి వార్తలు

17 పౌనుల బరువుతగ్గుదల

హైదరాబాద్, నవంబరు 15

విశాఖలో ఉక్కుఫ్యాక్టరీ నిర్మించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర సచివాలయం ముందు నిరాహార దీక్ష కొనసాగిస్తున్న శ్రీ పత్తి శేషయ్య యిప్పటికి 17 పౌనుల బరువు కోల్పోయారు.

గత 15 రోజులుగా, ఆయన నిరాహార దీక్ష ప్రారంభించిన విషయం పాఠకులకు విదితమే.

పార్లమెంటు ప్రాంతంలో ప్రదర్శనలపై ఆంక్షలు

శ్రీ నందా వైఖరి

న్యూఢిల్లీ, నవంబరు 15

గతవారం రాజధానిలో జరిగిన గోవధ నిషేధ ప్రదర్శనపై ఆంక్ష విధించాలనే నూతనను తాను తిరస్కరించి వుండలేదని, మంత్రి హోం మంత్రి శ్రీ టి. యల్. నందా పార్లమెంటు సభ్యులొకరికి రాసిన లేఖలో పేర్కొన్నారు.

"అలాంటి సూచనగానీ, ప్రతిపాదనగానీ నేనే వచ్చివుండలేదు. అందుకని ఆనమస్యే లేకపోయింది." అని ఆయన ఈ లేఖలో తెలియ జేశారు.

లోగడ సర్దార్ పటేల్ హయాంలో, గోవధ నిషేధ ఆందోళన సందర్భంలో పార్లమెంటు పరిసరాల్లో ప్రదర్శనలను నిషేధిస్తూ ఎలాంటి వుత్తరువు ఇవ్వబడింది తెలియ జేయమని తాను నాలుగో తేదీన హోం శాఖ కార్యాలయానికి రాశానని, భవిష్యత్తులో తీసుకోవలసిన చర్యల గురించి కూడా సమాచారం అడిగానని శ్రీ నందా యీ లేఖలో పేర్కొన్నారు.

ఆదివారంనాడు మంత్రిత్వ శాఖల మార్పిడి జరగకముందు శ్రీ నందా హోం శాఖ సహాయ మంత్రికి మరో లేఖ రాశారు. పార్లమెంటు భవనంచుట్టూ రెండు వైపుల ప్రాంతంలో ఊరేగింపులను నిషేధించి వుండ వలసిందని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ ఎ. ఎస్. ఝా తనను బాలాసాహెబ్ కబ్బుకున్నారనీ, అయినా అనంతర్భంలో ఎప్పుడూ యిలాంటిసూచన చేసి వుండలేదని శ్రీ నందా యీ లేఖలో తెలియ జేశారు.

ఢిల్లీ ప్రాంతీయ ప్రభుత్వంనుండి తనకు అలాంటి సూచనయేదీ అంది వుండనే లేదనీ, అక్టోబర్, నవంబర్ మాసాల్లో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ ఎ. ఎస్. ఝా తనను బాలాసాహెబ్ కబ్బుకున్నారనీ, అయినా అనంతర్భంలో ఎప్పుడూ యిలాంటిసూచనచేసి వుండలేదని శ్రీ నందా యీ లేఖలో తెలియ జేశారు.

మృతవీరులకు జోహార్లర్పించే తీర్మానంపై చర్చ

(1 వ పేజీ తరువాయి)

మంలో అసువులు బాసిన వారిపట్ల సానుభూతి చూపించే సందర్భంలో ఈ ప్రవక్తి ఆ మహోద్యమాన్ని కించపరచడమే అవుతుంది. సంతాప తీర్మానాలు వ్యక్తుల ప్రవర్తన ప్రస్తావన లేకుండా ఏకగ్రీవంగా ఆమోదించడమూ ఈ సభ సంప్రదాయం కాగా ఇప్పుడు దాన్ని పాటించక పోవడం అనుచితం.

శ్రీ గౌతులచ్చన్న (స్వ) ప్రభుత్వ తీర్మానం. చనిపోయినవారు దౌర్జన్య హింసలకి పాల్పడినప్పటికినీ, పోనీలే అని సానుభూతి చూపించ వస్తున్నట్లున్నది.

శ్రీ పల్లలమర్రి (కమ్యూ) : చనిపోయిన వారికి మేము సంతాప తీర్మానం తెస్తే ప్రభుత్వం దౌర్జన్య చర్యల ఖండనకు తీర్మానం తెచ్చింది. సంతాపతీర్మానంఏకగ్రీవంగా ఆమోదించిన తర్వాత దౌర్జన్యాలను నిరసించే తీర్మానాన్ని తెచ్చి మీరన్న మెజారిటీతో ఆమోదింప చేయించుకోండి. అంతే గాని సంతాపానికీ, ఖండనకూ ఎలా పొసుగుతుంది? ఈ ప్రభుత్వానికి మృత వీరులపట్ల సానుభూతిపుంటే ఏకగ్రీవంగా ఆమోదించడం జరగాలి. అలాకాక దొంక తిరుగుడు మార్గం చేపట్టడం గర్హనీయం.

శ్రీ టి. నాగిరెడ్డి (మార్క్సిస్టు) ప్రభుత్వ తీర్మానాన్ని మతీర్మానానికి సవరణగా అంగీకరించడానికి వీలులేదు. అది తీర్మానపు స్వభావాన్నే మార్చేస్తుంది.

శ్రీ వంకా సత్యనారాయణ (కమ్యూ): ఏ మహా ఉద్యమంలోనైనా కొన్ని సందర్భాలలో కొన్నిచోట్ల కొంత దౌర్జన్యాలు జరిగి వుండవచ్చు. ఆంధ్ర రాష్ట్ర ఉద్యమంలో అసువులుబాసినవారికి జోహార్లు అర్పించి నప్పుడు దౌర్జన్యము హింస ప్రవక్తి తీసుకు రాలేదు. అలాగేఇప్పుడూ వాటిప్రవక్తి అనవసరం. శ్రీభట్టం శ్రీరామమూర్తి (కాం)మాట్లాడించినవారికి సానుభూతి తెలిపే అవకాశం మాకు వుండాలి.

ఈ దశలో స్పీకరుతో ప్రతిపక్ష నాయకులూ, మంత్రి సంప్రసంగడంవల్ల సభ 10 నిమిషాలు నిశ్శబ్దంగా వున్నది.

పిమ్మట మంత్రి శ్రీ నరసింహారావు ఇదివరకటి తీర్మానాన్నే, సానుభూతి తెల్పే వాక్యాన్ని ముందుచేర్చి, దౌర్జన్య చర్యల్ని ఖండించే భాగాన్ని తర్వాత మార్చుతూ ప్రతిపాదించారు. సానుభూతి తెలిపే భాగాన్ని ఏకగ్రీవంగా ఆమోదించడానికి తమకు అభ్యంతరం లేదని, అయితే తర్వాత దౌర్జన్యాన్ని నిరసించే భాగాన్ని ప్రతిపక్షాలవారు కూడా ఆమోదించాలనీ సవరణ పెట్టారు. దానిపైన ప్రతిపక్ష నాయకులు శ్రీయుతులు పిల్లలమర్రి, నాగిరెడ్డి, విశ్వనాథం, శ్రీ కృష్ణ మాట్లాడుతూ రెండు ప్రత్యేక అభిప్రాయాలు గల విషయాలను జోడించి జోహార్లు అర్పించడానికి సవరణలు విధించడంవల్ల అభ్యంతరం చెప్పారు. ప్రతిపక్షాలకు చెందినవారు ఎవరూ హింసను ప్రోత్సహించడంలేదనీ, ఐతే దౌర్జన్యాల ప్రవక్తి ఈసందర్భంలో నిర్హేతుకంగా, నిర్దాక్షిణ్యంగా జరిపిన పోలీసు కాల్పులనూ, లాఠీచార్జీలను గూడా హింసా చర్యలుగా పేర్కొనాలని డిమాండ్ చేశారు.

దీనిపై పోలీసు కాల్పులను సమర్థించుకొనడానికి మంత్రి ప్రయత్నంచేస్తూ నిర్హేతుకంగా కాల్పులు జరిపినట్లు ప్రతిపక్షాలు కావాలని ఆరోపిస్తున్నారన్నారు. దానిపై ప్రతిపక్షసభ్యులు మాట్లాడుతూ పోలీసు కాల్పులు ఎలా నిష్కారణంగా, ఏ విధమైన కవ్వింపు లేకుండానే జరిగినవో నిరూపించడానికి కావలసిన వివరాలు తమవద్ద ఉన్నవన్నారు. దానిపై ప్రత్యేకంగా తీర్మానం చేస్తే ఆ చర్చలో వాటిని వివరించ గలమనీ, అయితే దానికీ, జోహార్లర్పించే తీర్మానానికి, ముడిపెట్టరాదనీ స్పష్టం చేశారు. అప్పుడు సదాధ్యక్షులు ప్రభుత్వ తీర్మానంలోని రెండు భాగాలను, మరణించిన వారికి సానుభూతి తెలుపుతున్న భాగాన్ని, దౌర్జన్య చర్యలని నిరసించే భాగాన్నీ, ప్రధాన తీర్మానానికి సవరణగా గుర్తిస్తూ ఓటింగ్‌కు పెట్టి ఆమోదింపబడినట్లు ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరాల మధ్య ప్రకటించారు.

ప్రధాన తీర్మానాన్ని చర్చకు పెట్టకుండా సవరణలను-అవిసవరణలూ తీర్మానాలూ అని చర్చ జరుగుతుండగానే వాటిని ఓటింగ్‌కు పెట్టి ప్రతిపక్షాలవారు తమ అభిప్రాయాలను ప్రకటించే అవకాశంలేకుండా ఆమోదింపబడినట్లు ప్రకటించడము ఇంతవరకు సభలో ఎన్నడూ జరగని పని, ఇది మృతవీరులను కించపరచడమేనని" ఇది సంప్రదాయలకూ, నిబంధనలకూ విరుద్ధమైన చర్య అనీ ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు.

మిచిగన్ మేయరుగా ఒక నీగ్రో ఎన్నిక

మిచిగన్, నవంబరు 15

రెండు లక్షలమంది ప్రజలు గలిగిన ఈ పారిశ్రామిక పట్టణానికి మేయరుగా ఒక నీగ్రో ఎన్నికయ్యారు. ఇతను ఇది వరలో ఒక ఫ్యాక్టరీ కార్మికుడు.

శ్రీ ఫ్లోయిడ్. జె. మెనర్‌కి పట్టణ కమిషన్ గతరాత్రి 5-4 ఓట్లతో ఎన్నికయింది.

ప్రప్రథమంగా నీగ్రో తను సహజంలోనికి ఒకమనిషిగా రావాలని కోరుకొంటాడనీ, అతను ఇంతకన్నా ఏమీ కోరడనీ శ్రీ మెకర్రీ అన్నారు.

ఈ ఎన్నికలలో జాతీయ దురహంకారం ఎట్టి పాత్ర వహించ లేదని ఆయన అన్నారు.

ఐ. రా. స. లో చైనా సభ్యత్వానికి అమెరికా ప్రతిఘటన

వాషింగ్టన్, నవంబరు 15

బాంగ్‌కాక్‌లోని అధీనంలో వున్న చైనా స్థానంలో కమ్యూనిస్టు చైనాను ఐక్యరాజ్య సమితిలో చేర్చుటకు ఎట్టి ప్రయత్నం జరిగినా దానిని అమెరికా గట్టిగా వ్యతిరేకిస్తుందని అమెరికా ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

గుంటూరు కాల్పుల్లో గాయపడిన వారి అరెస్టులు

జనరల్ ఆస్పత్రి చుట్టూ పోలీసు నిఘా

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, నవంబరు 15

ఉక్కు ఫ్యాక్టరీ ఆందోళన సందర్భంగా అక్టోబరు 31 వ తేదీన గుంటూరులో పోలీసులు జరిపిన కాల్పుల్లో గాయపడి స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న 7 గురు యువకులను పోలీసులు నేటి సాయంత్రం అరెస్టు చేశారు.

వీరిని ఆస్పత్రి అధికారులే ఆస్పత్రినుంచి డిశ్చార్జి చేయించి అరెస్టుచేసి లాలాపేట పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధంలో వుంచారు.

ఆస్పత్రి చుట్టూ నిఘా

గాయపడిన వ్యక్తులు చికిత్స పొందుతున్న జనరల్ ఆస్పత్రిలోని 16 వ వార్డు చుట్టూ. ఆస్పత్రిచుట్టూ పోలీసుల. సి.ఐ.డీల నిఘా చాలా జాస్తిగా వుంది. దెబ్బలతిని చికిత్స పొందుతున్నవారిని పరామర్శించేందుకు ఎవరెవరు వచ్చి పోతున్నారో కనిపెట్టే నిమిత్తం ఒక సి. ఐ. డి. ఉద్యోగిని మూలవ్యాధి నెపంతో ఆస్పత్రిలో చేర్పించినట్లు తెలుస్తున్నది. ఇతనికి ఆ వార్డులో బెడ్ ఇవ్వడం కోసం అంతకు ముందు చికిత్సపొందుతున్న ఒక గాయపడిన వ్యక్తిని, ఆతనికి నయం కాకముందే బెడ్‌మీద నుండి లాగివేసి ఆ బెడ్‌ను సి. ఐ. డి. కి ప్రత్యేకించినట్లు చెప్పబడుచున్నది.

ఆస్పత్రి అధికారులు సైతం పోలీసు వారితో షరతైతే గాయపడి చికిత్సపొందుతున్న వారిపట్ల చాలా తూష్ణీ భావంతో వ్యవహరిస్తున్నారని రోగులు చెపుతున్నారు.

నేడు పోలీసులు అరెస్టుచేసిన వారిలో శ్రీయుతులు పలివేటి అరుణబోస్, కె.హెచ్. ప్రసాద్ (రవి స్టుడెంట్ యిలో కాలేజీ విద్యార్థి) హోటల్ వర్కర్స్ శ్రీయుతులు కె మస్తాన్, షేక్ మదార్‌సాహెబ్, చింతా సుబ్బారావు, శ్రీ కె. ఆర్జా దాబు (మెకానిక్) షేక్ సుభాని (మైలర్) ఉన్నారు.

విద్యాసంస్థల ఎదుట పోలీసు కాపలా

గుంటూరు, నవంబరు 15

గుంటూరు పట్టణంలో విద్యా సంస్థలు నేడు ప్రారంభమైనాయి. విద్యార్థులు మామూలుగా తరగతులకు హాజరౌతున్నారు. కానీ ప్రతి కళాశాల ముందు పోలీసు వ్యాన్లు సిద్ధంగావుండి కాపలా కాస్తున్నాయి.

విద్యా సంస్థల ముందు పోలీసుల ప్రవేశం అవసరంలేదని స్థానిక హిందూ కళాశాల ప్రిన్సిపాల్ వారించినప్పటికీ, లెక్కచేయకుండా పోలీసులు కావలా కాస్తున్నట్టు చెప్పబడు తున్నది.

దానితో విద్యార్థులు కొందరిని కేసులలో ఇరికించడానికే పోలీసులు ప్రయత్నిస్తూ వున్నట్టు విద్యార్థులు భీతిచెందుతున్నారు.

వర్తకులచే సిగరెట్లు ధరలు కృత్రిమంగా పెంపుదల

గుంటూరు, నవంబరు 15

గుంటూరు పట్టణంలో వర్తకులు సిగరెట్ల ధరలను కృత్రిమంగా పెంచివేశారు. ప్రధానంగా సామాన్యులు వాడే చార్మినార్, నేవీకట్ గోల్డుఫ్లాక్, పాసింగ్‌షో, బర్కిలీ, నిజాము మున్నగు సిగరెట్ల ధరలు 10 సిగరెట్లు గల పెట్టెకు మూడు పైసలు, ఐదు పైసలు చొప్పున అధనంగా పెంచి అమ్మకం కొనసాగిస్తున్నారు.

ప్రకటన

శ్రీశైల క్షేత్రనగర ఆల్ ఇండియా ఆర్యవైశ్య అన్నసత్ర సంఘం శ్రీశైలము.

ఆర్యవైశ్య సోదర సోదరీ మణులకు విజ్ఞప్తి

శ్రీశైలములో పై సత్రములో 23-11-66 నుండి 29-11-66 వరకు శ్రీ సాంబసదాశివ నామ సప్తాహము జరిపి, 30-11-66 వ తేదీ పూర్ణాహుతి జరుపబడును. ఏడు దినములు అహోరాత్రులు నామభజనలు జరుగును. ప్రతి దినము ఉదయం 6 గంటలకు శ్రీ భగవద్గీతా పారాయణము, సాయంత్రము 5 గంటలకు శ్రీ తెల్లాకుల వెంకటేశ్వర గుప్తగారి ఆధ్వర్యమున పేరుగాంచిన హరిదాసులచే హరికథా కాలక్షేపములు జరుగును. ఆర్యవైశ్యులకు షడ్రసోపేతంబగు భోజనసహిత సౌకర్యములు గావింప బడునుగాన భక్తాదులెల్లరు విచ్చేయ గోరుచున్నాము.

గ్రంథి రఘురామగుప్త,
ప్రెసిడెంటు
ఆఫీసు - తట్లపాడు, ఆ. ప్రా.

ప్రకటన

శ్రీశైల క్షేత్రనగర ఆల్ ఇండియా అన్నసత్ర సంఘం

శ్రీశైలమువారి సర్వసభ్య సమావేశము 23-11-66 వ తేదీ సాయంత్రము 2 గంటలకు శ్రీశైలములో మన సత్ర భవనములో జరుగును గాన సభ్యులెల్లరు విచ్చేయ గోరుచున్నాము.

చర్చ నీయాంశములు

1. 1961 సం॥ నుండి 1965 సం॥ ముల జమాఖర్చులు పరిశీలించి ఆమోదించుటను గురించి.
2. 1966 - 67 సంవత్సరముల అందనా బడ్జెట్ పరిశీలించి ఆమోదించుటను గురించి.
3. ఒత్యవసరమైన విషయములు చర్చించి తీర్మానించుట.
4. నూతన కార్యవర్గమును ఎన్నుకొని, నూతన కార్యవర్గమునుండి 1 అధ్యక్షుడు 4 వుపాధ్యక్షులు, 1 కార్యదర్శి 4 సహాయ కార్యదర్శులు, 1 కోశాధికారిని ఎన్నుకొనుట.

[సం.] మూర్తి వెంకటేశ్వర్లు.
కార్యదర్శి,
ఆఫీసు - తట్లపాడు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పబ్లిక్ వర్క్సు శాఖ

చిట్ టెండరు నోటీసు

దాండవా రిజర్వాయరు ప్రాజెక్టు-నాతవరము నర్సీపట్టణం తాలూకా విశాఖ పట్టణము జిల్లా.

ఈ దిగువనుదహరించిన పనులకు ఈ కార్యాలయము యొక్క నెం. 4278 M తేదీ 6-10-66 న ప్రకటింపబడిన టెండర్లు కోరబడిన తేది. 19-12-66 4 గం॥ వరకు వాయిదా వేయబడినది. టెండర్లు అదేరోజున సాయంత్రం 4-30 గం॥కు తెరువబడును. టెండరు పత్రములు 14-12-66 తేదీనుండి 17-12-66 వరకు పొందవచ్చును. మిగిలిన షరతులు అన్నియు వర్తించును.

(1) దాండవా రిజర్వాయరు ఎడమ కాలువపై 3/0 నుండి 3/1 వరకు త్రవ్వుట.
2. దాండవా రిజర్వాయరు ఎడమకాలువపై 3/0 నుండి 3/1 వరకు త్రవ్వుట
3. దాండవా రిజర్వాయరు ఎడమకాలువపై 3/0 నుండి 7/3 వరకు త్రవ్వుట.
4. దాండవా రిజర్వాయరు కాలువకు దన్నుల్ కట్టుట.
పై 0/7 + 660 వద్ద అండర్.

[సం] జి సుబ్బారావు.
సూపరింటెండింగు యింజనీరు,
వాల్తేరు సర్కిలు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పబ్లిక్ వర్క్సు శాఖ

చిట్ టెండరు నోటీసు

పల్లవ మరుగుకాల్వను పై % నుండి 10/7+420 వరకు నిర్దిష్టమైన పరిమితికి పునర్నిర్మించుటకుగాను పిలువబడిన టెండర్లు అయిదు లక్షల మరియు అ పై రిజిష్టరయిన 'బి' క్లాసు కంట్రాక్టర్లనుండి K 2 కంట్రాక్టు ఫారము లో శ్రీ సూపరింటెండింగు యింజనీరు విజయవాడ సర్కిలువారికి విజయవాడలోనున్న వారి ఆఫీసులో ది 9-12-66 సాయంత్రం 4.00 గం॥ వరకు తీసుకొనబడును. మిగతా వివరములకు దరఖాస్తు పై వారికి చేయబడినది.

1. టెండరు ఫారములు ఖరీదు రు. 5-15
2. ప్రతిపను దరావతు రు. 3,100-00
3. టెండరు ఫారములను అఖరు తేది 1-12-66.

టెండరు ఫారములకు దరఖాస్తు సూపరింటెండింగు ఇంజనీరువారి పర్సనల్ అసిస్టెంటుకు పంపబడును.

(సం) పి. వెంకటపతిరాజు,
సూపరింటెండింగు ఇంజనీరు,
విజయవాడ సర్కిలు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పబ్లిక్ వర్క్సు శాఖ

చిట్ టెండరు నోటీసు

దాండవా రిజర్వాయరు ప్రాజెక్టు-నాతవరము నర్సీపట్టణం తాలూకా విశాఖ పట్టణము జిల్లా.

ఈ దిగువనుదహరించిన పనులకు ఈ కార్యాలయము యొక్క నెం. 4176/M ది 30-9-66 తేదీలో ప్రకటింపబడిన టెండర్లు వాయిదా వేయబడినవి. టెండర్లు అందుకొనుటకు 19-12-66 తేదీ సాయంకాలము 4 గంటల వరకు గడువు పెంచబడినది. టెండర్లు 19-12-66వ తేదీ సాయంకాలము 4-30 గంటలకు తెరువబడును.

టెండరు షెడ్యూలు 14-12-66 నుండి 17-12-66 వరకు లభ్యమగును. మిగతా షరతులలో మార్పు లేదు.

"కళ్యాణపులోవా రిజర్వాయరుకు L.S. 3170 నుండి 3415 అడుగుల మధ్య స్పిల్ వే కట్టుటకు.

[సం] జి సుబ్బారావు,
సూపరింటెండింగు యింజనీరు, పి.డబ్ల్యు.డి.
వాల్తేరు సర్కిల్.
విశాఖపట్నం-2.

వి. ఐ. లెనిన్ గ్రంథాలు

		పేజీలు	రు.
1. మార్క్సు, ఎంగిల్స్, మార్క్సిజం	—వి. ఐ. లెనిన్	620	2.70
2. ఆసియా జాగృతి	...	118	0.75
3. సోషలిస్టుభావశాస్త్రంసంస్కృతి	...	96	0.25
4. శాంతియుత సహజీవనం	...	175	0.90

★

పోస్టేజి అదనం: ప్రతులకు:

విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ-2

విశాలాంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్‌బజారు, హైదరాబాద్

ADMARK

ప్రతిపక్షాలచే ప్రశ్నోత్తరాల బహిష్కరణ

హైదరాబాద్, నవంబరు 15

5 వ ఉక్కుఫ్యాక్టరీ విషయంలో కేంద్రం చేసిన అన్యాయం ఫలితంగా రాష్ట్రంలో యేర్పడిన తీవ్ర పరిస్థితి దృష్ట్యా, ఈ అన్యాయానికి నిరసనగా సాగిన మహోద్యమంలో అసువులర్పించిన 32 మంది అమరవీరులకు జోహార్లర్పించేందుకు ఉద్దేశించిన ప్రతిపక్షాలవారు తెచ్చిన తీర్మానాన్ని ప్రవేశపెట్టడానికి వీలుగానూ, ప్రశ్నోత్తరాల వ్యవధిని రద్దుచేయాలన్న తమకోర్కెను ప్రభుత్వ పక్షం మొండిగా తిరస్కరించడంతో, ప్రతిపక్ష సభ్యులంతా నేడు ప్రశ్నోత్తరాల కాలాన్ని బహిష్కరించారు.

కరువు ప్రాంతాల సహాయార్థమై వస్తు సేకరణకు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 15

బీహార్, ఉత్తరప్రదేశ్‌లోని కరువు ప్రాంతాల బీదప్రజల సహాయార్థం ఆహార ధాన్యాలు, బట్టలు, నూలు, పులస్ రగ్గులు మందులు తదితర అవసరవస్తువులను ఇండ్ల వెంట తిరిగి ప్రోగుచేయనుని అఖిలభారత కాంగ్రెసు కమిటీ శ్రీలంకా ప్రజాసేవాశక్తి కలిగిన సోదరసంఘాలకు విజ్ఞప్తి చేసింది.

ఈ విజ్ఞప్తి పత్రంపై శ్రీమతి ముకుల్ బెనర్జీ, శ్రీమతి తేజిబచ్‌దన్, కుమారి శకుంతల నుల్తన్ సంతకాలు చేశారు.

ప్రోగుచేసిన వస్తువుల్ని నవంబరు 19 వ తేదీకి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి పేరిట పంపాలని కోరారు.

పశ్చిమ జర్మనీలోని ప్రొటెస్టెంటు చర్చీ పత్రకర్తల ద్వారా 4,1,000 డాలర్ల ఆహార పదార్థాలు పంపబడతాయి.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు
(ప్రాజెక్టు విభాగము) శ్రీశైలము ప్రాజెక్టు సర్కిలు [సివిలు]
శ్రీశైలము ప్రాజెక్టు కాలని - కర్నూలు జిల్లా.

టెండరు నోటీస్ నెం. 5/66 - 67.

ఈ దిగువ సుదహరించిన పనులకుగాను సీలువేసిన టెండర్లు కె. 2 ఫారములో శ్రీశైలము ప్రాజెక్టు సూపరింటెండింగ్ యింజనీర్ (సివిలు) వారిచే శ్రీశైలము ప్రాజెక్టు కాలనీలో వారి కార్యాలయమునందు ది. 13—12—1966 న సాయంత్రం 4 గంటల వరకూ పుచ్చుకోబడును.

వరుస నెంబరు	పని పేరు	దరావత్తు రూ.	టెండరు ఫారముల ఖరీదు రూ.	కంట్రాక్టు కాలపరిమితి
1.	శ్రీశైలము డామ్ సమీపమున కృష్ణానదికి ఎడమ పార్శ్వము సర్‌హ్యాటు హౌసు జేసిపట్టం నుండి నిర్మించుట	3,275/-	10—00	4 నెలలు

టెండరు ఫారములకు అప్లికేషనులు సూపరింటెండింగ్ యింజనీర్ వారి పర్సనల్ అసిస్టెంటు, శ్రీశైలము ప్రాజెక్టు సర్కిలు (సివిలు) గారికి పంపుకొనవలయును. టెండరు ఫారముల ఖరీదు శ్రీశైలము ప్రాజెక్టు టౌను షిప్‌లోని స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియాబ్రాంచి మీద డ్రాఫ్టుగా గాని (లేక) మార్కాపురంలో సబ్ ట్రెజరీలో 'P. W. III Other Remittences' ఖాతాకు డైరెక్టర్ ఆఫ్ అక్కౌంట్సు. శ్రీశైలము ప్రాజెక్టు వారి పేర చెల్లించి, సదరు బ్యాంకు డ్రాఫ్టు (లేక) చలాను దరఖాస్తుతో పంపవలయును. సదరు ఫారముల ఖరీదు ఒకసారి కట్టిన తరువాత ఎట్టి పరిస్థితులలోను వాపసు చేయబడదు. టెండరు ఫారములకు అప్లికేషనులు 30—11—66 తేదీ లోగా పంపుకోవలయును.

టెండరు ఫారములు ఆఫీసు పనిచేయు కాలములో 3—12—66 తేదీ తరువాత ఆఫీసునందు దొరకును. టెండరు ఫారములు పోస్టులో పంపబడవు.

సదా:— శ్రీశైలము ప్రాజెక్టు డిప్ యింజనీర్ వారి పేర రు. 50,000/- ల నిలకడ దరావత్తు చెల్లించిన కంట్రాక్టర్లు పై సుదహరించిన ధరావత్తులో 2/3 వ వంతు చెల్లించుటకు అనుమతింపదమైనది.

(సం.) జె. రాజారావు,
సూపరింటెండింగ్ యింజనీర్ (సివిల్)
ది. 11—11—1966

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా విజయవాడ తాలూకా తోట్లవల్లూరు గ్రామ పంచాయతీకి ఈ దిగువ సుదహరించిన వస్తువులు సప్లయి చేయుటకు మరియు పనులు చేయుటకు సీల్డు టెండరులు ది 1.12.66 వ తేదీ గురువారము సాయంత్రము 4 గంటలవరకు సదరు పంచాయతీ ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారిచేగాని లేక వారిచే అనుమతింపబడినవారిచేగాని తీసుకొనబడి అదే దినము సాయంత్రం 4.30 గంటలకు ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారిచేగాని, లేక వారిచే అనుమతింపబడిన వేరొకరిచేగాని హాజరయిన టెండరుదారుల సమక్షమున తెరువబడును. 1.12.66 న వెలవు. వెలవుగా ప్రభుత్వమువారు ప్రకటించిన వెలవు పనులకు పనిరోజున టెండరు 4 గంటలకు తీసుకొనబడును. డిపాజిట్టు చెల్లించని టెండరులు అంగీకరింపబడవు. పంచాయతీవారికి టెండరు దాఖలుపరిచిన వ్యక్తిపై సదరు పనిని పూర్తిచేయలేరు అనే నమ్మకము ఉన్నట్లయితే చెల్లించిన ధరావత్తుకంటె ఎక్కువ దరావత్తు చెల్లించవలసినదిగా కోరుటకు హక్కు కలిగియున్నారు. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

క్రమ సంఖ్య	సప్లయి చేయవలసిన పనియొక్క వస్తు వివరములు	ఎస్టిమేటు	చెల్లించవలసిన ధరావత్తు
1.	ఈ పంచాయతీ శివారు అయిన భద్రిరాజుపాలెం గ్రామములో 4 రోడ్లకు రబ్బీషుతో రోడ్లువేయుట	రు. 2020-00	100-00
2	భద్రిరాజుపాలెం వాడ్పు రోడ్డుకు మెటలుతో రోడ్డువేయుట	రు. 2400-00	120-00
3.	భద్రిరాజుపాలెం గంగానమ్మ టెంపులు స్ట్రీటుకు మెటలుతో రోడ్డువేయుట	రు. 1800-00	90-00
4.	భద్రిరాజుపాలెంలో తూర్పు డొంక రోడ్డుకు మెటలుతో రోడ్డువేయుట	రు. 3000-00	150-00
5.	తోట్లవల్లూరు కాపుల రాజులయము వీధికి హైవేస్ రోడ్డునుండి కట్ట పొడవు వైపుపరీ హెల్తు సెంటరు వరకు మెటలురోడ్డు వేయుట	రు. 5000-00	250-00
6.	తోట్లవల్లూరు గ్రామ పంచాయతీకి చెందిన లైబ్రరీకి పుస్తకములు సప్లయిచేయుట. కోటేషనులు. ది 1—12—66 సాయంత్రము 4.00 గంటలవరకు తీసుకొనబడి అదే దినము 4.30 గంటలకు తెరువబడును	—	20-00
7.	తోట్లవల్లూరు గ్రామ పంచాయతీ తాలూకా D. & O. Trades నోటిఫికేషనుకాపీలు ఇంగ్లీషు 200, తెలుగు కాపీలు 200 ప్రింటుచేసి సప్లయి చేయుటకు కొటేషనులు ది1-12-66 సాయంత్రము 4 గంటల వరకు తీసుకొనబడి అదే దినము 4.30 గంటలకు తెరువబడును	—	10-00
8.	తోట్లవల్లూరు పంచాయతీ పార్కులకు పూలమొక్కలు సప్లయి చేయుట	—	5-00

యస్. సత్యనారాయణ,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
తోట్లవల్లూరు పంచాయతీ,
తోట్లవల్లూరు 14—11—66.

ప్రయివేటు విమానకంపెనీపట్ల ప్రభుత్వ పక్షపాతం

లోక్‌సభ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ విమర్శ

న్యూఢిల్లీ, నవంబర్ 15

నేపా ప్రాంతంలోను, నాగాభూమిలోనూ, సైనికులకు అవసరమైన సరఫరాలను విమానాలద్వారా అందజేసిన ఒక ప్రయివేటు విమానాల కంపెనీకి ముందు కుదుర్చుకున్న ఒప్పందానికి మించి ప్రభుత్వం డబ్బు చెల్లించింది అని పబ్లిక్ అకౌంట్స్ కమిటీ యీరోజు లోక్‌సభకు సమర్పించిన తన నివేదికలో విమర్శించింది.

హెచ్చుడబ్బు చెల్లించడమేగాక, ప్రభుత్వ రంగ పరిశ్రమగా పనిచేస్తున్న ఇండియన్ ఎయిర్‌లైన్స్ కంపెనీకి, దేశరక్షణకుపాధ్యత వహిస్తున్న ఐ. ఎ. యఫ్‌కుగాక ఒక ప్రయివేటుసంస్థకు యీ బాధ్యతను అప్పగించినందుకు కూడా యీ నివేదిక ప్రభుత్వాన్ని నిశితంగా విమర్శించింది.

ఈ ప్రయివేటు కంపెనీ పట్ల యిలాంటి అభిమానం చూపడానికి కారణమేమో బోధపడకుండా వుంది అని చెప్పింది.

మిజోహిల్స్ ప్రాంతంలో కల్లోల స్థితి

ఇప్పటికీ సాగుతున్నట్లువార్త

షిల్లాంగ్, నవంబరు 15

మిజో విద్రోహులపై అనేక చర్యలు తీసుకొని, రక్షణ ఏర్పాట్లు చేసినప్పటికీ ఎనిమిది మాసాల అనంతరం కూడా మిజో కొండ ప్రాంతం పరిస్థితి ఇప్పటికీ అల్లకల్లోలంగానే వున్నది.

మిజో కొండల జిల్లా స్వయంపాలనా సమితి ప్రధాన కార్య నిర్వాహక సభ్యుడు శ్రీ హెచ్. కె. దాలియువా నే దిక్కడ ఈ విషయాన్ని తెలిపారు.

చతుర్థ పంచవర్ష ప్రణాళికలో అస్సాంలోని కొండ ప్రాంతాల అభివృద్ధి గురించి అభివృద్ధి మండలి చర్చలకు హాజరయ్యే నిమిత్తం ఆయన ఐజల్‌నుండి నేడిక్కడికి వచ్చారు.

ఆయన ఇక్కడొక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ప్రభుత్వమూ,భద్రతా బలగాలు, అక్కడక్కడా కొన్ని సైనిక చౌకీలను పరిపాలనా కేంద్రాలనూ, నెలకొల్పినప్పటికీ, ఆ కేంద్రాలు మిజో హిల్స్ మిజోకొండ జిల్లాలోని దూర ప్రాంతానగల 7 వందల పైచిలుకు గ్రామాలన్నీ పూర్తిగా మిజో విద్రోహుల ఆదుపులో వున్నాయని అన్నారు.

ఇలాంటి పరిస్థితిలో ఈ జిల్లాలో వచ్చే సంవత్సరారంభంలో ఎన్నికలు జరపడం చాలా తప్పిదమౌతుందన్నారు. ఈ జిల్లా నుండి అస్సాం శాసనసభకు ముగ్గురు అభ్యర్థులు ఎన్నిక కావలసి వుంది.

సరిహద్దులో ఉద్రిక్తత తగ్గుదల

రాజ్యసభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్ 15

అంతర్జాతీయ సరిహద్దుపైనా, జమ్మూ కాశ్మీర్ సరిహద్దు మీదా పాకిస్తాన్ ఉల్లంఘనలు కొనసాగుతున్నప్పటికీ, ఉభయదేశాల సైన్యాధిపతుల సమావేశం జరిగిన దరిమిలా, పశ్చిమ పాకిస్తాన్‌లో సైన్యాల సమీకరణ ఫలితంగా యేర్పడిన ఉద్రిక్తత తగ్గింది అని రక్షణ ఉత్పత్తి శాఖల మంత్రి శ్రీ థామస్ ఈరోజు రాజ్యసభలో చెప్పారు.

పుదుచ్చేరిలో తుఫాను బాధితులకు ప్రధాని విరాళం

న్యూఢిల్లీ, నవంబరు 15

పుదుచ్చేరిలో ఇటీవల సంభవించిన తుఫాను ఫలితంగా నిర్వాసితులైనవారికి ప్రధాని సహాయ నిధినుండి ఆమె రు.50వేల విరాళం పంపారు.

ఆహారధాన్యాలకై అమెరికాకు అభ్యర్థన

న్యూఢిల్లీ, నవంబరు 15

ఈ సంవత్సరంలో 2 మిలియన్ టన్నుల ఆహారధాన్యాన్ని అధికంగా పంపమనీ, 1967 మొదటి అర్ధ సంవత్సరంలో 3.7 మిలియన్‌టన్నుల గోధుమ, మైలో ధాన్యాన్ని సరఫరా చేయమని భారత ప్రభుత్వం అమెరికాను అర్థించినట్లు ఇక్కడ అధికారయుతంగా తెలుస్తున్నది.

ఇప్పుడు మొత్తం 5.7 మిలియన్ టన్నుల దిగుమతికై అభ్యర్థన జరిగింది. రానున్న సంవత్సరం పంటలు అధికంగాక మామూలుగా వున్నట్లయితే 1967 రెండవ భాగంలో 4 మిలియన్ టన్నుల ధాన్యాన్ని అధికంగా దిగుమతి చేసుకొనుట జరుగుతుంది.

కాశ్మీర్ మేజర్ జనరల్ కాంగ్రెసులో చేరిక

శ్రీనగర్, నవంబరు 15

కాశ్మీర్ డివిజనల్ కమాండర్, మేజర్ జనరల్ శ్రీ ఎస్. ఎస్. కలన్ తన 35 సంవత్సరాల సర్వీసు అనంతరం రిటైర్ అవుతూ కాంగ్రెసు పార్టీలో చేరనున్నానని రాజకీయాలలో ప్రముఖ పాత్ర వహిస్తానని చెప్పారు.

రొడీషియా సమస్యపై బాధ్యత తప్పించుకోజూస్తున్న బ్రిటన్

జాంబియా అధ్యక్షునివిమర్శ

న్యూయార్క్, నవంబరు 15

రొడీషియాలోని 40 లక్షల ఆఫ్రికన్ శ్వేతజాతి మైనారిటీ ప్రభుత్వ దయాదాక్షిణ్యానికి వదలివేసి చేతులు కడుక్కోవటానికి బ్రిటన్ ప్రభుత్వం సమకడుతున్నదని జాంబియా అధ్యక్షులు కెన్నెత్ కౌండా యీ రోజు ఐ. రా. స జనరల్ అసెంబ్లీలో విమర్శించారు.

రొడీషియా తిరుగుబాటు ప్రభుత్వాన్ని అణచడానికి బలప్రయోగం గాని, లేక చట్టబద్ధ ఆంక్షలు గాని పని కొస్తాయనేది జాంబియా దృఢాభిప్రాయమని అన్నారు.

రొడీషియా సమైక్యంగా వున్నప్పుడు ఏర్పడిన రైల్వేలు, విమాన సర్వీసులు, విద్యుత్ తదితర పథకాలను వీల్చివేసుకోవాలని తన ప్రభుత్వం అభిప్రాయ పడుతున్నదని కౌండా తర్వాత పత్రికల వారితో చెప్పారు.

జనరల్ అసెంబ్లీలో ప్రసంగించడానికి ముందు ఆయన ఐ. రా. స. ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌తో గంటపాటు చర్చలు జరిపారు.

అగ్నిప్రమాదంలో 5 గురి మరణం

కుటుంబం యావత్తూ మృత్యువాత పడిన విషాదఘటన

హైదరాబాద్, నవంబరు 15

గత గురువారంనాడు కరీంనగర్ జిల్లాలోని శ్రీ కొండగ్రామంలో ఒక ఇంటిలో జరిగిన అగ్నిప్రమాదంలో అయిదుగురు సభ్యులగల కుటుంబం యావత్తూ మృత్యువాతపాల్పడినట్లు నే దిక్కడకు ఆలస్యంగా అందిన వర్తమానంవల్ల తెలుస్తూన్నది.

గృహిణి కిరోసిన్ లాంపులో కిరోసిన్ పోస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు వార్త తెల్పుతున్నది. ఉవ్వెత్తుగా లేచిన అగ్నిజ్వాలలో భర్త, భార్య, 9 సంవత్సరాల, మూడేండ్ల పాపలిద్దరూ చిక్కుకొన్నారు. వారిని ఆస్పత్రికి తీసికొని వెళ్తుండగా మరణించారు.

ప్రక్కనున్న బీడీ ఫ్యాక్టరీకి వెళ్ళిన 11 సంవత్సరాల మరో బాలిక తమ ఇల్లు మంటల్లో ఉండటం చూచి, పరుగు పరుగున ఇంటిలో ప్రవేశించి, మంటల్లో చిక్కుకొని అక్కడికక్కడే మరణించింది.

దేశవ్యాపిత విద్యార్థి ఆందోళనలకు పత్రికలు కారణమటు: ప్రధాని ఇందిరాగాంధీ ఆరోపణ

న్యూఢిల్లీ, నవంబరు 15

దేశంలో ఇటీవల జరిగిన విద్యార్థుల ఆందోళనలకు, ఇప్పటివలె బహుళ ప్రచారం హెచ్చి పుంటకపోయినట్లయితే ఆ వార్తలను వేరొక విధంగా ప్రచురించి వున్నట్లయితే, దేశంలో వివిధ ప్రాంతాలకు విద్యార్థుల ఆందోళన వ్యాపించి వుండేది కాదంటూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, విద్యార్థుల ఆందోళనలు తీవ్రరూపం ధరించేందుకు పత్రికలే కారణమన్నట్లు ఆరోపించారు.

అంతర్జాతీయ పాత్రికేయుల సమావేశంలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రసంగిస్తూ దారిద్ర్యం, వెనుకబడినతనం, మూఢనమ్మకాలు అజ్ఞానాలపై యుద్ధం ప్రకటించిన భారత దేశంవంటి దేశంలో పత్రికలకు ఏ మేరకు స్వాతంత్ర్యం వుండాలి? అనే మీమాంసను ప్రారంభించారు.

భారత దేశంలో ప్రజాస్వామ్యం అమలులో వున్న కారణంగా దేశంలో పత్రికా స్వాతంత్ర్యంపైనా వాక్‌స్వాతంత్ర్యముపైనా యెటి ఆంక్షలు లేవని, అయితే ఇట్లాంటి స్వేచ్ఛ కొన్ని చిక్కులు తెచ్చిపెడుతున్నదని అమె అన్నారు.

ఉదాహరణకు ద్వితీయ ప్రపంచ సంగ్రామ కాలంలో ఇంగ్లాండ్‌లోనూ, మరికొన్ని దేశాలలోనూ, యుద్ధ సన్నాహాలకు వ్యతిరేకమైన వార్తలను ప్రచురించటంపై ఆంక్షలు అమలులో వుండేవని. ఈ ఆంక్షలు ప్రభుత్వం విధించింపో లేక పత్రికలే స్వచ్ఛందంగా విధించు కున్నాయో తనకు తెలియదని అమె అన్నారు.

భారతదేశంకూడా ఒక విధమైన యుద్ధ పరిస్థితిలో ఉన్నదని, దారిద్ర్యం, వెనుకబడిన తనం, మూఢనమ్మకాలు, అజ్ఞానాలపై దేశం యుద్ధం ప్రకటించి వున్నదని ఈ యుద్ధంలో జయం పొందటంపైనే భారత జాతి మనుగడ ఆధారపడి వున్నదని అమె అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పత్రికలకు ఏమేరకు స్వేచ్ఛ ఉండాలి,పత్రికలపై ఏ ఆంక్షలను విధించాలి? అనే విషయాలపై తాను సూచనలను చేయజాలనని, అయితే ఈసమస్యపై ప్రముఖ పాత్రికేయులు నిర్ణయాలు గైకొనాలని అమె అన్నారు.

దేశం పెక్కు సమస్యలను, చిక్కులను ఎదుర్కొనవలసి వస్తున్నప్పటికీ, పెక్కు రంగాలలో దేశం పురోగమిస్తూ వున్నదని అమె చెప్పారు. కొంత కాలంగా స్తంభించిపోయివున్న పారిశ్రామిక ఉత్పత్తులు వచ్చే ఆరు మాసాల్లో అభివృద్ధి చెందగలవనే ఆశాభావాన్ని అమె వ్యక్తం చేశారు. దేశంలో పెక్కు ప్రాంతాలలో వర్షాభావ పరిస్థితుల కారణంగా తీవ్ర సంక్షోభం ఏర్పడివున్నదని అమె అన్నారు.

భారత్ దేశానికి కరువు పరిస్థితులు కొత్తకాదని, స్వాతంత్ర్యం రాకపూర్వం, పెక్కుమంది ఆకలి మరణాలను గురయినారని అమె అన్నారు. స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వం పరిస్థితులను అదుపులోకి తేగలిగిందని, ఇప్పుడు అనేక కష్టాలు, సరిగా ఆహారం లభ్యం కాకపోయి వున్నప్పటికీ ఆకలి చావులుమాత్రం లేవని అమెఅన్నారు.

దేశంలో రాజకీయ చైతన్యం పెరగుతున్న కారణంగా కొత్త సమస్యలు ఉత్పన్నమౌతున్నాయని కార్మికులు పనం ఇవ్వబడిన దానికన్నా ఎక్కువ వేతనాలను కోరుతున్నారని. అలాగే విద్యార్థులు అధిక సౌకర్యాలు డిమాండ్ చేస్తున్నారని అమె అన్నారు.

రాజస్థాన్ జట్టుపై ఆంధ్రప్రదేశ్ విజయం

పాట్నా, నవంబరు 15

ఆంధ్రప్రదేశ్‌స్టేట్ ట్రాన్సపోర్టు రిక్రియేషన్ క్లబ్ (సికింద్రాబాద్) ఈరోజు శ్రీకృష్ణా గోధుకప్ ఫుట్‌బాల్ పోటీలలో రాజస్థాన్ క్లబ్‌ను 2-1 గోల్సుతో ఓడించింది.

దక్షిణమండల అంతర్ విశ్వవిద్యాలయ బాస్కెట్‌బాల్ పోటీలు

హైదరాబాద్, నవంబరు 15

నవంబరు 18 నుండి ఇక్కడ నిజామ్ కళాశాలలో జరగనున్న పురుషుల దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయ బాస్కెట్‌బాల్‌చాంపియన్‌షిప్‌పోటీలకు పాల్గొంటున్న ఉస్మానియా విశ్వవిద్యాలయ బాస్కెట్ బాల్ జట్టుకు శ్రీ విమోద్ కుమార్ కెప్టన్‌గా నియమింపబడ్డారు.

నవంబరు 18 న ఉస్మానియా జట్టు మధురై జట్టుతో ఆడవలసివుంది.

మద్రాసులో జరగనున్న స్త్రీల దక్షిణ మండల చాంపియన్ షిప్ పోటీలలో ఉస్మానియా విశ్వవిద్యాలయ బాస్కెట్ బాల్ జట్టుకు స్త్రీల కళాశాలకు చెందిన సాల్మ అబ్బాసి నాయకత్వం వహిస్తారు.

కేరళ పాఠశాలల క్రికెట్ జట్టుపై హైదరాబాద్ గెలుపు

హైదరాబాద్, నవంబరు 15

గులామ్ అహ్మద్ ట్రోఫీ అఖిలభారత పాఠశాలల నెమ్మి ఫైనల్ క్రికెట్ పోటీలలో హైదరాబాద్ పాఠశాలల జట్టు కేరళ జట్టును 48 పరుగులతో తమ మొదటి ఇన్నింగ్స్‌లో ఓడించింది.

రాత్రి ఆట ముగిసే సరికి 210 పరుగులు చేసింది. ఈ రోజు ఉదయం మొత్తం 234 పరుగులకు చేరుకున్నారు.

కరువు పనుల్లోకూడా ముఠా రాజకీయాలు

బీహార్ పరిస్థితిపై కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యవర్గంలో సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, నవంబరు 15

బీహార్ రాష్ట్రంలో ఆహార పరిస్థితిని గురించి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గంలో యీ రోజు చర్చలు జరిగిన సందర్భంలో, బీహార్ రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర విమర్శలకు గురయ్యింది. రాష్ట్రంలో ఏర్పడిన తీవ్ర పరిస్థితి దృష్ట్యా సాహె ప్రభుత్వాన్ని రద్దు చేసి గవర్నర్ పాలన నెలకొల్పాలని సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితుడుగా హాజరయిన శ్రీ మహావీర త్యాగి కోరారు.

రాష్ట్ర ప్రభుత్వ గోదాముల్లో ధాన్యం నిల్వలు అసలు లేవనీ, రాష్ట్రప్రభుత్వంపై ప్రజల విశ్వాసం పూర్తిగా పోయిందని శ్రీ డి. యస్ తైవేరి చెప్పారు.

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిని గురించికూడా కార్యవర్గంలో చర్చ జరిగింది. శాంతిభద్రతలవిషయంలో ప్రభుత్వం కఠినంగా వుండాలని, సభ్యులుచేసిన సూచనకు నూతన హోం మంత్రి చవాన్ అంగీకరించారు. అయితే సాధారణ పద్ధాలకింద ప్రభుత్వం తీసుకునే చర్యలు చూడాలిగాని, అత్యవసర చట్టాలను ఉపయోగించరాదని చెప్పారు.

సమావేశానికి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షత వహించారు.

బీహార్ ప్రభుత్వం సరిగా పనిచేయటం లేదని, జిల్లాకొక ప్రత్యేక అధికారిని కేంద్రం పంపాలని మహావీర త్యాగి సూచించారు.

రాష్ట్రంలో గవర్నర్ పాలన పెడితే మంచిదని అన్నారు.

తైవేరి మాట్లాడుతూ, రాష్ట్ర కాంగ్రెస్ ముఠాతగాదాలవల్ల అధికార్లు సమర్థవంతంగా పనిచేయలేక పోతున్నారని. అధికార గ్రూపుకు చెందిన శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులకుమాత్రమే కరువు నివారణ కమిటీల్లో స్థానం యిస్తున్నారని తెలిపారు.

రాష్ట్ర రైతాంగం ఎన్నో ఇక్కట్లకు లోనవుతున్నదని రైల్వే శాఖ స్టేట్‌మంత్రి డాక్టర్ రామసుభగ్‌సింగ్ చెప్పారు.

జోర్డాన్‌పై ఇజ్రాయిల్ దురాక్రమణ పరిశీలన

న్యూయార్క్, నవంబరు 15

జోర్డాన్‌పై ఇజ్రాయిల్ జరుపుతున్న దురాక్రమణను గూర్చి పరిశీలించటానికి సెక్యూరిటీ కౌన్సిల్ భారత కాలమానం ప్రకారం రేపు 9.30 గంటలకు సమావేశం కానున్నదని ఈరోజు ఇక్కడ ప్రకటించారు.

మీ రేడియో లైసెన్సు

* రేడియో లైసెన్సుయొక్క రిన్యూయల్‌ను గురించి మీకు ఇందు మూలముగా జ్ఞాపకం చేయడమవుతున్నది.
* క్రిందటిసారి ఏ పోస్టు ఆఫీసులో దీనిని రిజిష్టరు చేయించినారో అక్కడికిసాధ్యమయినంత త్వరలో వెళ్ళండి.
* ఒకవేళ మీరు ఇదివరకు నివసిస్తూ వుండినస్థలం నుంచి వేరొక చోటికి మారి వుండినట్లయితే, సమీపంలోని పోస్టుఆఫీసులో దీని ట్రాన్స్‌ఫర్‌ను గురించి దరఖాస్తు పెట్టండి.

దీనిని ట్రాన్స్‌ఫర్ చేసిన తర్వాతనే లైసెన్సును రిన్యూ చేయడమవుతుంది.

* ట్రాన్స్‌ఫర్ చేయడానికి ఏ ఫీజు చెల్లింప నక్కరలేదు.
* దీనిని మూడునుంచి ఐదు సంవత్సరాలవరకు రిన్యూ చేయించినట్లయితే మీకు మంచి రిబేటు లభిస్తుంది.
* దయచేసి అబుదణంవరకు వేచివుండకండి. ట్రాన్స్‌ఫర్/రిన్యూయల్‌కొరకు త్వరపడండి.
* మీకు ఇంకా బాగా సేవచేయడానికి వీలుగా మాకు మీరు తోడ్పడండి.

భారత తంతి తపాలా శాఖ

DA 66/449

అహోరాత్రములు జాతి సేవలో

భారత తంతి తపాలా శాఖను గురించి కొన్ని వాస్తవిక విషయాలు, అంకెల వివరాలు

	ప్రథమ పంచవర్ష ప్రణాళిక ఆరంభం 1950-51	తృతీయ పంచవర్ష ప్రణాళిక అంతం 1965-66
* పోస్టు ఆఫీసులు	36,094	96,936
* టెలిగ్రాఫ్ ఆఫీసులు (కంబైండు ఆఫీసులు కలుపుకొని)	3,592	8,800
టెలిఫోనులు	1,68,000	8,53,000

తంతి తపాలా శాఖ సప్తాహం
1966 నవంబరు 14 నుంచి 20 వరకు

DA-66/453

మీ శ్రేయస్సుకు సులభ మార్గం

పొదుపు చేయడంవల్ల అభివృద్ధిపొందవచ్చు. ముందు వెనుకలు ఆలోచించి అర్చుపెడితే, డబ్బు అదా చేయవచ్చు. వేర్పుగా పెట్టుబడి పెట్టినట్లయితే, పొదుపు డబ్బు వృద్ధి అవుతుంది. ముందు ముందు మీ శ్రేయస్సుకు తోడ్పడుతుంది.

మీరు పొదుపు చేసిన డబ్బు ఉత్తమ విధంగా పెట్టుబడి పెట్టే దానికి చిన్న పొదుపు పథకాలు మీకు మంచి అవకాశాలు కల్గిస్తాయి. మీ అవసరం ఏదైనా-అది వృద్ధాప్యంలో ఉపాధికావచ్చు. మీ మీద ఆధారపడిన వారికి సహాయం చేయడం కావచ్చు లేదా విద్య, వివాహానికి. మీ పిల్లల ఉజ్జ్వల భవిష్యత్తుకు సంబంధించినది కావచ్చు — దానికి తగినట్లుగా చిన్న పొదుపు పథకం వుంది.

ఏ పోస్టు ఆఫీసులో అయినా మీరు సేవింగ్సు అక్కౌంటు తెరువవచ్చు లేదా సేవింగ్సు సర్టిఫికెట్లు కొనవచ్చు.

జాతీయ పొదుపు ఉద్యమ సంస్థ

DA-66/460

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు. స్వతంత్ర ఆంధ్ర ప్రింటర్స్, విజయవాడ-1. ప్రధాన సంపాదకులు: పీడూరు బలరామమూర్తి.